nadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జనవరి 6, 2026 | సంపుటి - 22 | సంచిక 105 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఇన్ సర్వీస్ డిగ్రీల పేరుతో కోట్ల రూపాయలు వృథా



• ఒక్క వ్యవసాయ సీటు విలువ రూ.30 లక్షలు..?

## వ్యవసాయ పట్టభద్రుల సీట్ల కేటాయింపులో చీకటి కోణం

**1976లో G.o నెంబర్MsNo225 ద్వారా 1 శాతంతో అనగా ఒక్క సీట్ తో ప్రారంభమై 1981లో రెండు శాతం, 1989 లో మూడు శాతం అనగా 6-8 సీట్లు, ఇలా 2014లో పెరిగిన వ్యవసాయ సీట్లకి తగ్గట్టుగా 10-12 సీట్స్ నుండి 2025 వరకు ఏకంగా 31 సీట్లు పెంచడం జరిగింది. ఇలా 2014 నుండి 2025 వరకు ఇన్ సర్వీస్ లో వ్యవసాయ డిగ్రీ చదివిన వారు రాష్ట్రంలో ఏకంగా 182 మంది ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.**

హైదరాబాద్,జనవరి5(నినాదం):

వ్యవసాయ పట్టభద్రుల కోర్స్ కోసం ప్రతి సంవత్సరం ఎంసెట్ మరియు అగ్రిసెట్ ద్వారా ఈ సీట్లను భర్తీ చేస్తారు. అయితే దీనిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎంసెట్ ద్వారా, పదవ తరగతి తర్వాత మూడేళ్ల డిప్లమా అగ్రికల్చర్ కోర్స్ పూర్తిచేసి అగ్రి సెట్ ద్వారా బీఎస్సీ అగ్రికల్చర్ లోకి ప్రవేశాలు జరుగుతున్నాయి. ఇలా ప్రతి సంవత్సరం రాష్ట్రంలో వ్యవసాయ కళాశాలలను బట్టి సీట్ల కేటాయింపు జరుగుతుంది అయితే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం మరి ఏ ఇతర కోర్సుల్లో లేని విధంగా ఈ వ్యవసాయ డిగ్రీ కోర్స్ కి రాష్ట్రంలో వ్యవసాయ శాఖలో డిప్లమా అగ్రికల్చర్ ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారులుగా పనిచేస్తున్న వారు ఇన్ సర్వీస్ ప్రతిపాదికన ప్రతి సంవత్సరం మొత్తం సీట్లలో 5% మందికి కేటాయించడం గమనార్హం.



2



## సమ్మక్క సారలమ్మ జాతరకు రండి

హైదరాబాద్,జనవరి5(నినాదం):

ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు కుటుంబ సభ్యుల తో కలిసి హాజరు కావాల్సిందిగా మంత్రి సీతక్క, వనదేవతల పూజారులు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్ లను ఆహ్వానించారు. మంత్రులకు అమ్మ వార్ల జాతర ఆహ్వాన పత్రిక, బంగారం ప్రసాదాన్ని అందజేసారు. మంత్రి సీతక్కతో పాటు వన దేవతల పూజారులు కాక వెంకటేశ్వర్లు, సిద్దబోయిన జగ్గారావు, కాక సమ్మయ్యలు కూడా మంత్రులను అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి ఆహ్వానించారు.




## అమెరికా దాడితో 40 మంది పౌరుల మృతి

• విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో పలుచోట్ల అంధకారం

• వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి



2

## నిలదీస్తామన్నవారు పారిపోయారు

### చర్చ పెడితే తోక ముడిచారు

### బీఆర్ఎస్ గైర్హాజరుపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు

ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు అసెంబ్లీ నుంచి జారుకున్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీరాలు పలికిన ఎమ్మెల్యేలు.. ఇప్పుడు సభ నుంచి తోకముడిచారని ఎద్దేవా చేశారు.

హైదరాబాద్,జనవరి5(నినాదం):

సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభాపతిని అవమానపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో యక్ష ప్రశ్నలు వేసిన ఆ పార్టీ నాయకులు.. ఇప్పుడు అసలు కనిపించట్లేదన్నారు. ''శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదు.



2

## మరిన్ని టారిఫ్‌లు విధిస్తా

• హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు

• మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

వాషింగ్టన్, నినాదం:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. రష్యాతో భారత్ స్నేహంగా ఉండటాన్ని.. మరీ ముఖ్యంగా చమురు దిగుమతి చేసుకోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలాగైనా రష్యా నుంచి భారత్‌ను దూరం చేయాలని భావిస్తున్నారు. అధిక సుంకాలు విధిస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు.



6 వివరాలు

## చెప్పినట్లు చేయకపోతే మదురోకు పట్టిన గతే పడుతుంది

### వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు

వాషింగ్టన్, నినాదం:

వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. అగ్రరాజ్యం మాట వినకుంటే ఆమె భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఓ మీడియా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.



## పెరూ షామన్ల జ్యోతిష్యం నిజమయ్యిందా?

• వెనెజువెలా దాడి గురించి ముందే చెప్పిన షామన్లు

## అమెరికాపై చైనా ఆగ్రహం

వెనెజువెలాపై బలప్రయోగంపై..



బీజింగ్, నినాదం:

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా నిర్బంధించడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఏకపక్ష వేధింపులు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయని అగ్రరాజ్యంపై మండిపడింది. ప్రపంచ పోలీస్ లేదా అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించేందుకు ఏ దేశానికీ అధికారం లేదని పేర్కొంది.

2

## రూ. 200 కోట్లతో మేడారం ఆధునీకరణ

**200 సంవత్సరాలు నిలిచేలా రాతి కట్టడాలు | కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు**

• ఈ నెలాఖరులోగా 10 సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపన

• మూడు దశల్లో 94 సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

• రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖలో వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమర్ధవంతంగా సులువుగా పారదర్శకంగా అవినీతిరహితంగా మెరుగైన సేవలు అందించడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసన మండలిలో సోమవారం నాడు ఎమ్మెల్సీ ఎ. వి. ఎన్ రెడ్డి అడిగిన ప్రశ్న కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుదీర్ఘంగా జవాబు ఇచ్చారు.**

హైదరాబాద్,జనవరి5(నినాదం):

గిరిజన, గిరిజనేతరుల ఆరాధ్యదైవాలైన సమ్మక సారలమ్మ జాతర నేపథ్యంలో సుమారు 200 కోట్ల రూపాయిలకు పైగా ఖర్చుతో ఆధునీకరణ పనులు చేపట్టామని, ఇప్పటికీ దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం శాసన మండలిలో ఈ మేరకు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ .. కనీసం 200 సంవత్సరలకు పైగా నిలిచేలా రాతి కట్టడాలతో ఆధునీకరణపనులు చేపట్టామని వివరించారు.



## వ్యక్తిగా వెళుతున్నా.. శక్తిగా తిరిగి వస్తా

• బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు

• ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు

• హరీష్ రావు అవినీతికి అంతు లేదు

• సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి

• కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్

• ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు

• కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి



*బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు.*

హైదరాబాద్,జనవరి5(నినాదం):


ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు.

▸▸తరువాయి 2లో..

## అమెరికా మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్య

• మాజీ ప్రియుడి నివాసంలోనే నిఖితా రావు గొడిశాల మృతదేహం

• దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. భారత్ ఎంబసీకి సమాచారం



2

## బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడి పెట్టొద్దు

అలా అయితేనే హసీనాను వెనక్కి పంపండి

ఎంఐఎం అధినేత ఓవైసీ డిమాండ్





## ఓఎన్‌జిఎసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

• భారీగా ఎగిసిపడ్డ మంటలు

• అప్రమత్తం అయిన అధికారులు

• గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

• తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం

## తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సరికాదు

• ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్‌గా ఉండాలి

• ఎన్టీఆర్ వచ్చాకనే ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు రాక

• కాళేశ్వరం కట్టినా తాము అడ్డు చెప్పలేదు

• వృథా జలాలనలు ఉపయోగిస్తేనే మేలు

• ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు వెల్లడి

వివరాలు 5

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

### ప్రభుత్వ పిటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం



2 వివరాలు

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది.

## వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు

• 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నం

• సుప్రీంలో తెలంగాణ వాదనలు

గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టులో తెలంగాణ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం `నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎదుట జరిగింది.



2



## ఇన్ సర్వీస్ డిగ్రీల పేరుతో కోట్ల రూపాయల వృధా

ఇక్కడ ఆలోచించదగ్గ విషయాలు ఏమిటంటే ఇలా వ్యవసాయ డిగ్రీ పొందేందుకు ఇన్ సర్వీస్ లో వస్తున్నప్పుడు మరికి నాలుగు సంవత్సరాలు జీతం ఇస్తుండడం, వారి స్థానంలో అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగులను పెట్టడం అనేది ప్రస్తుతం వ్యవసాయ శాఖలో జరుగుతున్నది. ప్రస్తుత పరిస్థితిలో ఒక్క వ్యవసాయ సీటు విలువ 30 లక్షల వరకు ఉంది. ఇలా ఇన్ సర్వీస్ లో డిగ్రీ చదవడానికి వస్తున్నప్పుడు వారికి నెలవారి జీతం దాదాపుగా రూ 80000 నుంచి రూ 90000 వస్తుండగా మొత్తం నాలుగు సంవత్సరాలకి కలిపి ఒక్కొక్కరి మీద ప్రభుత్వం భరిస్తున్న అమౌంట్ అక్షరాల 43 లక్షల ఇరవై వేలు. ఇప్పటివరకు మొత్తం 182 మంది మీద జీతం పేరుతో ప్రభుత్వం వెచ్చించిన డబ్బు దాదాపుగా 78 కోట్ల 62 లక్షలు( అక్షరాల డెబ్బై ఎనిమిది కోట్ల అరవై రెండు లక్షలు ). ఇటు ఔట్సోర్సింగ్ వాళ్ల మీద పెట్టిన మొత్తం నెలకు దాదాపుగా రూ 20000 అయితే 2014 నుండి 2025 వరకు జీతం రూపంలో ఇచ్చిన అమౌంట్ దాదాపుగా అక్షరాలా 17 కోట్ల వరకు ఉంది. అటు వ్యవసాయ సీటు విలువ, ఇటు ఇన్ సర్వీస్ నెలవారి జీతం, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలవారి జీతం మొత్తానికి 2014 నుండి 2025 వరకు ఇన్సర్వీస్ సీట్ల పేరు మీదుగా ప్రభుత్వం ఖర్చు చేసినా అమౌంటు మొత్తంగా 100 కోట్లు. ఇంత భారీ మొత్తం ఒక ఉద్యోగం మీద ఖర్చుపెట్టి కడుపు పేదరికంలో చదువుతూ రైతులకు సహాయం చేయాలని తపనతో ఉన్న నేటి విద్యార్థులు లోకానికి తీరని అన్యాయం. దీనితో ఎంతోమంది వ్యవసాయ డిగ్రీ పొంది వ్యవసాయంలో నూతన పద్ధతులను అభివృద్ధిని తీసుకురావాలనే వారి ఆశలు అడియాశలు గానే మిగిలిపోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇంత భారీ మొత్తం దీనికోసం ఖర్చు చేస్తుందో ఆలోచించి ఆ సీట్లను పేద విద్యార్థుల కోసం కేటాయించి వారికి న్యాయం చేయాలి.

## అమెరికాపై చైనా ఆగ్రహం

**బీజింగ్, నినాదం:**

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా నిర్బంధించడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఏకపక్ష వేధింపులు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయని అగ్రరాజ్యంపై మండిపడింది. ప్రపంచ పోలీస్ లేదా అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించేందుకు ఏ దేశానికీ అధికారం లేదని పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయి. వెనెజువెలా పరిణామాలపై అంతర్జాతీయ సమాజం దృష్టిసారించింది. బల ప్రయోగాన్ని చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. ఓ దేశం తమ ఇష్టాలను ఇంకో దేశంపై బలవంతంగా రుద్దకూడదు. ఏ దేశమైనా ప్రపంచ పోలీసు పాత్రను పోషించలేదు. అంతర్జాతీయ న్యాయమూర్తినంటూ తమను తాము సమర్థించుకోడం సరికాదు. అంతర్జాతీయ చట్టాలు దేశాల సార్వభౌమత్వాన్ని రక్షించాలి. అన్నిదేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుంది. అని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ వెల్లడిరచారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలాకు అతి పెద్ద చమురు కొనుగోలుదారుగా చైనా ఉంది.

## అమెరికా మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్య

**న్యూఢిల్లీ, నినాదం:**

అమెరికాలోని మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్యకు గురైంది. హోవర్డ్ కౌంటీలోని ఎలికాట్ సిటీకి చెందిన తన మాజీ ప్రియుడు అర్జున్ శర్మ నివాసంలోనే నిఖితా రావు గొడిశాల (27) అను మానాస్పదంగా మృతిచెంది కనిపించింది. కత్తిపోట్లతో అతని అపార్ట్‌మెంట్‌లో విగతజీవిగా పడి ఉండగా పోలీసులు కనుగొన్నారు. అయితే అంతకుముందే అమె మాజీ బాయ్‌ఫ్రెండ్ దేశం విడిచి పారిపోయాడు. దానికంటే ముందు నిఖిత కనిపించడం లేదని అతనే పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.నిఖిత కనిపించడం లేదని జనవరి 2వ తేదీన అర్జున్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చివరిసారిగా తనను తన అపార్ట్‌మెంట్‌లో డిసెంబర్ 31వ తేదీన సాయంత్రం చూశాడనని వెల్లడిరచారు. ఈ మేరకు సెర్చ్ వారెంట్ జారీ చేసిన అధికారులు.. అర్జున్ ఉండే అపార్ట్‌మెంట్‌లో జనవరి 3వ తేదీన సోదాలు నిర్వహించారు. అప్పుడే కత్తిపోట్లతో నిఖిత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 7 గంటల తర్వాత నిఖితను అర్జున్ చంపేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో అర్జున్ కోసం ఆరా తీయగా.. జనవరి 2వ తేదీ సాయంత్రమే భారత్‌కు వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అతడే నిఖితను హత్య చేసి దేశం విడిచి పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. అర్జున్ శర్మపై ఫస్ట్ డిగ్రీ, సెకండ్ డిగ్రీ మర్డ్ కేసుల కింద అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు హోవర్డ్ కౌంటీ పోలీసులు తెలిపారు. ఇండియాకు పారిపోయిన అర్జున్‌ను గుర్తించేందుకు ఫెడరల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సాయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిఖిత హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని.. దర్యాప్తు కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై భారత దౌత్య కార్యాలయం స్పందించింది. నిఖిత కుటుంబసభ్యులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నామని.. అవసరమైన అన్ని దౌత్య సహాయాలను అందిస్తామని వెల్లడిరచింది. స్థానిక అధికారులతో కూడా నిరంతరం ఫాలో అప్‌లో ఉన్నట్లు తెలిపింది. కాగా, నిఖిత కుటుంబ మూలాలు సికింద్రాబాద్‌లో ఉన్నట్లుగా ఆమె సోషల్‌మీడియా ఖాతాల ఆధారంగా తెలుస్తోంది. కానీ ఆమె భారత్‌లో ఏప్రాంతానికి చెందిన యువతి అన్నది మాత్రం కచ్చితంగా అధికారులు ప్రకటించలేదు.

## బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

**హైదరాబాద్, నినాదం:**



బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో 2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్`1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది. హసీనాకు మరణ శిక్ష వేయడాన్ని ఆమె కుటుంబసభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇంతకు తెగించారని మండిపడ్డారు. తన తల్లి ఇండియాలో క్షేమంగా ఉంటుందని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జోయ్ స్పష్టం చేశాడు.

# రూ. 200 కోట్లతో మేడారం ఆధునీకరణ

ఈ మేడారం చుట్టుపక్కల సుమారు 10 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని, ఇప్పటికే ఆధునీకరణ పనుల కోసం 29 ఎకరాల భూమిని అధికారికంగా సేకరించామని తెలిపారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మరో 63 ఎకరాల భూ సేకరణకు నిర్ణయించామని వెల్‌డించారు. ఈనెల 29 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతర కోసం కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ మేడారం జాతర, ఏర్పాట్లు, ఆధునీకరణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తాను, ఈ ములుగు నియోజకవర్గ ప్రతినిధి, మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో కలిసి పలు మార్లు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఈనెల 18 వ తేదీన మేడారం ఆధునీకరణ పనులు ప్రారంభించేందుకు గాను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో సహా శాసనసభ, శాసన మండలి సభ్యులను, మంత్రులు, స్పీకర్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

**ఈ నెలాఖరులోగా 10 సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపన**

ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించే పరిస్థితికి తెరదించుతున్నాం. సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వ్యవస్థ వలన అవినీతికి అడ్డుకట్టపడుతుంది. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను 94 అద్దె భవనాల్లో 50 ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయి. మూడు దశల్లో వీటికి శాశ్వత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అత్యాధునికంగా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మిస్తున్నాం. మొదటి దశలో ఔటర్ రింగ్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి సమీకృత సబ్ రిజిస్ట్రార్ భవనాలు నిర్మిస్తున్నాం. ఈ 39 సబ్ రిజిస్టర్ కార్యాలయాల నుంచి 69 శాతం ఆదాయం వస్తుంది. గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) (ఆర్వో రంగారెడ్డి, గండిపేట్, శేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్) క్లస్టర్ గా విభజించడం జరిగింది, ఈ భవనానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ నెల చివరి నాటికి మిగిలిన 10 సమీకృత భవనాలకు కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ప్రభుత్వ తరపున ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రైవేట్ బిల్డర్స్ ఈ భవనాలను నిర్మించేలా ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. ఒక్కో సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయానికి మూడు నుంచి నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. రెండో దశలో జిల్లా కేంద్రాలలో, మూడోదశలో నియోజకవర్గాలలో భవనాలను నిర్మిస్తాం. మొదటి ఐదు సంవత్సరాలు ఈ భవనాలను నిర్మించిన సంస్థ మెయింటెనెన్స్ చేస్తుందని ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా ఖర్చు కూడా లేదు. స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయం కూడా చాలావరకు తగ్గిందని ఒక్కో డాక్యుమెంట్కు 18 నుచి 21 నిమిషాల్లోనే పూర్తవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు.



## నిలదీస్తామన్నవారు పారిపోయారు

వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసింది. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ, బయట చెప్పడం సమంజసం కాదు'అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఇకపోతే బీఏసీలో అన్ని అంశాలపై చర్చించాలని భారత రాష్ట్ర సమితి పట్టుబట్టిందని, వారి కోరిక మేరకు అన్ని అంశాలపై చర్చ పెడుతున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అయితే, పాలమూరు ` రంగారెడ్డిపై చర్చ పెడితే బీఆర్‌ఎస్ నాయకులు అసెంబ్లీ భయపడి పోయారని భట్టి విమర్శించారు. ఇబ్బంది అయిన రోజున వాకౌట్ చేశారంటే ఫర్వాలేదు కానీ.. మిగతా రోజులు ఎందుకు సభకు రాలేదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంపై చర్చ బీఆర్‌ఎస్‌కు ముఖ్యం కాదా? అని ఎద్దేవా చేశారు. సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలిపారు. బీఏసీకి చెందిన ఏ నిర్ణయమైనా స్పీకర్ పరిధిలోనే ఉంటుందన్నారు. మండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి లోనైంది నిజమేనని, ఆమె ఏం మాట్లాడారో రికార్డు అయ్యాయని తెలిపారు.

# వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు

**న్యూఢిల్లీ, నినాదం:**

గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం `నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. నల్లమల సాగర్ ద్వారా గోదావరి జలాల్లో అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందన్నారు. వరద జలాల పేరుతో నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 200 టీఎంసీలు తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తున్నదని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందన్నారు. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని కోరారు. ఏపీ తరఫున ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపిస్తూ.. ఈ ప్రాజెక్టు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశాలను పరిశీలించాలని సూచిస్తూ తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేశారు. అయితే ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు ` నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే



ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు' అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

**న్యూఢిల్లీ, నినాదం:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్ లూథ్రా వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ పిటిషన్లను కొట్టివేసింది.

## పోలవరం ` నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

**ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్ : పోలవరం ` నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం ` నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం ` నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడిరచారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్‌ఎస్ హయాంలో కృష్ణ ` గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్‌ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు ` రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

**వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం**

**పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన అంతంత మాత్రమే**

**మండలిలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్,జనవరి5(నినాదం):**

రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడిరచారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలెక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 బూటఇ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

## వ్యక్తిగా వెళుతున్నా..శక్తిగా తిరిగి వస్తా

ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్‌ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకుపడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్‌ఎస్ పేరును బీఆర్‌ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్‌ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్‌ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్‌ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్‌ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్‌ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్‌ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్‌ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్‌ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరేళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్‌ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్ళాను.నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్థూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్‌ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను'అని కవిత అన్నారు. ఈ క్రమంలో కవిత కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు. 'ఉద్యమ ద్రోహులకు బీఆర్‌ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా' అని కవిత వ్యాఖ్యానించారు.



# నిరుపేదల పెన్నిధి రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్**

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 05(నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా విలీనమై 15వ డివిజన్ గా ఏర్పడిన వెంకట్రావుపల్లి గ్రామంలోని కేకే నగర్, కుమారస్వామి నగర్ లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి జీ+. 76 ప్రకారం ఇండ్ల పట్టాలు ఇప్పించాలని విన్నవించిన వెంటనే పట్టాల విషయాన్ని అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పేదల పెన్నిధిగా నిలిచారని వెంకట్రావుపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. గతంలో మంథని నియోజకవర్గంలో గ్రామ పంచాయితీగా ఉండి నూతనంగా రామగుండం కార్పొరేషన్ లో విలీనమై 15వ డివిజన్ గా ఏర్పాటైన గ్రామంలోని కేకే నగర్, కుమారస్వామి నగర్ లో గతంలో 100కుటుంబాలకు పట్టాలు ఇచ్చిన మాదిరిగానే దరఖాస్తు చేసుకున్న మిగిలిన 250 అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి జీ+.76 ప్రకారం ఇండ్ల పట్టాలు ఇప్పించాలని కోరగా అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించి సంబంధిత శాఖ మంత్రిని సమస్య పరిష్కరించాలని కోరడం హర్షణీయమన్నారు. అలాగే కుమారస్వామి నగర్ లో నిర్మాణం పూర్తి చేసుకొని నీటి కనెక్షన్ లేక నిరుపయోగంగా ఉన్నటువంటి మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వాటర్ కు కనెక్షన్ ఇప్పించి, ఇంటింటికి నీరు సరఫరా అయ్యేలా కృషి చేయాలని, కేకే నగర్, కుమారస్వామి నగర్, షాపింగ్ కాంప్లెక్స్ లో మూడు హైమాస్ లైటింగ్ టవర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం కొరకు ప్రతిపదనలు సిద్దం చెయించాలని, మిగిలిన సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని పేర్కొన్నారు. గ్రామానికి అతి సమీపంలో ఉన్న ఓసీపీ-3 ప్రాజెక్టు నుండి వెలువడే దుమ్ముధూళితో నిత్యం ఇబ్బందులకు గురవుతున్నామని, గవర్నమెంట్ స్కూల్ పక్కనే ఉన్న బేస్ వర్క్ షాప్ లోని భారీ శబ్దాల వల్ల స్కూల్ పిల్లలతో పాటు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి నివారణ చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని, అలాగే గ్రామాన్ని అనుకుని ఉన్న సింగరేణి సంస్థకు చెందిన ఖాళీ స్థలాన్ని గ్రౌండ్ గా ఏర్పాటు చేయాలని కోరారు.సంబంధిత ప్రభుత్వ, సింగరేణి అధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బండి వెంకటరాజం గౌడ్, పోగుల వీరారెడ్డి, గడ్డం సతీష్ కుమార్ గౌడ్, కర్రి నవీన్, రంగు రవి, మాషుక్ రబ్బానీ, కనుకుంట్ల రాజేష్, బోగే వెంకటి, అస్లాం, కిరణ్, షబ్బీర్, గణేష్, సదానందం, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా **HYDERABAD - JAGATHGIRIGUTTA** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **06.04.2026** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Elevated Ground floor, H No. 36-86,
Devamma Basti, Pipe Line Road,
Jagadgirigutta, Medchal Malkajgiri District,
Telangana State, Pin - 500037.
Phone No - 04023080098,
09188902281, 08138911617.
Email id : mgjag2636@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# సంబరాల పేరిట పైసా వసూల్

**అన్నింటికీ విద్యార్థులపైనే భారం**


**నోరు మెదపని విద్యార్థి సంఘాలు**

**ప్రైవేట్ పాఠశాలలు తీరుపై మండిపడ్డ ముద్రగడ**



**ఇల్లెందు, జనవరి 5 (నినాదం):** ప్రయివేట్ పాఠశాలల అదనపు దోపిడి రోజురోజుకి పెరిగి పోతుందని, విద్యార్థుల స్కూల్ ఫీజుల కంటే అధికంగా రోజు వారి ఫీజులు అధికంగా సదరు ప్రైవేట్ పాఠశాలల యాజమానులు వసూలు చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెగ్యులర్ గా చదువు చెప్పడానికి తరగతిని బట్టి సంవత్సరానికి ఎంత వసూల్ చేస్తున్నారో అంతకంటే ఎక్కువగా వివిధ రూపాల్లో విద్యార్థుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఎల్లువెత్తుతున్నాయన్నారు. పట్టణంలో ప్రధానంగా కొన్ని ప్రవేట్ స్కూళ్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇదేంటి అని ప్రశ్నిస్తే ఈ పిల్లల్ని స్కూల్లో నుండి తీస్కెళ్లాలంటూ బెదిరిస్తున్న ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు లోపభూయిష్టంగా ఉండడం,అధికారులు పట్టించుకోక పోవడం వల్ల ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. స్కూల్ ఫీజు మొదలుకొని, టై బ్యాడ్జి,అదనపుక్లాస్లులు,సెంట్రల్ సిలబస్, వారు సూచించిన చోటే బుక్స్, యూనిఫామ్, ఇలా ఒకటి కాదు రెండు కాదు విద్యార్థికి అవసరమైన ప్రతిదీ యాజమాన్యాల కనుసన్నల్లో వ్యాపారం జరుగుతుందని, ఇందులో ప్రవేట్ స్కూల్స్ వారికి కమిషన్లు నేరుగా చేరుతాయన్నారు. ఇదో రకమైన దోపిడీ అయితే పాఠశాలలో జరిగే పలు రకాల సెలబ్రేషన్స్ పేరుతో విద్యార్థుల వద్దనుండి బలవంతపు వసూళ్లు చేస్తున్నారని, కొన్ని స్కూల్స్ ఒక్కో విద్యార్థి నుండి 1500 వసూలు చేసి ఒక లడ్డు,కొంచెం భూంది ప్యాక్ చేసి అందచేశారని ఆ పాఠశాల పేరెంట్స్ బహిరంగంగా విమర్శలు చేసారని తెలిపారు. వసూలు చేసిన పాఠశాలలోని విద్యార్థులు సుమారు 600 నుండి 800 మంది పైగా ఉంటారని, ఈ లెక్కన పది లక్షల పైగా సంబరాలు పేరిట వసూళ్లు జరిగినట్లు లెక్కలు వేశారని, స్కూల్ ఫీజుల పేరిట విద్యార్థుల నుండి వసూలు చేసే ఫీజుల నుండి యానివల్ సెలబ్రేషన్స్ చేయాల్సి ఉండగా పిల్లల వద్ద వసూలు చేయడమేంటని బహిరంగంగానే చర్చించు కోవడం గమనార్హం. కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న ప్రవేట్ స్కూల్స్, వసూల్,చేసే అసలు,కొసరు వ్యవహారం పై అధికారులు కనీసం స్పందించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇలా ఉంటే విద్యార్థి సంఘాలు సైతం స్పందించడం మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యలపై స్పందించి పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు నిరశించాయని, ప్రభుత్వ పాఠశాలలు సక్రమంగా లేవని, వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సంక్షమ వసతి గృహాలలో సరైన వసతులు లేవని అధికారులపై,ప్రభుత్వం పై దుమ్మెత్తి పోసే విద్యార్థి సంఘాలకు ప్రయివేట్ స్కూల్స్ దోపిడి కనపడక పోవడం విచారకరం అన్నారు. పోరాట పటిమ కోల్పోతున్న విద్యార్థి సంఘాలు ఉనికి కోసం అప్పుడప్పుడు మేమున్నామని రోడ్లెక్కి ఆందోళన చేయడం వెనుక దాగివున్న వాస్తవాలు ఆత్మ విమర్శ చేసుకొని ఫీజులతో పాటు, అదనంగా వసూలు చేస్తున్న ప్రవేట్ స్కూల్స్ పై దృష్టి సారించి పోరాటాలు నిర్వహిస్తే కొద్ది మంది పిల్లలకైన న్యాయం జరుగుతుందని అన్నారు. ఇల్లందులో జరుగుతున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యుల ఫీజుల దోపిడి అదనపు సంబరాల పేరిట జరిగి దోపిడి విషయమై జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరం మొదటి నుండి స్కూల్ ఫీజుల దోపిడీ అదనపు భారం వసతులు సరిత అంశాలపై దశల వారి ఆందోళన చేయనున్నట్లు ముద్రగడ వంశీ తెలిపారు.

## కట్టెకోల యాదగిరికి నివాళులు



**ఖమ్మం, జనవరి 05(నినాదం):** టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్, నగర అధ్యక్షులు రాజేంద్ర మూర్తి, ఉప్పలయ్యలు కట్టెకోలా యాదగిరి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. సినియర్ జర్నలిస్టు కట్టెకోలా నాగార్జున, మల్లికార్జున తండ్రి యాదగిరి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాగా సోమవారం టీ డబ్ల్యూజేఎఫ్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటానికి నివాళి అర్పించి కుటుంబాన్ని ఓదార్చారు.పరామర్శించిన వారిలో ఎౌజేఫ్ జిల్లాధ్యక్షులు ఖదీర్, నగర అధ్యక్షుడు రాజేంద్ర మూర్తి. ఉప్పలయ్య,గరిడేపల్లి వెంకట్ తదితరులు ఉన్నారు.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

**నల్గొండ బ్రాంచ్**
ఇంటి నెం. 6-2-8/1, బి డి ఆర్ కాంప్లెక్స్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, నల్గొండ -508001.
ఫోన్ నెం. 08686-223459, 223939,
మెయిల్ ఐడి: Nalgonda.Telangana@bankofindia.co.in.

Ref No. NLG/SARFAESI/13-4/2024-25\3 Date: 01-01-2026

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 29-08-2025** ప్రకారము **రుణగ్రహీత శ్రీ మూడుదుడ్ల విజయ్ కుమార్** & నివాస ప్లాట్ నెం. 129, వార్డు నెం. 6, బ్లాక్ నెం. 2, హిల్‌లాక్ ఏరియా, రాక్ హిల్స్ కాలనీ, నల్గొండ టౌన్ (508001) వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 16,69,882.29 (రూపాయలు పదహారు లక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై రెండు మరియు పైసలు ఇరవై తొమ్మిది మాత్రమే) + 30-07-2025 నుండి నెలసరి వాయిదాలతో సాలుకు @9.70%** రేటు చొప్పున వడ్డీ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 01 జనవరి, 2026**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్గొండ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 16,69,882.29 (రూపాయలు పదహారు లక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై రెండు మరియు పైసలు ఇరవై తొమ్మిది మాత్రమే) + 30-07-2025 నుండి నెలసరి వాయిదాలతో సాలుకు @9.20%** రేటు చొప్పున వడ్డీ క్రింద వర్తించును.

ఖాతా తిరిగి చెల్లింపు/వసూలు చేసిన మొత్తాన్ని పరిగణలలోనికి తీసుకున్న తరువాత ఈ తేది నాటికి రావలసిన బకాయి మొత్తం **రూ. 16,69,882.29 (రూపాయలు పదహారు లక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై రెండు మరియు పైసలు ఇరవై తొమ్మిది మాత్రమే) 30-07-2025** నుండి నెలసరి వాయిదాలతో సాలుకు **@9.20%** రేటు చొప్పున వడ్డీ వర్తిస్తుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క వివరణ:**

తెలంగాణ-508001, నల్గొండ టౌన్ & జిల్లా, రాక్ హిల్స్ కాలనీ, హిల్‌రాక్ ఏరియా వద్ద బ్లాక్ నెం. 2 (పాత వార్డు నెం. 1, బ్లాక్ నెం. 2), వార్డు నెం. 6లో ఉన్న సర్వే నెం. 828 గాను 150.00 చ॥గ॥లు = 125.43 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 129 భాగము పై నిర్మించబడిన నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 25' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇతరుల ప్లాటు, **తూర్పు:** ప్లాట్ నెం. 129, **పడమర:** ఇతరుల ప్లాటు.

తేది: 01.01.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: నల్గొండ (బ్యాంక్ ఆఫ్ ఇండియా)

# అంగన్వాడీల సేవలు అభినందనీయం

**సర్పంచ్ డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు**





**సుల్తానాబాద్, జనవరి 05(నినాదం):** బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీలు అందిస్తున్న సేవలు అభినందనీయమని నరసయ్య పల్లి గ్రామ సర్పంచ్ డాక్టర్ జూపల్లి తిరుమల్ రా వు స్పష్టం చేశారు.సోమవారం సుల్తానాబాద్ మం డలం నర్సయ్య పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. 6 నెలల నుండి మూడు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ జూపల్లి తిరుమల రావు మాట్లా డుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు అందుతున్న సేవలు అభినందనీయమని అన్నారు. చదువు, సంధ్యలతో పాటు పిల్లలు, వారి త ల్లుల ఆరోగ్యం పట్ల అందుతున్న సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మ్యాకల మమత, పంచాయతీ సెక్రటరీ మౌనిక, సబ్ సెంటర్ డాక్టర్ సంతోష్ కుమార్, ఏఎన్ఎం భూలక్ష్మ, ఆశా వర్కర్ రాయిల్ల జమున, వార్డు మెంబర్లు సుధాకర్, కవి త, స్వరూప, ఉప్పలయ్య, తిరుపతి, రాజు, పంచా యతీ కారోబార్ సంపత్, గ్రామ ప్రజలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. అంగన్వాడి సెంటర్ టీచర్ పి. సునీత ఈ సందర్భంగా సర్పంచ్ పాలక వర్గా న్ని శాలువాలతో సత్కరించారు.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 31.07.2016 | డిమాండ్ నోటీసు తేది: 10.12.2025 |
|---|---|---|
| **(1) ముజ్జర్ మొహమ్మద్ @అలియాస్ మజీబ్ మియా, తండ్రి: లేట్ ఎండి. బషుమియా @అలియాస్ మియా బాబు,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 9-198, భరత్ నగర్ కాలనీ, మిల్క్ సెంటర్ దగ్గర, అలైర్, నల్గొండ, పిన్‌కోడ్: 508101, బి/ఓ: "ఎం.ఎం ఎంటర్‌ప్రైజెస్" యొక్క యజమాని, నెం. 5-118/1 (లేదా) ప్లాట్ నెం. 41 ఎస్‌విసిఐఐ, రాజు కాలనీ, సాయి బాబా దేవాలయం దగ్గర, బాలానగర్, హైదరాబాద్, పిన్‌కోడ్: 500042, ఫోన్ నెం. 9849490369, 9912941603. **(2)** | రావలసిన బకాయి మొత్తం రూ. 72,39,489/- | రుణము మొత్తం రూ. 12,00,000/- |

**మొహమ్మద్ పర్వీన్ సుల్తానా బేగం @అలియాస్ ఎండి పర్వీన్ సుల్తానా @అలియాస్ మొహమ్మద్ పర్వీన్ సుల్తానా బేగం, భర్త: మొహమ్మద్ ముజ్జర్@అలియాస్ మొహమ్మద్ మజర్,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 9-198, భరత్ నగర్ కాలనీ, పోచమ్మ టెంపుల్, అలైర్, నల్గొండ, పిన్‌కోడ్: 508101, ఫోన్ నెం. 9912941603. **(3) మొహమ్మద్ రవూఫ్ అలీ @అలియాస్ ఎండి రౌఫాలీ, తండ్రి: మొహమ్మద్ తిలావత్ అలీ @అలియాస్ ఎం డి తిలావత్ అలీ,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 2-90/9, జీవన్ జ్యోతి నగర్, సూరారం, కుత్బుల్లాపూర్, హైదరాబాద్, పిన్‌కోడ్: 500055, చిరునామా-2: నెం. 11-175/13.ఎ, ఫతేనగర్, రైల్వే ట్రాక్, ఫతేనగర్, బాలానగర్, సనత్‌నగర్, ఐ.ఇ., రంగారెడ్డి-500018, బి/ఓ. "బోర్‌వెల్ బిజినెస్" యొక్క యజమాని, ఫోన్ నెం. 9963611739. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు

**MDPTMTF1510300001 - స్థిరాస్తి యొక్క వివరణ:** నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట సబ్ జిల్లా, అలైర్ మం॥, అలైర్ గ్రామపంచాయతీ, అలైర్ గ్రా॥, భరత్‌నగర్ వద్ద సర్వే నెం. 1102లోని బ్లాక్ నెం. 9లో రెండు అంతస్తులు కలిగి ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక హాలు, నాలుగు గదులు మరియు మరుగుదొడ్లతో కూడిన ఖాళీ యార్డు, మొదటి అంతస్తులో నాలుగు గదులు మరియు మరుగుదొడ్డితో కూడిన బాల్కనీ, మొత్తం విస్తీర్ణం 214.66 చ॥గ॥లు లేదా 179.47 చ॥మీ॥ల, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 573 చ॥అ॥లు, బి.టి. రూఫ్ ప్లింత్ ఏరియా 324 చ॥అ॥లు, ఏసీసీ షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా 32 చ॥అ॥లు, మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 588 చ॥అ॥లు కలిగి ఉన్న జి.పి. ఇంటి నెం. 9-192 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఎండి. అబ్బాస్ మరియు ఇతరుల యొక్క ఇల్లు, వాస్తవానికి: పొరుగువారి ప్లాటు, **పడమర:** 15 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం వైపు:** సిహెచ్. సత్తయ్య యొక్క ఇల్లు, **దక్షిణం వైపు:** ఎ. నరసింహులు మరియు సోదరుడి యొక్క ప్లాటు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 05.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం: నల్గొండ & హైదరాబాద్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ప్రముఖ కమిటీ పెద్దపై దాడి..?

**అర్ధరాత్రి ఇల్లందులపాడు కాళీమాత టెంపుల్ వద్ద ఘటన**

**పోలీసుల ఎదుటే ఒకరికొకరు సవాల్....?**

**ఓ ప్రజా ప్రతినిధి వద్దకు చేరిన పంచాయితీ**

**మా దృష్టికి రాలేదంటున్న పోలీసులు..**

**దాడి ఘటనపై పట్టణంలో తీవ్ర చర్చ**

**ఇల్లందు, జనవరి 5(నినాదం):** ఇల్లందు నియోజకవర్గ స్థాయి ప్రముఖ కమిటీ పెద్దపై అర్ధరాత్రి కొందరు వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన గురించి ఇల్లందులో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. పట్టణంలోని రెండవ వార్డ్ పరిధిలో చెరువు కట్ట కాళీమాత ఆలయం ప్రాంగణం వద్ద ఈ ఘటన చోటు చేసుకున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. ఆ ప్రాంతానికి సంబంధం లేని సదరు కమిటీ పెద్ద అర్ధరాత్రి సమయంలో ఆటోలో వచ్చి ఓ ఇంట్లోకి చొరబడుతుండగా అక్కడ ఉన్న కొందరు యువకులు చూసి ఎవరో గుర్తుతెలియని వ్యక్తి ఆలయ సమీపంలోని ఓ ఇంట్లో చొరబడినట్లు ఆ ఇంటికి సంబంధించిన వ్యక్తులకు సమాచారం ఇవ్వడంతో ఓ వ్యక్తి అక్కడికి చేరుకొని సదరు కమిటీ పెద్దతో వాగ్వివాదానికి దిగినట్లు స్థానికులు వాపోతున్నారు. ఈ క్రమంలో వారి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారి తీసినట్లు ఈ క్రమంలో బయట నుండి వచ్చిన వ్యక్తిపై దాడి చేసినట్లు సమాచారం, ఈ దాడి ఘటన గురించి పట్టణంలో తీవ్ర చర్చ కొనసాగుతుంది. దాడి సమయంలో పోలీసులు సైతం అక్కడికి చేరుకున్నట్లు సమాచారం. పోలీసుల ఎదుట సైతం దాడి చేసిన వారు, కమిటీ పెద్ద ఒకరికొకరు సవాల్ చేసుకుంటూ ఎవరి సత్తా ఏంటో తెల్లవారిన తర్వాత తెలుస్తుంది.. మా వెనకాల ఎవరెవరున్నారు మీకు తెలియదు మీ అంతు చూస్తానంటూ సవాలు చేసుకున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో పోలీసులకు ఫిర్యాదు సైతం చేసుకోగా, బాధితుడు నియోజకవర్గ స్థాయి పరపతి కలిగిన కమిటీ పెద్ద కావడంతో పంచాయితీ కాస్త ఓ ప్రజాప్రతినిధి వద్దకు చేర్చినట్లు వినికిడి. ఈ విషయమై సీఐ తాటిపాముల సురేష్ నీ వివరణ కోరగా ఈ అంశం తమ దృష్టికి రాలేదని, తమ సిబ్బంది సైతం అక్కడికి వెళ్లలేదని తెలిపారు. దాడి పై జరుగుతున్న చర్చ వాస్తవం, కాదా తెలియదన్నారు. నియోజకవర్గ స్థాయి కమిటీ పెద్దపై దాడి జరిగినట్టుగా వస్తున్న వార్తలు ఇల్లందు పట్టణంలో తీవ్ర చర్చకు దారితీసింది.

**అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వని**

# చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**పెన్షన్ పెంచుతామని 65 లక్షల మందిని మోసం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 5 (నినాదం):** పెన్షన్ దారులకు తమకు వచ్చే పెన్షన్ ను అదనంగా పెంచుతామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క అర్హులైన పెన్షన్‌దారులకు పెన్షన్ అందించలేని నిస్సాహాయ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోగా ఆసరా పెన్షన్ దారులకు కూడా పెన్షన్ ఇవ్వక సుమారు 25 లక్షల మంది ఆసరా పెన్షన్ దారులు తమ కండ్లలో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది పెన్షన్ దారులు ఉండగా వారికి అసలు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంచుతుందా లేదా అనే అనుమానం ప్రభుత్వంపై, ప్రజలకు కలుగుతుందని వారన్నారు. బీడీ కార్మికులు, వృద్ధాప్య పింఛన్ దారులు, వికలాంగ పింఛన్ దారులు కాంగ్రెస్ అధికార పార్టీ పెన్షన్లను ఎప్పుడు పెంచుతుందోనని నిజామాబాద్ జిల్లా ప్రజలే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ దారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు. వీలైనంత త్వరగా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ దారులకు తమ పెన్షన్ ను పెంచి ఆదుకోవాలని అసెంబ్లీ సభాముఖంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సభా దృష్టికి తీసుకువచ్చారు.

## జీఎస్టీ అమల్లోకి వచ్చాక రాష్ట్రాల ఆర్థిక పురోగతి గణనీయంగా పెరిగింది

**అసెంబ్లీ సమావేశంలో అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా**

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 5 (నినాదం) :** దేశవ్యాప్తంగా కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాల ఆర్థిక పురోగతిలో గణనీయంగా మార్పు వచ్చిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకులు కానీ, మధ్యతరగతి కుటుంబాలు వారు కలలుకనే ఫోర్ వీలర్ వాహనాలపై జిఎస్టి విధానం వల్ల సుమారు లక్ష రూపాయల వరకు తగ్గింపు ధర వచ్చిందని ఇందుకు సాధారణ మధ్య కుటుంబంలో ప్రజలు ఎంతగానో ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచంలోనే ఆర్థిక వ్యవస్థలో భారతదేశం మూడో స్థానంలో నిలిచిందని ఆయన అన్నారు. అందుకని నిత్యావసర సరుకులు తగ్గింపు తో దసరా, దీపావళి పండగలు ఎంతో సంతోషంగా జరుపుకున్నారని ఆయన అన్నారు.

**ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో**

# టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్

**ప్రారంభించిన పలువురు రాజకీయ ప్రముఖులు**



**దమ్మపేట, జనవరి 5(నినాదం):** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు, స్థానిక ఎమ్మెల్యే సోదరుడు శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం వాణి, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాజీ జడ్పిటిసి పైడి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ముఖ్యంగా యువకులు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. ఈ క్రమంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్వారిగూడెం సర్పంచ్ కూరం అర్జున్ రావు, మాజీ ఎంపీటీసీ సోడెం గంగరాజు, సర్పంచ్ కొమరం శ్యామల, పట్వారిగూడెం ఉప సర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, ఆర్లపెంట ఉప సర్పంచ్ కట్టం ప్రసాద్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 30.09.2019 | డిమాండ్ నోటీసు తేది: 09.12.2025 |
|---|---|---|
| **(1) అలీ అబ్బాస్, తండ్రి: హష్మత్ అలీ,** వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 20-2-404 (లేదా) 20-1-348, కబూతర్ ఖానా, హుస్సేన్ ఆలం, బహదూర్‌పుర, హైద్రీ ఫంక్షన్ హాల్ దగ్గర, హైదరాబాద్-500064, బి/ఓ: "నోబుల్ కార్పొరేషన్" యొక్క యజమాని, నెం. 8-2-80/ఎ, చింతలకుంట, జహంగీర్ నగర్, ఓల్డ్ చెక్ పోస్ట్ దగ్గర, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074, ఫోన్: 9885252586. **(2) హసన్ బాను, భర్త: హష్మత్ అలీ,** వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, | రావలసిన బకాయి మొత్తం రూ. 30,14,032/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

నివాసం: ఇంటి నెం: 20-2-404 (లేదా) 20-1-348, కబూతర్ ఖానా, హుస్సేన్ ఆలం, బహదూర్‌పుర, హైద్రీ ఫంక్షన్ హాల్ దగ్గర, హైదరాబాద్-500064, 9703307912. **(3) హష్మత్ అలీ @అలియాస్ మొసైని హష్మత్ అలీ, తండ్రి: లేట్ ఎండి అలీ,** వయస్సు: 65 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 20-2-404 (లేదా) 20-1-348, కబూతర్ ఖానా, హుస్సేన్ ఆలం, బహదూర్‌పుర, హైద్రీ ఫంక్షన్ హాల్ దగ్గర, హైదరాబాద్-500064, బి/ఓ: "నోబుల్ కార్పొరేషన్" యొక్క యజమాని, నెం. 8-2-80/ఎ, చింతలకుంట, జహంగీర్ నగర్, ఓల్డ్ చెక్ పోస్ట్ దగ్గర, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074, ఫోన్: 9160325961, 8019643152, 9885252586. **(4) మొహ్మద్ అలీ, తండ్రి: హష్మత్ అలీ,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 20-2-404 (లేదా) 20-1-348, కబూతర్ ఖానా, హుస్సేన్ ఆలం, బహదూర్‌పుర, హుస్సేన్ ఆలం, హైదరాబాద్-500064, ఫోన్: 9642690708. **(5) అమ్జద్ హుస్సేన్, తండ్రి: సర్ఫరాజ్ హుస్సేన్,** వయస్సు: 57 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇ.నెం: 20-1-371/2, కోకాకి తాలి, హుస్సేని ఆలం, బహదూర్‌పుర, హైదరాబాద్-500064, బి/ఓ: "మెస్సర్స్ టాటా గ్లాస్ ప్లైవుడ్ ట్రేడర్స్" యొక్క యజమాని, నెం. 23-2-631/షాలిబండ, హైదరాబాద్, 9885077157. **(6) అలీ అక్బర్, తండ్రి: అలీ అన్వర్,** వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇ.నెం: 20-2-403, ఓల్డ్ కబూతర్ ఖానా, హుస్సేన్ ఆలం, బహదూర్‌పుర, హైదరాబాద్-500064, బి/ఓ: "టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్", వృత్తి: ఐ.టి అనలిస్ట్, కార్డ్ నెం: 562502, అసోసియేట్ నెం: 727726, ఆపరేషన్ ఓడిసి ఐ బిల్డింగ్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, రాహుజా మైండ్ స్పేస్ ఎదురుగా, హైదరాబాద్-500081, సెల్: 9885601357. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు

**BSRBGTF1605310005 - స్థిరాస్తి యొక్క వివరణ:** రంగారెడ్డి (ఈస్ట్), ఎల్.బి. నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా అధికారి పరిధిలోని ఎల్.బి. నగర్ సర్కిల్ క్రింద, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, కర్మన్‌ఘాట్ గ్రా॥ వద్ద సర్వే నెం. 57 భాగములో 200 చ॥గ॥లు = 167.28 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఇంటి నెం. 8-2-80 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** హష్మత్ అలీ కి చెందిన ఆస్తి, **పడమర:** మెయిన్ రోడ్ (ప్రస్తుతం: మెయిన్ రోడ్ 80" అడుగులు), **ఉత్తరం వైపు:** పొరుగువారి ఆస్తి, **దక్షిణం వైపు:** రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 05.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## గుట్ట మా జీవనాధారం.. పక్క గ్రామానికి కేటాయించకండి

### ప్రజావాణిలో గ్రామస్తుల ఫిర్యాదు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, జనవరి 5 (నినాదం) :** మా గ్రామానికి గ్రామ ప్రజలకు గ్రామంలోని జీవాలకు ఈ గుట్టనే ఆధారమని మా గుట్టను పక్క గ్రామానికి కేటాయించవద్దని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు. కల్వకుర్తి. మండల పరిధిలోగల తురకలపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 522లో 50 ఎకరాలలో గుట్ట ఉంది ఈ గుట్ట ద్వారా రైతులు కూలీలు గొర్ల కాపర్లు మొదలగువారు జీవనోపాధి పొందుతున్నారు. వర్షాకాలంలో నీటి నిల్వలు భూగర్భ జలాలు పెరుగుదలకు ఈ గుట్ట ఎంతో దోహదపడుతుందని గతంలో గుట్టను తవ్వి మొరం మన్ను జాతీయ రహదారి పనుల కోసం వినియోగించారు. దీంతో కొంత గుట్ట ప్రాంతం చదును కావడంతో పక్క గ్రామంలోని భూ నిర్వాసితులకు గుట్ట భూమిని కేటాయిస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయని గుట్ట ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని గుట్ట ద్వారా మా తురకలపల్లి గ్రామ ప్రజలు నేటి తరాలు భావితరాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని కులమతాలకు అతీతంగా తుర్కలపల్లి గ్రామ ప్రజలంతా కొత్త సర్పంచ్ భర్త శేఖర్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు అనంతరం ప్రజావాణిలో మా గుట్టను కాపాడండి అంటూ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



**దమ్మపేట, జనవరి 4(నినాదం):** ఆంధ్రా నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని దమ్మపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సమాచారం మేరకు..ఆంధ్రప్రదేశ్ లోని ఆరికరేవుల ఇసుక ర్యాంపు కొవ్వూరు నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలకు ఇసుక రవాణా జరుగుతోందని, ఈ క్రమంలో ఇసుక రవాణా అరికట్టే దిశగా మండల పరిధిలోని వడ్లగూడెం తెలంగాణ బోర్డర్ వద్ద ఉదయం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి అనుమతులు లేకుండా 35 టన్నులు ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్నారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకోని లారీ ని పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ రవాణాలకు పాల్పడితే ఎటువంటి వారైనా సరే చట్టపరంగా కఠిన తీసుకుంటామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి హెచ్చరించారు.

## టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**పాలేరు, జనవరి 05 (నినాదం):** టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడారు.ప్రభుత్వ విద్య బలోపేతం కు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి వెంగళరావు, ఎన్టీవో యాలాద్రి,సంఘం జిల్లా ప్రధాన కార్యద్శి టి.వెంగళరావు,మండల అధ్యక్షుడు గోవిందరావు,సరిత, వాణిశ్రీ, రమాదేవి, రవ, గోవిందరెడ్డి, కోటేశ్వరరావు, చీనా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**పాలేరు, జనవరి 05 (నినాదం):** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు.నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పూర్వ విద్య ను అందించే కేంద్రాలను గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్,నంబూరి రామారావు,జైరు లక్ష్మనారాయణ,బోయిన బ్రహ్మం,కోసూరి పానకాలు, కాళంగి వీరబాబు,తీగ హనుమంతు.కొండలు, దేగల వేణు.ప్రభాకర్, నాగరాజు,లక్క రాముడు. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా లైంగిక వేధింపుల నిరోధక చట్టం అమలు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పోష్ యాక్ట్ 2013పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 05(నినాదం):** లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధి కారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పిఅబ్రశ్రీ. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 క్రింద పని ప్రదేశాలలో మహిళలను వేధింపు లకు గురి చేయడం నేరం క్రింద పరిగణించాలని తెలిపారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పని చేసే కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

అంతర్గత ఫిర్యాదుల కమిటీలో 50 శాతం మహిళలు ఉండాలని అన్నారు. 10 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్ట రేట్ ఆధ్వర్యంలోని కమిటీకి ఫిర్యా దు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాకుండా ఫ్యాక్ట రిలు, వాణిజ్య సంస్థలు, ప్రైవేట్ సంస్థలలో అంతర్గత ఫిర్యాదు కమిటీలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

చిల్డ్రన్ హెూమ్ లో ఉండే అనాథ పిల్లలకు సంబంధిత కుల ధృవీ కరణ పత్రం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆరోగ్యశ్రీ కార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 కు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలె క్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా సంక్షమ అధికారిణి వి. విజేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ . శ్రీనివాసరావు, డి.హె చ్.ఈ.డబ్ల్యూ సప్రీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభలో సంతోష్ చక్రవర్తికి సత్కారం





**ఖమ్మం ప్రతినిధి, జనవరి 5(నినాదం):** ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాస వి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యా త్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్య త లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వ నించింది.సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్య వైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాల కు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధు లను వేదికపై ఘనంగా సత్కరిం చారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజ నాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కిం గ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూ జెఎఫ్ ఎ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, ః అందరి వాడుః గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మా నం చేశారు. నిష్పక్షపాత జర్నలి జంతో ప్రజా సమస్యలను నిరం తరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినం దనలు తెలిపారు. బాధ్యతాయు తమైన మీడియా ప్రజాస్వామ్యా నికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు.అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరి పారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృ తిక విలువల పరిరక్షణ, దేవాల యాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగా లని తీర్మానించారు. జిల్లా వ్యాప్తం గా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## మామూళ్ల మత్తులో అటవిశాఖాధికారులు



**మణుగూరు, జనవరి 5 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అటవీ శాఖ అధికారులు తీరు రోజు రోజుకి వివాదాస్పదంగా మారిపోతుందని రేణుక చౌదరి అక్షర మహిళా మండలి ఆరోపించింది. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ మాట్లాడుతూ కాసుల కక్కుర్తికి పడి దట్టమైన అడవి ప్రాంతాలను అమ్మేసే కార్యక్రమానికి తెరదించడం జరిగిందని ఆరోపించింది. ఇసుక కోరి కాంట్రాక్టర్లు రాజకీయ బడాబాబులు ఇచ్చే మామూలు మత్తులో అడవి శాఖ ఊగిపోతుందని ఆమె ఆరోపించారు. రథం గుట్ట వద్ద రిజర్వ్ ఫారెస్ట్ ని నరికేసి ఇసుక కోరి లారీలు వెళ్లేందుకు రహదారిని కల్పించడం అటవీశాఖ తీరే రాష్ట్రంలో సంచలంగా మారినట్టు ఆమె ఆరోపించారు. పక్కనే ఉన్న జలపాతాన్ని బూచిగా చూపించి దశాబ్దాల కాలం నాటి అటవీ ప్రాంతంలో ఉన్న పెద్ద పెద్ద వృక్షలను నరికేసి రహదారి సౌకర్యం కల్పించడం ఇది దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇసుక మాఫియాకు అండగా నిలిచిన అధికారులను వదిలిపెట్టేది లేదని ఆమె హెచ్చరించారు. ఇదే విషయంపై వందలాది గిరిజనులతో ఎఫ్డిఎఫ్ ఓ కార్యాలయం ముట్ట డిస్తామని అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు హెచ్చరించారు.

## 12,682 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 05 (నినాదం):** జిల్లాలో ప్రస్తుతం 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల్లో రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకు రావడా నికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 12 వేల 682 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సర ఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కేంద్రాల వద్ద టెంట్, కుర్చీలు, త్రాగునీరు అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, రైతులు టోకెన్లు పొంది, వాటి ప్రకారం నిశ్చింతగా యూరియా తీసుకొని వెళుతున్నట్లు కలెక్టర్ అన్నారు. సోమవారం జిల్లా వ్యా ప్తంగా 185 కేంద్రాల్లో యూరి యా పంపిణీ జరిగినట్లు కలెక్టర్ అన్నా రు.జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫ రాను నిరంతరం పర్యవేక్షస్తోందని అన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావాల్సిన యూరియా జిల్లాలో అందుబా టులో ఉందని తెలిపారు. ఎటువం టి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు

- వేల్పూర్ మండల ఎస్సై సంజీవ్ వెల్లడి



**ఆర్మూర్, జనవరి 5 (నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న తార వాహనాన్ని, అక్రమంగా ఇసుక వాహనంలో నింపుతున్న జెసిబిని, పట్టుకొని సీజ్ చేసి, ఇసుక తరలిస్తున్న వాహన యజమానిపై, జెసిబి యజమానిపై, డ్రైవర్ పై, ఇసుకకు అక్రమంగా తరలిస్తున్న సూత్రధారులపై కేసులు నమోదు చేసినట్లు వేల్పూర్ ఎస్సై,సంజీవ్ తెలిపారు. వేల్పూర్ మండలంలో అభివృద్ధి పనుల ఇసుక తరలించుకునేవారు స్థానిక తాసిల్దార్, జిల్లా మైనింగ్, అధికారుల అనుమతి తీసుకుని పోలీసులకు సమాచారం అందించి, అనుమతి పొంది అభివృద్ధి పనులకు గాని, ఇందిరమ్మ ఇళ్లకు గాని ఇసుకను తరలించుకోవాలని, అక్రమంగా అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎవరైనా ఎంతటి వారైనా శాఖా పరమైన చర్యలు చేపడుతామని వేల్పూర్ ఎస్సై హెచ్చరించారు. అంతేకాకుండా అక్రమ ఇసుక వాహనాన్ని ఎస్సై, పట్టుకోవడంతో, ఆదివారం అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తారా వాహనంలో జెసిబి తో అక్రమ ఇసుక నింపుతూ, అనుమానస్పదంగా వాహనాన్ని నిలిపివేసి, డ్రైవర్ను ఆపి అడుగగా, అక్రమ ఇసుక రవాణా తరలించే వాహనానికి వే బిల్లులు లేకపోవడం, మరిన్ని అక్రమ ఇసుక నిల్వలు ఉన్నాయని సమాచారం రావడంతో మరింత తనిఖీ చేయక, అక్రమ ఇసుక నిల్వల డంపులు సైతం గుర్తించినట్లు వేల్పూర్ మండల ఎస్సై, సంజీవ్ తెలిపారు. ఆదివారం రోజున అర్ధరాత్రి పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమ ఇసుక తరలిస్తున్న వాహనంతో పాటు, అక్రమ ఇసుక నిల్వలను సైతం గుర్తించి ఈ విషయమై స్థానిక వేల్పూర్ తాసిల్దార్ కు అక్రమ ఇసుక నిలువలను సమాచారం తాసిల్దార్ కు అందించడం జరిగిందని, తాసిల్దార్ సైతం ఇసుక నిల్వలను సీజ్ చేయడం జరుగుతుందని, ఇకనైనా అక్రమంగా ఇసుక రవాణా కొనసాగిస్తే ప్రభుత్వ పరంగా నూతన చట్టాల ప్రకారం కఠిన తరమైన కేసులను నమోదు చేస్తామని వేల్పూర్ మండలం ఎస్సై సంజీవ్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అక్రమ మద్యం తయారీపై అధికారుల ఉక్కుపాదం



**పాలేరు, జనవరి 05 (నినాదం):** పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలం జిల్లాలో అక్రమ మద్యం తయారీ,రవాణాపై ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి కూసుమంచి మండల పరిధిలోని నాయకన్ గూడెం,కోక్యా తండా గ్రామాల్లో అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సుమారు రూ.2 లక్షల విలువైన అక్రమ మద్యం ముడిసరుకు బయటపడింది.నాయకన్ గూడెం నుండి కోక్యా తండాకు ఆటోలో అక్రమంగా తరలిస్తున్న నాలుగు క్వింటాళ్ల నల్లబెల్లం,20 కిలోల పటికలు మరియు 10 లీటర్ల నాటు సారాయితో పాటు రవాణాకు ఉపయోగించిన ఆటోను టీఎస్ 04 యుబి 3948 అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలో కూసుమంచి మండలానికి చెందిన వంకయాల జనార్ధన్,బానోత్ నరేష్, నాంపల్లి ధనలక్ష్మ అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.అయితే,ఒకవైపు అధికారులు రాత్రిపూట తండాల్లో దాడులు చేస్తూ నాటు సారా స్థావరాలను నిర్మూలిస్తున్నా,మరోవైపు గ్రామాల్లో పగటిపూట బహిరంగంగా సాగుతున్న బెల్టు షాపుల విక్రయాల పట్ల ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది.అక్రమ మద్యంపై పోరాటం కేవలం రాత్రిపూట దాడులకే పరిమితమవుతోందా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన రహదారుల పక్కన, గ్రామాల నడిబొడ్డున ఎటువంటి భయం లేకుండా బెల్టు షాపులు నడుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి ఉత్సాహం.. పగటివేళ నిశ్శబ్దం, అన్నట్లుగా ఎక్సైజ్ శాఖ పనితీరు ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నాటు సారా తయారీపై చూపుతున్న నిఘాను,గ్రామీణ ప్రజల జీవితాలను చిన్నా భిన్నం చేస్తున్న బెల్టు షాపులపై కూడా చూపాలని, అప్పుడే అక్రమ మద్యం పై సాగుతున్న పోరాటానికి పూర్తి ఫలితం లభిస్తుందని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖక ఎన్హెచ్ ఎస్.రమేష్, ఎస్ఐ టీ.లతతో పాటు సిబ్బంది పి.శ్రీనివాస్ రావు,జె.రామారావు,ఎం. లాలు, ఎస్.బలరాం,ఎన్. వినీత్,డి.సునీత, పి.శ్రీలక్ష్మ, వి.సంపూర్ణమ్మలు పాల్గొన్నారు.

## ప్రపంచ యువజన వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




**ఆర్మూర్, జనవరి 5(నినాదం) :** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ రెవెన్యూ శివారులోని శివాలయంలో నిర్వహించ తలపెట్టిన ప్రపంచ యువజన వారోత్సవాల పోస్టర్ ను సోమవారం రోజున వేల్పూర్ మండల రక్షకభట నిలయంలో వేల్పూర్ ఎస్సై, బి. సంజయ్ ఆవిష్కరించారు. తదంతరం అవధూత రామకృష్ణ స్వామి, ధర్మ ప్రచారకుడు కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద జయంతిని వేల్పూర్ శివాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశభక్తిని పెంపొందిస్తూ యువశక్తితో ముందుకు తీసుకుపోవాల్సిన ఆవశ్యకతను తెలిపారు. ఈ సత్కార్యంలో శివాలయం కమిటీ చైర్మన్ పన్నాల రాజేశ్వర్ రెడ్డి, సలహాదారుడు బొంపల్లి గంగాధర్ గుప్తా, రామ్మోహన్, పాకాల దశాగౌడ్, వడ్నాల రమేశ్, పత్తి రాజ్ కుమార్, గంగారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.


## వివిధ పార్టీల నాయకులతో అధికారుల సమావేశం





**ఆర్మూర్, జనవరి-5(నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజున వివిధ పార్టీల నాయకులతో మున్సిపల్ ఎన్నికల అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలో భీంగల్ మున్సిపల్ ఓటర్ల జాబితాను ఎలక్షన్ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ అశ్విని బాబు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ నరేందర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల అధికారులు మాట్లాడుతూ, వివిధ పార్టీల నాయకులతో మాట్లాడి వారి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక నిల్వలు సీజ్



**ఆర్మూర్, జనవరి 5 (నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని, జెసిబి ని పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పోలీసులు పట్టుకున్న అక్రమ వాహనాన్ని, జెసిబి ని, సమాచారం రెవెన్యూ అధికారులకు అందించడంతో, అంతేకాకుండా విశ్వాస నియ సమాచారం మేరకు అక్రమ ఇసుక నిల్వలు ఉన్నాయని సమాచారం రావడంతో, వేల్పూర్ ఆర్ ఐ. గోపాల్ వెంకటాపూర్ గ్రామానికి వెళ్లి పెద్దవాగు సమీపంలో గల పంట తోటల మధ్య గల 35 ట్రిప్పుల ఇసుక నిల్వలను, క్రిబ్ కొ ఎరువుల సొసైటీ భవనం ముందు 18 ట్రిప్పుల అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి, ఇన్చార్జ్ తాసిల్దార్ శ్రీకాంత్ దృష్టికి తీస్కుళ్లి, ఇంచార్జ్ వేల్పూర్ మండల తాసిల్దార్ ఆదేశాల మేరకు ఇసుక నిల్వలను సీజ్ చేసినట్లు వేల్పూర్ మండల ఆర్. ఐ.గోపాల్ తెలిపారు.

**ఎట్టకేలకు వివరణ ఇచ్చిన వేల్పూర్ తహసీల్దార్**




నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అక్రమ ఇసుక నిల్వాల సీజ్ చేసిన విషయమై బాల్కొండ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా, పత్రిక మీడియా జర్నలిస్టులు వేల్పూర్ మండల తాసిల్దార్ శ్రీకాంత్ వద్దకు వెళ్లి వివరణ అందించాలని కోరాగా, తాను భూభారతి పనులలో, రిజిస్ట్రేషన్లు చేయడంలో బిజీగా ఉన్నానని, ఆర్. ఐ. వివరణ ఇస్తారని, వేల్పూర్ మండల తాసిల్దార్ వివరణ ఇవ్వకుండా వెళ్లిపోయారు. తీరా మళ్లీ ఆర్. ఐ. గోపాల్ ఎలక్ట్రానిక్ మీడియా, పాత్రికేయుల జర్నలిస్టుల కు అక్రమ ఇసుక నిలువల సిజ్ పై వివరణ అందించారు. ఆర్. ఐ. గోపాల్ అక్రమ ఇసుక నిలువల సీజ్ పై స్థానిక తాసిల్దార్ వివరణ తీసుకోవాలని ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు, పత్రిక పాత్రికేయ సోదరులకు ఆర్.ఐ. గోపాల్ వివరించారు. వాస్తవానికి తాసిల్దార్ శ్రీకాంత్ వివరణ ఇవ్వాల్సి ఉండగా, బిజీ ఉన్నానని చెప్పి, ఆర్ఐ వివరణ ఇచ్చిన తర్వాత, మళ్లీ ఏమీ ఆలోచించారో తెలియదు గాని వేల్పూర్ తాసిల్దార్ శ్రీకాంత్ అక్రమ అక్రమ ఇసుక నిలువల సీజ్ పై వివరణ ఎట్టకేలకు అందించారు.

**ఇసుక నిల్వలు మాయం అయ్యేనా-భద్రతగా కాపాడేనా?**

వేల్పూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అక్రమ ఇసుక నిల్వలను తాసిల్దార్ శ్రీకాంత్, ఆర్.ఐ .గోపాల్ సీజ్ చేసిన ఇసుక నిలవాలపై, ఇసుక నిల్వలు అక్రమార్కులు మాయం చేసేనా, అక్రమ ఇసుక నిల్వలను కాపాడుతారా అని తాసిల్దార్ ను వివరణ కోరగా, వేల్పూర్ మండల తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ, సీజ్ చేసిన అక్రమ ఇసుక నిల్వలను భద్రంగా కాపాడుతామని, ఇట్టి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించి, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, అక్రమ ఇసుక నిల్వలను అభివృద్ధి పనులకు అందించాలో, వేలం వెయ్యాలో జిల్లా అధికారులపై ఆధారపడి ఉందని వేల్పూర్ తాసిల్దార్ శ్రీకాంత్ వెల్లడించారు.

# వైరా ఎంవీఐ కన్నెర్ర

- రెండు స్కూల్ బస్సులు సీజ్
- నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి05(నినాదం):** విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటు చేసుకున్న బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా 5వ రోజు వైరాలో స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగా ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి పిల్లలను తీస్కుళ్తున్న వాహనాలపై తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని రెండు స్కూలు బస్సులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యాలు ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతనే విద్యార్థులను ఎక్కించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలియజేశారు. విద్యాసంస్థల నిర్వాహకులు పాఠశాల బస్సులను తప్పనిసరిగా ఫిట్నెస్ చేపించుకోవాలి. దాంతోపాటు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఫైర్ కిట్టు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోతే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం జరగదు, ప్రతి బస్సుకు అనుభవజ్ఞులైన లైసెన్స్ కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బస్సుకు డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఫుట్ బోర్డ్ వద్ద ఉండాలి. విద్యా సంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో బస్సులు నడపవద్దని సూచించారు. అదే విధంగా విద్యా సంస్థల వాహనాల్లో లౌడ్ స్పీకర్స్ లాంటివి ఏర్పాటు చేయవద్దని వరప్రసాద్ తెలిపారు. ప్రతి పాఠశాల. కళాశాల బస్సులు ఫిట్నెస్ తోపాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. రాజశేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్పాట్కస్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెూంగార్డు అలీ వైరా రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు లక్ష్యంగా జాతీయ రహదారి పనులు

**శ్రీసత్యసాయి, (నినాదం):** శ్రీసత్యసాయి జిల్లాలో అరుదైన రికార్డుకు అడుగులు పడ్డాయి. బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా ః రాజ్పథ్ ఇన్ ఫ్రాకాన్ః సంస్థ సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. కేవలం ఏడు రోజుల్లో 26 కిలోమీటర్ల మేర ఆరు వరుసల రహదారిని నిర్మించి, ఏకంగా 4 గిన్నిస్ వరల్డ్ రికార్డులను తన ఖాతాలో వేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రతిష్టాత్మక పనులు పుట్టపర్తి మండలం సత్తార్లపల్లి నుంచి ముదిగుబ్బ మండలం మలకవేముల క్రాస్ వరకు శరవేగంగా సాగుతున్నాయి.

**ఏడు రోజుల్లో 26 కిలోమీటర్లు**

సాధారణంగా కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించడానికి నెలల సమయం పడుతుంది. కానీ రాజ్పథ్ ఇన్ ఫ్రాకాన్ సంస్థ అత్యాధునిక సాంకేతికతతోపాటు వేలాది మంది కార్మికులను రంగంలోకి దించి కేవలం ఏడు రోజుల్లో (జనవరి 5 నుంచి జనవరి 11 వరకు) 26 కిలోమీటర్ల ఆరు వరుసల బీటీ రోడ్డును పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ పనుల కోసం రాత్రింబవళ్లు దాదాపు 36,000 మెట్రిక్ టన్నులకు పైగా నిర్మాణ సామగ్రిని వాడుతున్నారు. ఎక్కడా విరామం లేకుండా సాగుతున్న ఈ యజ్ఞం భారతీయ మౌలిక సదుపాయాల రంగంలో ఒక మైలురాయిగా నిలవనుందని సంస్థ ధీమా వ్యక్తం చేస్తోంది.



**4 గిన్నిస్ రికార్డులే లక్ష్యం**

ఈ నిర్మాణ పనుల ద్వారా సంస్థ నాలుగు విభిన్న విభాగాల్లో గిన్నిస్ రికార్డులను ఆశిస్తోంది. అందులో మొదటిది 24 గంటల్లో అత్యధిక దూరం (5 కిలోమీటర్లు) బిటుమినస్ కాంక్రీట్ రహదారి నిర్మించడం. నిర్ణీత సమయంలో అత్యధిక మొత్తంలో నిర్మాణ సామగ్రి వినియోగించడం. అతి తక్కువ సమయంలో నిరంతరాయంగా సుదీర్ఘ రహదారి నిర్మాణం చేపట్టడం. ఆరు వరుసల గ్రీన్ఫీల్డ్ హైవేను రికార్డు స్థాయిలో పూర్తి చేయడం వంటి రికార్డులను సాధించడమే లక్ష్యంగా సంస్థ పని చేస్తోంది.

**బెంగళూరు-విజయవాడ తగ్గనున్న సమయం**

ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థ పూర్తిగా మారిపోనుంది. సుమారు 19,000 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ 624 కిలోమీటర్ల ఎకనామిక్ కారిడార్ వల్ల బెంగళూరు నుంచి విజయవాడకు ప్రయాణ సమయం ప్రస్తుతమున్న 12 గంటల నుంచి కేవలం 6 గంటలకు తగ్గిపోనుంది. ఇది పారిశ్రామికాభివృద్ధికి, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో దోహదపడుతుందని సంస్థ పేర్కొంటుంది. గ్రీన్ఫీల్డ్ అలైన్మెంట్ ద్వారా నిర్మిస్తున్న ఈ రహదారి వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తప్పుతాయని చెబుతోంది.

**నితిన్ గడ్కరీ చేతుల మీదుగా రికార్డు ప్రదానం**

ఈ బృహత్తర కార్యం ముగిసిన అనంతరం జనవరి 12న పుట్టపర్తిలో ఒక భారీ బహిరంగ సభను నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యే అవకాశం ఉంది. పనులు విజయవంతంగా పూర్తయితే గిన్నిస్ బుక్ ప్రతినిధులు ఇచ్చే ధృవీకరణ పత్రాలను ఆయన చేతుల మీదుగా సంస్థ ప్రతినిధులకు అందజేస్తారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావాలని స్థానిక ప్రజలు, మౌలిక సదుపాయాల నిపుణులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పరకామణి చోరీ కేసు.. సీఐడీ, ఏసీబీలకు హైకోర్టు కీలక సూచన


**అమరావతి, (నినాదం):** కలియుగ ఇలవైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానంలో పరకామణి చోరీకేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సోమవారం ఏపీ హైకోర్టులో ఈ కేసు విచారణకు రాగా.. టీటీడీ అధికారులు న్యాయస్థానానికి కీలక నివేదికను సమర్పించారు. పరకామణి భద్రతకు సంబంధించి ఏఐ టెక్నాలజీని అమలు చేయడం సాధ్యమా? దానివల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి. సాంకేతిక పరీక్షలు, సమాచార విశ్లేషణ పైలట్ మోడల్స్ వంటి వివరాలతో సమగ్ర రిపోర్టును హైకోర్టుకు అందించారు. దీనిని పరిశీలించిన కోర్టు.. పరకామణి భద్రతకు ఏఐను అమలు చేయడంపై మరింత పర్యవేక్షణ అవసరమని పేర్కొంటూ విచారణను రేపటికి వాయిదా వేసింది.




**సీఐడీ, ఏసీబీ అధికారులకు సూచన**

కాగా.. పరకామణి చోరీకి సంబంధించి మరో ఎఫ్ఐఆర్ నమోదు చేసే అంశంపై సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాలని సీఐడీ, ఏసీబీ అధికారులకు హైకోర్టు సూచించింది. దీంతో పరకామణి చోరీ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగుచూసే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

# ఉత్కంఠ రేపుతున్న బొమ్మనహల్ ఎంపీపీ ఎన్నిక



**అనంతపురం, (నినాదం):** అనంతపురం జిల్లా బొమ్మనహల్ మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక ప్రస్తుతం జిల్లా రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలకు గానూ గత ఎన్నికల్లో వైసీపీ 15 స్థానాలను కైవసం చేసుకోగా, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమీకరణాలు వేగంగా మారిపోయాయి. వైసీపీకి చెందిన ఐదుగురు ఎంపీటీసీలతో పాటు స్వతంత్ర అభ్యర్థి కూడా టీడీపీ గూటికి చేరడంతో ఎంపీపీ పీఠం దక్కించుకునేందుకు రెండు పార్టీల మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. గతంలో ఎంపీపీగా పనిచేసిన పద్మ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియలో అధికార పార్టీ దౌర్జన్యాలకు పాల్పడుతోందని వైసీపీ తీవ్రంగా ఆరోపిస్తోంది. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం అదనపు ఎస్పీని కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేసింది. టీడీపీ నాయకులు తమ పార్టీ ఎంపీటీసీలపై భౌతిక దాడులకు దిగుతున్నారని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని అనంత వెంకట్రామిరెడ్డి విమర్శించారు. ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా భారీ పోలీసు బలగాలను మోహరించాలని వారు విన్నవించారు. ఈ రాజకీయ చదరంగంలో బొమ్మనహల్ ఎంపీపీ పీఠం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

**వీడిన ఉత్కంఠ..**

అనంతపురం జిల్లా బొమ్మనహల్ ఎంపీపీగా టీడీపీకి చెందిన ముళ్లంగి నాగమణి ఎన్నికయ్యారు. వైసీపీకి చెందిన 8 మంది ఎంపీటీసీలు ఎన్నికను బహిష్కరించడంతో ఈ పరిణామం చోటు చేసుకుంది. నాగమణికి 7 మంది ఎంపీటీసీలు మద్దతు పలికారు. దీంతో ఎంపీపీ స్థానం టీడీపీ కైవసం అయ్యింది.

# ఇంధన రంగంలో ఏపీ మరో మైలురాయి

**సీఎం చంద్రబాబు నాయుడు హర్షం**

**అమరావతి, (నినాదం):** భారతీయ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. విశాఖపట్నంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రిఫైనరీలో మూడు దశల్లో చేపట్టిన విశాఖ రిఫైనరీ ఆధునీకరణ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తయింది. ఈ ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక రెసిడ్యూ అప్గ్రేడేషన్ ఫెసిలిటీను తాజాగా ప్రారంభించారు. ఇందులో ప్రపంచంలోనే అత్యంత బరువైన మూడు భారీ రియాక్టర్లను ఏర్పాటు చేయడం విశేషం. సుమారు 2,200 మెట్రిక్ టన్నుల బరువున్న ఈ రియాక్టర్లు దేశీయంగా తయారై, భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని సంస్థ పేర్కొంది. ఈ ఆధునీకరణ ద్వారా రిఫైనరీ సామర్థ్యం ఏటా 8.3 మిలియన్ టన్నుల నుండి 15



మిలియన్ టన్నులకు పెరగడమే కాకుండా, పర్యావరణహితమైన భారత్ స్టేజ్-ఇంధన ఉత్పత్తిలో భారత్ స్వయంసమృద్ధి సాధించనుందనే అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్కు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 31,407 కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో పూర్తయిన ఈ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్ను ఇంధన హబ్గా మార్చడమే కాకుండా స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ అప్గ్రేడేషన్ ద్వారా ముడిచమురులోని అట్టడుగు వ్యర్థాలను కూడా 93 శాతం వరకు అత్యంత విలువైన పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చవచ్చని అన్నారు. తద్వారా దిగుమతుల భారం తగ్గి ఏపీతో పాటు తెలంగాణ, ఛత్తీస్గఢ్, ఒడిశా వంటి పొరుగు రాష్ట్రాల ఇంధన అవసరాలు తీరనున్నాయని పేర్కొన్నారు. ఈ మైలురాయితో భారతదేశ తూర్పు తీరం ప్రపంచ స్థాయి రిఫైనింగ్ హబ్గా అవతరించిందన్నారు. ఇది రాష్ట్ర సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# విశాఖలో కూటమి నేతల మధ్య విభేధాలు

**విశాఖ, (నినాదం):** విశాఖలోని కూటమి నేతల మధ్య విభేధాలు మరోసారి బయటపడ్డాయి. కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన కార్పొరేటర్ల మధ్య విభేదాలు ఒక్కసారిగా రచ్చకెక్కాయి. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తి పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇరు పార్టీల కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ముఖ్యంగా బీఆర్టీఎస్ రోడ్డు వెడల్పులో భాగంగా కేటాయించిన టీడీఆర్ బాండ్ల విషయంలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ గతంలోనే కమిషనర్కు ఫిర్యాదు చేశారు. ఈ టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని, అర్హత లేని వారికి కూడా లబ్ధి చేకూర్చారని ఆయన ఆరోపిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కమిషనర్ గది బయట టీడీపీ కార్పొరేటర్ ఒకరు ఈ ఫిర్యాదుపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం ముదిరింది. ఒకరిపై ఒకరు వేళ్లు చూపిస్తూ.. బిగ్గరగా అరుస్తూ వాదించుకోవడంతో మున్సిపల్ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన టీడీఆర్ స్కామ్పై విచారణ జరిపించాలని జనసేన పట్టుబడుతుండగా, కూటమి ప్రభుత్వంలో ఉంటూ ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదని టీడీపీ వర్గం వాదిస్తోంది. ఈ క్రమంలో కమిషనర్ గది ముందే ఇరు వర్గాలు పరస్పరం విమర్శలు చేసుకోవడం విశాఖ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. అధికారుల సమక్షంలోనే ప్రజాప్రతినిధులు ఇలా గొడవకు దిగడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో కూటమి నాయకుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఈ ఘటన నిరూపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీక్

**అంబేద్కర్ కోనసీమ, (నినాదం):** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మరోసారి గ్యాస్ పైపులైను నుంచి గ్యాస్ లీకైంది. ఈ ఘటన జిల్లాలోని మలికిపురం మండలంలోఉన్న ఓఎన్జీసీ పైపులైనులో జరిగింది. పైపులైను నుంచి లీకైన గ్యాస్ ఒక్కసారిగా గాలిలోకి ఎగజిమ్మింది. దీంతో మంటలు చెలరేగి భయానక వాతావరణాన్ని సృష్టించాయి. ఒక్కసారిగా గ్యాస్ పైపులైను లీకయ్యి మంటలు ఎగజిమ్ముతుండడంతో స్థానిక గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న మండల తహశీల్దార్ శ్రీనివాస రావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీకవుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన సమాచారాన్ని ఓఎన్జీసీ అధికారులు తెలియజేసినట్లు తహశీల్దార్ తెలియజేశారు. సంస్థకు సంబంధించిన సాంకేతిక నిపుణులు త్వరలోనే సంఘటనా స్థలానికి చేరుకుంటారన్నారు. వారు గ్యాస్ లీకును అరికడతారని ప్రకటించారు. అయితే గతేడాది ఆగస్టులో కూడా మలికిపురం మండలంలోని ఇరుసుమండ సమీపంలో ఓఎన్జీసీ గ్యాస్ పైపులైను లీకయ్యింది. తరచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు వెలుగు చూస్తుండడం పట్ల మండలవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తగిన భద్రతా చర్యలు తీసుకొని లీకేజీలు జరగకుండా చూడాలని కోరుతున్నారు. లేదంటే ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బ్రతకాల్సి వస్తుందని అంటున్నారు.



# రాష్ట్రాల మధ్య సంబంధాలు వేరు.. హక్కులు వేరు

**• మంత్రి అచ్చెన్నాయుడు**

**అమరావతి, (నినాదం):** తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల విషయమై వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల రాజకీయ నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంతలా వివాదం రేత్తుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి, బిఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావులు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, పోలవరం, పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో మాటల యుద్ధం మొదలైంది. దాంతో పాటు నీటి హక్కులను కాపాడాలని కోరుతూ తెలంగాణ సుప్రీంకోర్టు మెట్లను ఎక్కింది. ఈ నేపథ్యంలో ఏపీకి చెందిన



అధికార పక్ష నాయకులు సీరియస్ గా స్పందిస్తున్నారు. స్వయంగా సీఎం కూడా ఇరు రాష్ట్రాల మధ్య సఖ్యత ఉండాలని.. పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ఎటువంటి అభ్యంత రాలను లేవనెత్త లేదనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ క్రమంలో గోదావరి జలాలను వాడుకు నేందుకు ఏపీకి ఉన్న హక్కులను వాడుకోనివ్వాలని హితవు పలికారు. ఆయన దారిలోనే ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కూడా నదీ జలాల పంపకాల విషయమై స్పందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాల మధ్య సంబంధాలు వేరు.. హక్కులు వేరని స్పష్టం చేశారు. హక్కుల విషయంలో తలొగ్గేది లేదని స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ 2020లోనే ఆగిందన్నారు. రాయలసీమ ద్రోహి ఎవరో తెలిసే ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు. అనుమతులు లేకుండా పనులు చేపట్టడం వల్లనే పనులు నిలిచిపోయాయనే విషయాన్ని గుర్తు చేశారు.

# ఏపీ ఉల్లంఘనలు.. సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, (నినాదం):** తెలంగాణ, ఏపీ మధ్య నీటి పంచాయితీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్పై సుప్రీంకోర్టు ధర్మాసనం వద్ద సోమవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ తరఫున వాదనలు కొనసాగాయి. ఏపీ ప్రభుత్వం తరఫున న్యాయవాది జగదీశ్ గుప్తా వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టు నివేదిక, అధ్యయనానికి కేంద్రం నుంచి అనుమతి ఉందని తెలిపారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టులు నిర్మిస్తోందని వాదనలు వినిపించారు. ఇందుకు సీజేఐ మాట్లాడుతూ పరివాహక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చు కదా అని సీజేఐ ప్రశ్నించారు. విచారణను వాయిదా వేశారు.


**తెలంగాణ ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు**

మరోవైపు తెలంగాణ ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం వరద జలాలే వాడుకుంటామని చెబుతోందని, కేటాయింపులకు విరుద్ధంగా నీటి వినియోగం సాధ్యపడదని వివరించారు. అంతేకాదు ఇందుకు సంబంధించి చాలా విషయాలు ముడిపడి ఉన్నాయని సింఘ్వీ కోర్టుకు తెలిపారు. విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ అని, ప్రాజెక్టులన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన తర్వాత కేంద్రం నియమించిన కమిటీ అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

**ఇరు వర్గాల వాదనలు విన్న సుప్రీంకోర్టు**

అయితే ఇరు వర్గాల వాదనలు విన్న సుప్రీంకోర్టు జడ్జి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ చేపట్టే ప్రాజెక్టు నివేదికపై కమిటీని ఏర్పాటు చేశారని తమరే చెబుతున్నారని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కమిటీని అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని వ్యాఖ్యానించారు. సివిల్ సూట్లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా అని ప్రశ్నించారు.

**మధ్యంతర ఉపశమనం కల్పించాలి**



అయితే మధ్యంతర ఉపశమనం కల్పించాలని తెలంగాణ తరఫున సింఘ్వీ కోరారు. ఇందుకు సీజేఐ రిప్లై ఇస్తూ ఆంధ్రప్రదేశ్ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని తెలిపారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయపరిధి ఉంటుందని సీజేఐ తెలిపారు.

**ఏపీ లాయర్ ముకుల్ రోహిత్గి వాదనలు**

ఏపీ ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరమేంటని ఏపీ లాయర్ ముకుల్ రోహిత్గి ప్రశ్నించారు. ఏపీ ఇల్లు.. ఆ రాష్ట్రం కట్టుకోవాలంటే మిగిలిన వాళ్ల అభ్యంతరమేంటని నిలదీశారు. తన భూభాగంలో నిర్మించే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో చెప్పాలన్నారు. రాయలసీమలో కరువు ప్రాంతాలకు నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన అని ముకుల్ పేర్కొన్నారు. ఎక్కడా, ఏ ఉత్తర్వులు, తీర్పులు, ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవని ముకుల్ తెలిపారు.

**అభ్యంతరాలను పరిగణించండి: సీజేఐ**

ఇందుకు పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ సూచించింది. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ఇందుకు ముకుల్ సమాధానమిచ్చారు. దీంతో విచారణను ధర్మాసనం ఈ నెల 12కు వాయిదా వేసింది.

# రైతులు వ్యాపారులుగా మారాలి

**మాజీ ఉపరాష్ట్రపతి**

**గుంటూరు, (నినాదం):** వ్యవసాయం చేస్తున్నాం.. పంట పండిస్తున్నాం అన్నంత వరకే కాదు.. రైతులు వ్యాపారులుగా మారాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు రైతులకు పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరులో సోమవారం జరిగిన రైతు నేస్తం ఫౌండేషన్ దశమ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. గత పది సంవత్సరాలుగా ఫౌండేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్న యడ్లపల్లి వెంకటేశ్వర రావుకు, కార్యక్రమానికి విచ్చేసిన అన్నదాతలకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఇదే వేదిక నుంచి ఔషధ మొక్కలను కూడా పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక్కడి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, వారు అనుసరిస్తున్న సంప్రదాయ ప్రకృతిసేద్యం పద్ధతులను తెలుసుకుని ఆనందించానని పేర్కొన్నారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను ఆధునిక మార్గంలో రైతుల వద్దకు చేర్చి అవగాహన కల్పించడంతో పాటు, ఏటా రైతునేస్తం అవార్డులతో ప్రోత్సహిస్తున్న వెంకటేశ్వరరావు అభినందనీయులు అన్నారు. 2023ను ప్రపంచం సిరిధాన్యాల ఏడాదిగా గుర్తించిందని గుర్తు



చేశారు. అంతకు ముందు నుంచే రైతు నేస్తం, సిరిధాన్యాల పట్ల అవగాహన కల్పించేందుకు చేసిన కృషి ఈ సందర్భంగా ప్రస్తావనీయమైనదని అన్నారు. వ్యవసాయం చేస్తున్నాం, పండిస్తున్నాం అన్నంత వరకే కాదు, రైతులుగా వ్యాపారులుగా మారాలని స్పష్టం చేశారు. తమ పంటకు సరైన గిట్టుబాటు ధర వచ్చే విధంగా ఆధునిక విధానాలను అందిపుచ్చుకోవాలని రైతులను కోరారు. రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు భారత ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఈ సందర్భంగా తెలుసుకోవలసిన అవసరం ఎంతో ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం సిరిధాన్యాలతో పాటు... ప్రకృతి సేద్యం ద్వారా పండించిన పంటలకు ఎంత డిమాండ్ ఉందో రైతులకు తెలిసిందేనన్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని.. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని.. అధిక లాభాలను సముపార్జించాలని రైతులను కోరారు.

# వైసీపీ హయాంలోనే అభివృద్ధి పనులు

**అమరావతి, (నినాదం):** కూటమి ప్రభుత్వ హయాంలో పూర్తవుతున్న అభివృద్ధి పనులు తమ హయాంలో ప్రారంభించినవే అని వైసీపీ అంటోంది. తమ ప్రభుత్వం పునాదులు వేస్తే.. కూటమి ప్రభుత్వం పనులు పూర్తయ్యాక స్టిక్కర్లు వేసుకుంటోందని విమర్శిస్తోంది. దీంతో రాష్ట్రంలో ఇరు పార్టీల మధ్య క్రెడిట్ ఎవరిదీ అనే అంశమై విమర్శలు, ప్రతి విమర్శలు జోరుగా నడుస్తున్నాయి. వైసీపీ వాళ్లు అది తమ ఘనత అంటే.. అలా కాదు మీరు దాన్ని వ్యతిరేకించారని టీడీపీ అంటోంది. కావాలంటే చూస్కోండి వీడియోలు అంటూ గతంలో ఆ పార్టీ అధినేత మాట్లాడిన వీడియోలను టీడీపీ చూపిస్తోంది. ఇదిలా ఉంటే వైసీపీ కూడా తామేం తక్కువ తిన్నాం అంటూ గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జీఓలు, లెక్కా పత్రాలను చూపిస్తూ తన వాదన బలపరుచుకునే ప్రయత్నం చేస్తోంది. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలు, అభిమానులు, నాయకుల మధ్య ఇటు లైవ్ లోనూ, అటు సోషల్ మీడియా



వేదికగా వాడివేడి వాదోపవాదాల జరుగుతున్నాయి. మొత్తానికి ఇరు పార్టీల చర్చలో వాస్తవాలు బయటకు వస్తున్నాయని వాటిని గమనిస్తున్న వారు అనుకుంటున్నారు. ఈ క్రమంలో వైసీపీ పార్టీకి చెందిన విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనవరి 10న తరువాత అందుబాటులోకి రానున్న చీపురుపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి గురించి ఆయన మాట్లాడారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు సంబంధించి కూడా ప్రస్తావన చేశారు. ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి రైల్వే బ్రిడ్జి కోసం వైయస్ జగన్ హయాంలో అప్పటి స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, తాను రైల్వే శాఖ డీఎం దగ్గరికి వెళ్లి అనుమతులు తీసుకుని వచ్చామని పేర్కొన్నారు. 80 శాతం పనులను వైసీపీ హయాంలోనే పూర్తి చేశామన్నారు. తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిపివేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలైనా 20శాతం పనులు పూర్తి చేయలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. క్రెడిట్ చోరీ ఛాంపియన్ అయిన కూటమి ప్రభుత్వం తాజాగా ఇంకో ప్రాజెక్టు ఘనతను తనఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తవడానికి టీడీపీ నాయకుల అండదండలు ఉన్నాయని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఈరోజు భోగాపురం ఎయిర్పోర్ట్ లో తొలి విమానం రావడానికి చొరవ తీసుకున్న నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

# దేశంలో ఏ భాష ఎక్కువా, తక్కువ కాదు

**దేశంలో ఒకరి భాషను మరొకరు గౌరవించుకోవాలి**

**సీఎం చంద్రబాబు నాయుడు**

**గుంటూరు, (నినాదం):** దేశంలో ఒకరి భాషను మరొకరు గౌరవించుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరులో నిర్వహించిన తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ దేశంలో ఏ భాష ఎక్కువా, తక్కువ కాదన్నారు. మాతృభాషలో అభ్యసించిన వారే అత్యంత ప్రతిభావంతులవుతారని తెలిపారు. తెలుగు భాష కోసం కృషి చేస్తున్న ఆంధ్ర సారస్వత పరిషత్ సేవలు అభినందనీయమని చెప్పారు. 4వ ప్రపంచ తెలుగు మహాసభలను మారిషస్లో నిర్వహించడం సంతోషదాయకమన్నారు. హిందీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో మాట్లాడే భాష తెలుగేనని గుర్తు చేశారు. మాతృ భాషలో రాణిస్తే దేనిలోనైనా రాణించవచ్చని చెప్పారు. టెక్నాలజీతో భాష కనుమరుగు కావటం లేదు. భాషను కాపాడుకోవటం మరింత సులభం అవుతుందని తెలిపారు. త్యాగధనుల్ని జాతి నిరంతరం గుర్తించుకునేలా వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. "ఆత్మగౌరవం అని అన్న ఎన్టీఆర్ పిలుపు ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి ఆత్మవిశ్వాసం గురించి నేను మాట్లాడుతున్నాను. ఉమ్మడి రాష్ట్రంలోనూ, విభజన తర్వాత కూడా ఏపీలో ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించే



భాగ్యం కలిగింది. తెలుగు మాట్లాడే ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఉన్న ప్రజలందరి అభివృద్ధే నాకు ముఖ్యం. 30 ఏళ్ల క్రితం తీసుకున్న నిర్ణయంతో ఐటీలో తెలుగువాళ్లు ప్రపంచ వ్యాప్తంగా సత్తా చాటుతున్నారు. ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తెలుగు బిడ్డ పీవీ నర్సింహారావు అయితే.. ఐటీని అందిపుచ్చుకుని మన యువతకు, తెలుగు రాష్ట్రాలకు సంపద సృష్టించాం". అని చంద్రబాబు పేర్కొన్నారు.

సంపాదకీయం

## సవాళ్లతో
# ఎంతకాలమీ మోసాలు !

ప్రభుత్వాలు నడపడమంటే సవాళ్లు విసురుకోవడంలా ఉంది. కృష్ణా,గోదావరి జలాలపై తెలంగాణలో రాజకీయం తారాస్థాయికి చేరింది. అసెంబ్లీలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే..దానిని బహిష్కరించి, అసెంబ్లీకి రాకుండాపోయిన బిఆర్ఎస్ ఆదివారం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎవరి కోసం అన్నది చెప్పాలి. అసెంబ్లీలో చర్చించాల్సిన విషయంపై పార్టీ ఆఫీసులో కూర్చుని కాకమ్మ కబుర్లు చెప్పడం ఎవరిని మోసం చేయడానికి అన్నదే ప్రశ్న. అదే విషయం అసెంబ్లీలో ఎందుకు చెప్పలేక పోయారు. గత పదేళ్లలో చేసిన దుర్మార్గాలను కప్పిపుచ్చి, తెలంగాణ ప్రజలక చేసిన ద్రోహాన్ని మరచి పోయి, తెలంగాణను దోచుకుని అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్ ముందు..పదేళ్ల పాపాలపై చర్చించాలి. ప్రజలకు సమాధానం చెప్పాలి. తప్పులు చేయడం, అప్పులు చేయడం సవాళ్లు విసురుకోవడం అన్నది పరిపాటిగా మారింది. ఇది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ వ్యవహారం కాదు. ఇది తెలంగాణ ప్రజల వ్యవహారం. ఇరు పార్టీలు సవాళ్లతో సాగడం వల్ల నష్టపోయేది ప్రజలు తప్ప వీరు కాదని గుర్తించాలి. ఉచిత పథకాలు, సంక్షేమం పేరుతో ఖజానాను లూటీ చేయడంలో ఇద్దరూ పోటీ పడ్డారు. అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పోటీ పడుతూనే ఉంది. రాష్ట్రంలో కనీసం కొత్తగా రోడ్లు లేకున్నా దెబ్బతిన్న రోడ్డు వేయకుండా చోద్యం చూస్తున్నారు. కాళేశ్వరం, దరణి, ఫోన్ ట్యాపింట్ కేసుల్లో రెండేళ్లు గడిచినా గుండుసూది మొనంత కూడా ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేకుండా హామీలు ఇచ్చి, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయలేక దిక్కులు చూస్తోంది. దీంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అయితే, ఈ విషయంలో ఆ పార్టీని తప్పు పట్టాల్సింది కూడా లేదు. నాడు కేసీఆర్ అయినా, నేడు రేవంత్ రెడ్డి అయినా తమ సొంత ఆస్తులు అమ్మి పథకాలను అమలు చేయడం లేదు. అందుకే హామీలపైనా సవాళ్లు విసురుతున్నారు. ఈ ఇరువురు కూడా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. జీతాలకు కూడా సక్రమంగా లేని దుస్థితికి తెలంగాణను తీసుకుని వచ్చారు.. అందుకే ప్రజలు కూడా గత కొన్నేళ్లుగా అమలవుతున్న పథకాలను తమ హక్కుగా భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ప్రజలు బానిసలు కావడంతో వీరి ఆటలు సాగుతున్నాయి. అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఎన్నికల రేసులో వెనుకబడి పోకూడదని రాజకీయ పార్టీలు పథకాల ప్రకటనలో పోటీ పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇది చూడవచ్చు. అప్పుల కారణంగా అవసరమైన మౌలిక వసతులు ఏమాత్రం మెరుగుపడ్డం లేదు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. తెలంగాణకు అయినా, ఆంధ్రప్రదేశ్‌కు అయినా ఇంతకన్నా తలవంపు మరోటి ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు ఉండవు. సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించరు. దీంతో ఆహార నాణ్యత లోపిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది కొరత ఉండనే ఉంది. అత్యవసరమైన మందులు ఉండవు. ఇలా చెప్పుకొంటూ పోతే లెక్కలేదు. ఇవన్నీ ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలకు విమర్శల అస్త్రాలకుగా మారాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు ఈ రంగాలను ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా పేరుకుపోతున్నాయి. పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించలేక పదవీ విరమణ వయసు పెంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇవే పరిస్థితులు దాపురించాయి. సూపర్ సిక్స్ అమలు చేయడం లేదని కూటమిపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒత్తిడి తెస్తున్నారు. నిన్నటిదాకా జగన్‌రెడ్డి అప్పులు చేయడం, తాకట్టు పెట్టడం చేశారు. ఇప్పుడు చంద్రబాబు అదే పని చేస్తారు. అంతిమంగా మునిగిపోయేది రాష్ట్రమే. చంద్రబాబు కంపెనీలుగానీ, జగన్‌రెడ్డి కంపెనీలుగానీ ఆ నష్టాలను భరించవు. ఈ ఇద్దరు తమ వ్యాపారాల నుంచి ప్రజలకు పంచరు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు చెల్లించాల్సిన బకాయిలు లక్షల కోట్లకు చేరాయి. చిన్నా చితకా పనులు చేసిన వారు సకాలంలో బిల్లులు పొందలేక నలిగిపోతున్నారు. ఇప్పుడు బిల్లులు చెల్లించడానికి కూడా కమిషన్లు తీసుకోవడం ప్రారంభించారన్న విమర్శలు వస్తున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అదేపనిగా వసూళ్ల దందాకు తెరలేపారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఇటీవల ఆరోపించారు. వారిపై నిఘా పెట్టామన్నారు. సంక్షేమం పేరిట పంపకాలకు పాల్పడుతూ మరో వైపు అవినీతికి గేట్లు ఎత్తుతున్నారు. ఈ అవినీతి సొమ్ములో కొంత మొత్తాన్ని ఎన్నికల సమయంలో ప్రజలకు పంచుతున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేసినా ఫలితం దక్కడం లేదు. అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా, బటన్లు నొక్కినా 2024 ఎన్నికల్లో జగన్‌రెడ్డికి 11 సీట్లు మాత్రమే వచ్చాయి. తెలంగాణలో కేసీఆర్‌ను గానీ, ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డిని గానీ సంక్షేమ పథకాలు కాపాడలేదు. ఈ వాస్తవాన్ని విస్మరించిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024లో 'సూపర్ సిక్స్' పేరిట సరికొత్త హామీలు ఇచ్చారు. వృద్ధాప్య పెన్షన్ల మొత్తాన్ని ఏకంగా నాలుగు వేలకు పెంచారు. వాటిని పంచడానికి హెలికాప్టర్లు వేసుకుని ఊరేగుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తోందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది.

# అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

**విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో పలుచోట్ల అంధకారం**

**వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి**



**వాషింగ్టన్,జనవరి5(నినాదం):** వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రజలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. 'సాధారణంగా చీకటిగా ఉండే ప్రాంతంలోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించాం' అని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య సిలియా ఎ÷-లోరేస్‌ను అగ్ర రాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలుముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500–600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. బొడేగాలతో పాటు అక్కడ అమ్మే కేన్డ్ ఫుడ్స్ వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ఛార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ లేక అంధకారం అలుముకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా దళాలు కారకాస్ ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేయడంతో రాజధాని నుంచి 100 కి.మీ వరకు ఎలాంటి విమానాల ప్రయాణ సౌకర్యం లేకుండా పోయిందని భారత సంతతికి చెందిన సునీల్ మల్హోత్రా అనే వ్యాపారి తెలిపారు. ప్రజలు ఆహారం కోసం అల్లాడుతున్నారని, షాపుల వద్ద పెద్దపెద్ద క్యూలు ఏర్పడ్డాయని, పౌరుల్లో భయం, అనిశ్చితి, ఆందోళన నెలకొందని చెప్పారు. పూర్తి ట్యాంకు వద్ద అధిక నష్టం వాటిల్లిందన్నారు. కాగా, విద్యుత్ స్తంభాల నుంచి అక్రమంగా వైర్లను లాగి కొందరు ఫోన్లకు చార్జింగ్ చేసే వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులపై స్థానిక సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు ఎలాంటి ప్రకటనలు, సూచనలు చేయలేదు. అధికారులు కూడా పూర్తి అనిశ్చితి పరిస్థితిలో ఉన్నారు. అయితే అక్కడక్కడ పోలీసులు పరిస్థితులను నియంత్రించే ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు బయటకు రావడానికే భయపడుతున్నారని మల్హోత్రా తెలిపారు.

# పెరూ షామన్ల జ్యోతిష్యం నిజమయ్యిందా

**వెనెజువెలా దాడి గురించి**

**ముందే చెప్పిన షామన్లు**

**ఇప్పుడు సర్వత్రా ఇదే అంశంపై చర్చ**




**పెరూ,జనవరి5(నినాదం):** వెనెజువెలాపై అమెరికా మెరుపు దాడులు, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోని అదుపులోకి తీసుకున్న అంశం ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. రాత్రికి రాత్రే జరిగిన ఈ పరిణామంతో యావత్ ప్రపంచం షాక్ అయ్యింది. అయితే, ఈ ఆపరేషన్ గురించి ముందుగానే చెప్పారు పెరూలోని షామన్లు. అవును, ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసిన ఈ అంశాన్ని ఘటనకు కొన్ని రోజుల ముందే చెప్పారు. కానీ, ప్రపంచమే పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు అది నిజమవడంతో షామన్ల ప్రిడిక్షన్‌పై పెద్ద చర్చ నడుస్తోంది. డిసెంబర్ 29వ తేదీన షామన్ల బృందం పెరూ రాజధాని లిమాలోని సముద్రం ఒడ్డున ఒక వార్షిక ధార్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు రాబోయే సంవత్సరానికి సంబంధించి జోస్యం (ప్రిడిక్షన్) చెబుతారు. సాంప్రదాయ ఆండియన్ పోంచోలు, శిరస్త్రాణాలు ధరించి.. అంతర్జాతీయ సంబంధాల గమనం, కొనసాగుతున్న సంఘర్షణలు, ప్రపంచ దేశాల నాయకుల విధిని అంచనా వేస్తుంటారు. ఈ క్రమంలోనే.. వెనెజువెలా నాయకుడు మదురో భవిష్యత్‌ను కూడా షామన్లు చెప్పారు. మదురోను పదవి నుంచి తొలగిస్తారని.. ఆయనను తొలగించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మదురోను పదవి నుంచి తొలగిస్తాడనీ ముందే గ్రహించాము. ఆయనను వెళ్లిపోవాలని.. పదవీ విరమణ చేయాలని కోరాము. వచ్చే ఏడాది ఇది జరుగుతుందని ముందే ఊహించాము.' అని షామన్ అణా మారియా సిమియన్ తెలిపారు. అయితే, వారి అంచనా పాక్షికంగానే నిజమైంది. వాస్తవానికి వారు మదురో పతనాన్ని మాత్రమే ఊహించారట. ట్రంప్ ఆయన్ను పదవి నుంచి తొలగించినప్పటికీ.. మదురో వారికి చిక్కకుండా పారిపోతాడని భావించారట. కానీ, మదురోను యూఎస్ భద్రతా బలగాలు బందీగా తీసుకున్నాయి. 'నికోలస్ మదురో పతనాన్ని మేము చూస్తాము. వెనెజువెలా నుంచి ఆయన పారిపోతారు. అమెరికాకు పట్టుబడరు.' అని షామన్ జువాన్ డి డియోస్ గార్సియా డిసెంబర్ 29న ప్రకటించారు. కానీ.. మదురోను, ఆయన భార్యను యూఎస్ భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. శనివారం నాడు వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని సైనిక స్థావరంపై దాడి చేసిన అమెరికన్ భద్రతా బలగాలు.. అక్కడ ఉన్న మదురో ఆయన భార్య సిలియా ఎ÷-లోర్స్‌ని అదుపులోకి తీసుకున్నారు. ఈ దంపతులిద్దరిపై నార్కో టెర్రరిజం కుట్రలో పాల్గొన్నారనే అభియోగాలు మోపింది ట్రంప్ ప్రభుత్వం. అయితే, యూఎస్ చర్య యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాం÷-రతికి గురి చేసింది. ఈ చర్యను పలు దేశాలు సమర్థిస్తుండగా.. మరికొన్ని దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. సామ్రాజ్యవాద చర్యగా అభివర్ణిస్తున్నాయి. యూఎస్–వెనెజువెలా ఇష్యూనే కాదు.. ఉక్రెయిన్–రష్యా వార్ గురించి కూడా షామన్లు ప్రిడిక్షన్ చెప్పారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం కూడా ముగిసిపోతుందన్నారు. ఇరు దేశాలు శాంతి జెండాను ఎగురవేస్తాయని షామన్ గార్సియా చెప్పారు. షామన్లు ప్రిడిక్షన్ ప్రతి ఏటా డిసెంబర్ చివరిలో నిర్వహిస్తారు. షామన్లు చెప్పే వార్షిక ప్రిడిక్షన్స్‌లో కొన్ని నిజమవడం, మరికొన్ని కాకుండా ఉన్నాయి. వాస్తవానికి 2023లోనే ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగిసిపోతుందని షామన్లు అంచనా వేశారు. కానీ, అది జరగలేదు. మానవ హక్కుల ఉల్లంఘనకు జైలు శిక్షణ అనుభవించిన పెరివియన్ మాజీ అధ్యక్షుడు ఆల్బర్టో ఫుజిమోరి 12 నెలల్లోపు చనిపోతారని షామన్లు అంచనా వేశారు. వారి అంచనా నిజమైంది. ఫుజిమోరి సెప్టెంబర్ 2024లో 86 సంవత్సరాల వయసులో చనిపోయారు. ఇవేకాదు.. భూకంపాలు, వాతావరణ దృగ్విషయాలు వంటి ప్రకృతి వైపరిత్యాలను కూడా షామన్లు ఊహించి చెబుతుంటారు. మొత్తానికి వెనెజువెలా అధ్యక్షుడి విషయంలో వారు చెప్పింది నిజమవడంతో.. షామన్ల ప్రిడిక్షన్‌పై చర్చ మొదలైంది.

# మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

**మరిన్ని టారిఫ్‌లు**

**విధిస్తానంటూ హెచ్చరికలు**



**వాషింగ్టన్, జనవరి 5 (నినాదం):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. రష్యాతో భారత్ స్నేహంగా ఉండటాన్ని.. మరీ ముఖ్యంగా చమురు దిగుమతి చేసుకోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలాగైనా రష్యా నుంచి భారత్‌ను దూరం చేయాలని భావిస్తున్నారు. అధిక సుంకాలు విధిస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే భారత్‌నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న చాలా వస్తువులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. భారత వ్యాపారాన్ని దెబ్బ తీసేలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఆయన ఫైర్ అయ్యారు. మేరకు వైట్ హౌస్.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఆడియోను సోమవారం మీడియాకు విడుదల చేసింది. ఆ ఆడియోలో ఏముందంటే..' అమెరికాతో భారత్ వాణిజ్య లావాదేవీలు కొనసాగిస్తోంది. భారత్ వాణిజ్య లావాదేవీలపై త్వరలో సుంకాలు పెంచు తా. భారత్ నన్ను సంతోషపెట్టాలని కోరుకుం టోంది. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ప్రధాని మోదీకి తెలుసు. నన్ను సంతోషపెట్టడం భారత్‌కు చాలా ముఖ్యం' అని చెప్పుకొచ్చారు. కాగా, గతంలో భారత్‌పై అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించింది. ఇందులో 25 శాతం టారిఫ్‌లు కేవలం రష్యాతో ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న కారణంగా విధించింది. డొనాల్డ్ ట్రంప్ చెబుతున్న దాని ప్రకారం అమెరికా అత్యధిక టారిఫ్‌లు వేసిన దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటున్న నేపథ్యంలో బైలెటెరల్ ట్రేడ్ అగ్రిమెంట్స్ (బీటీఏ) చేసుకోవాలని ఇండియా చూస్తోంది. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది. భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. భారత్‌పై టారిఫ్‌లను మరింత పెంచనున్నట్లు తెలిపారు. ఎలోరిడా నుండి వాషింగ్టన్ డిసికి వెళ్లే మార్గంలో ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోడీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం ముఖ్యం. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే.. మేము మరిన్ని టారిఫ్‌లను విధిస్తాం' అని పేర్కొన్నారు. ట్రంప్ భారత్‌పై విధించిన టారిఫ్‌ల కారణంగానే భారత్ ఇప్పుడు రష్యన్ చమురు కొనుగోళ్లను గణనీయంగా తగ్గించిందని అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ట్రంప్‌తో పాటు లిండ్సే గ్రాహం కూడా ఉన్నారు. రష్యన్ చమురు కొనుగోలు చేసే దేశాల దిగుమతులపై 500శాతం టారిఫ్‌లు విధించే టారిఫ్ బిల్లు గురించి గ్రాహం వెల్లడించారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలంటే, రష్యా భాగస్వామ్యులపై ఒత్తిడి తీసుకురావాలని గ్రాహం పేర్కొన్నారు. ఆంక్షలు రష్యాను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. రష్యా చమురును కొనుగోలు చేసినందుకే భారత్‌పై అమెరికా 25శాతం సుంకం విధించిందని అన్నారు.

# చెప్పినట్లు చేయకపోతే మదురోకు పట్టిన గతే పడుతుంది



**వాషింగ్టన్,జనవరి5(నినాదం):** వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. అగ్రరాజ్యం మాట వినకుంటే ఆమె భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఓ మీడియా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించడంతో ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆమె నియామకంపై ట్రంప్ స్పందిస్తూ.. వెనెజువెలాలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అమెరికా చేయాలనుకుంటున్న పనులను చేసేందుకు డెల్సీ సుముఖంగా ఉందన్నారు. అయితే, తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె అమెరికా చర్యలను విమర్శించారు. మదురోను నిర్బంధించడం సరికాదని, ఆయనను వెంటనే వదిలేయాలని డిమాండ్ చేశారు. డెల్సీ స్పందనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దీన్ని మేం సహించబోం. ఆమె సరైన నిర్ణయాలు తీసుకోకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుంది. వెనెజువెలాపై మా నియంత్రణకు ఆమె అంగీకరించాల్సిందే. అప్పుడే ఆ దేశాన్ని మేం పునర్ నిర్మించగలం. మేం కోరుకున్నది ఆమె చేస్తే.. వెనెజువెలాలో మా బలగాలను మోహరించబోం అని ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు వెనెజువెలాతో కలిసి పని చేసేందుకు అమెరికా ప్రభుత్వానికి డెల్సీ ఆహ్వానం పంపించారు. 'శాంతిస్థాపనకు మేం కట్టుబడి ఉన్నాం. వెలుపలి నుంచి ఎలాంటి ముప్పు లేకుండా అంతర్జాతీయ సహకారంతో గౌరవప్రదంగా జీవించాలనీ మా దేశం కోరుకుంటోంది. ప్రతి దేశంలో శాంతి యుత పరిస్థితులు ఉన్నప్పుడే ప్రపంచశాంతి నెలకొంటుందని మేం విశ్వసిస్తున్నాం. అమెరికాతో పాటు అన్ని దేశాలతో మర్యాదపూర్వక, సమతుల్య సంబంధాలు నెలకొల్పడానికి మేం ప్రాధాన్యమిస్తాం. మా దేశ పురోగతి కోసం మాతో కలిసి పని చేసేందుకు అమెరికాను ఆహ్వానిస్తున్నాం' అని ఆమె తన సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు.

# కూచిపూడి యక్షగానాల సృష్టికర్త చింతా వెంకటరామయ్య



.కూచిపూడి నృత్యం గురించి తెలియని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఇది ఒక భారతీయ నాట్యం. కూచిపూడి భారతదేశంలో ఉన్న శాస్త్రీయ నృత్య రూపం, ఇది నాట్య శాస్త్రాన్ని 100% వరకు అనుసరిస్తుంది. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన నాట్య రూపం. ఇది కృష్ణా జిల్లాకు చెందిన కూచిపూడి (మొవ్వ మండలం) గ్రామంలో పురుడు పోసుకుంది. కూచిపూడి గ్రామం విజయవాడ నుండి 32 మైళ్ళ దూరంలో ఉంది. శాతవాహన రాజన్యులు కూచిపూడి కళారాధకులుగా ప్రసిద్ధి గాంచారు. వైష్ణవారాధనకే అంకితమైన ఈ రూపాన్ని భాగవత మేళ నాటకం అనేవారు. చాలాకాలం వరకు, కూచిపూడి నృత్యం దేవాలయాలలో ప్రదర్శింప బడేది. సాంప్రదాయం ప్రకారం, పూర్వం బ్రాహ్మణ కులానికి చెందిన మగవారే కూచిపూడి నృత్యాన్ని చేసేవారు. అందుకే వీరిని కూచిపూడి భాగవతులు అంటారు. 15 వ శతాబ్దంలో సిద్ధేంద్ర యోగి, కూచిపూడి నాట్యంలో ఆడవారు నాట్యం చేయడానికి అనుగుణంగా, కొన్ని మార్పులు చేసి, దానిని పరిపుష్టం గావించాడు. బ్రాహ్మణులు కూచిపూడిలో స్థిరపడి ఈ నాట్యాన్ని అభ్యసించటంతో ఆ ఊరి పేరే ఈ నాట్యానికి సిద్ధించింది. కూచిపూడి నాట్యానికి యక్షగాన సొబగులు అద్దిన ప్రతిభాశాలి, నాట్యాచార్యులు, నాట్య గురువు, కూచిపూడి నాట్యత్రయంలో ఒకరు చింతా వెంకట్రామయ్య. పురాణాల ఆధారంగా గ్రహించిన కథకు, సంగీతం, నృత్యం, నటనల మేలు కలయిక వల్ల రూపొందించ బడి, అభివృద్ధి పరచబడిన వినూత్న ప్రక్రియ కూచిపూడి యక్షగాన కళా రూపం. సదరు కళా రూప సృష్టికర్త వెంకట్రామయ్య. ఈ కూచిపూడి నాట్య కళా రూపానికి ప్రాచుర్యం కల్పించడం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ముగ్గురిలో ఆయన ఒకరు కాగా, మిగతా ఇద్దరు వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, వేంపతి వెంకటనారాయణ శాస్త్రి. వెంకట్రామయ్య ఎనిమిది సంవత్సరాల వయస్సులో సత్యభామ, గొల్లభామ, యెరుకల సాని, నారద, హరిశ్చంద్ర తదితర స్త్రీ, పురుష పాత్రలను పోషించారు ; తరువాత సంవత్సరాల్లో, ఆయన కూచిపూడి నృత్య నాటకాలకు సూత్రధారుని (ప్రధాన కథకుడు) పాత్రను పోషించారు. సూత్రధారుడు అనగా నాట్యము నడిపించే వ్యక్తి. ఆయన వెంకటరామా నాట్య మండలిని కూచిపూడిలో 145 సంవత్సరాల క్రితం స్థాపించి, అవిచ్ఛిన్నంగా నిర్వహించి, ఆ సంస్థ ద్వారా అనేక మంది ఉత్తమ నట శ్రేష్ఠులను సృష్టించి, ఈ నాటి కూచిపూడి నాట్య కళకు భవ్య యశస్సును సమ కూర్చి పెట్టిన ప్రముఖ నాట్యాచారుడు. ప్రయాణ సౌకర్యాలు అంతగా లేని కాలంలో ఎడ్ల బండ్లపై ఆంధ్రావని అంతటా తిరిగి ప్రదర్శనలు ఇవ్వడం సామాన్యమైన విషయం ఏమీ కాదు. దీన్ని బట్టి వెంకట్రామయ్య కూచిపూడి నాట్య, నాటక కళా ప్రచారానికి చేసిన కృషి స్పష్టం అవుతున్నది. గోల్కొండ నవాబులలో చివరివాడు, కళలు మరియు అక్షరాల యొక్క అన్నీ తెలిసిన వ్యక్తి అబ్దుల్ హసన్ తనీషా, గ్రామం గుండా వెళుతున్నప్పుడు వారు ప్రదర్శనను చూశారు. వారి అద్భుతమైన నటనకు ప్రతిఫలంగా, అతను కుచిపుడి అనే ఈ గ్రామాన్ని వారికి బహుకరించారు. యక్షగాన పితామహుడిగా, కూచిపూడి నాట్య మహా మహోపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్న చింతా వెంకట రామయ్య... తమ అగ్రజుడు చింతా రత్తయ్య, ఏలేశ్వరపు నారాయణప్పల సాన్నిధ్యంలో నాట్య శిక్షణలో ఆరితేరారు. భక్త ప్రహ్లాద, ఉషా పరిణయం, హరిశ్చంద్ర, శశిరేఖా పరిణయం వంటి నాటకాలలో స్వయం ప్రతిభ సంతరించుకుని, భారతదేశ మంతటా వాటిని సుప్రసిద్ధం చేశారు. నాట్య శాస్త్ర ప్రకాండులైన వేదాంతం చలపతి, ఆది నారాయణ, భరత కళా ప్రపూర్ణ వేదాంతం రాఘవయ్య, వెంపటి సత్యనారాయణ శర్మ (పెద్ద సత్యం), పసుమర్తి కృష్ణమూర్తి, వేదాంతం పార్వతీశం, భాగవతుల రామకోటయ్య, పసుమర్తి వేణుగోపాల శర్మ, వేము పూర్ణచంద్రరావు, ఆయన కుమారులూ, భరత నాట్య కళాప్రపూర్ణ చింతా కృష్ణమూర్తి ఆయన శిష్యులే కావడం విశేషం. చింతా వెంకటరామయ్య 1860 వ సంవత్సరంలో జన్మించారు. తండ్రి శివరామయ్య, తల్లి అరుంధతమ్మ. చిరు ప్రాయంలోనే పాటలో, ఆటలో, హాస్యంలో అనుభవం సంపాదించి, సత్యభామ వేషపు హావ భావాలను, దరువుల్ని, పాటను మమేకం చేస్తూ, ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో శ్రమించారు. వెంకట రామయ్య ప్రతిభా పాటవాలను గమనించి, ఏలేశ్వరపు నారాయణప్ప, వారి బృందంలో చేర్చు కున్నారు. 12 వ సంవత్సరం లోనే అన్నగారైన వెంకటరత్నం వద్ద నాట్య శిక్షణను ప్రారంభించి 16 సంవత్సరాలకే విశేష నాట్యశాస్త్ర అనుభవాన్ని సంపాదించారు. ఆయన భాగవత మేళాన్ని 1875 నుండి దాదాపు 1936 వరకూ నిర్వహించారు. ఈనాటికీ కొనసాగుతున్న వెంకటరామా నాట్యమండలి 1875 లో వెంకట రామయ్య ప్రారంభించి, నిర్వహించిందే. కొంతకాలం భాగవతమనే పేరుమీద, భామా కలాపాన్ని ప్రదర్శించారు. ప్రజాభిరుచుల్ని అర్థం చేసుకుని, అనుసరించి యక్షగానాలను ప్రవేశపెట్టి, భక్త ప్రహ్లాద, ఉషాపరిణయం, గయోపాఖ్యానము, రుక్మాంగద, హరిశ్చంద్ర, శశిరేఖా పరిణయం మొదలైన నాటకాలను ప్రదర్శించి ప్రజాదరణను, మన్ననలను పొందారు. వెంకటరామయ్య శిక్షణ ఇవ్వడంలో పూర్తిగా నిమగ్నం అయ్యేవారు. నిరంతరం ప్రదర్శన గురించే ఆలోచిస్తూ, ఆయనకు ఏ సమయంలో, ఏ అడుగు, ఏ భావం, ఏ రీతి, ఏ భంగిమ స్ఫురణకు వస్తే దానిని అప్పుడే అక్కడే శిష్యులకు నేర్పే వారు. ప్రయాణ సౌకర్యాలు లేని ఆనాడు ఆంధ్రదేశపు నాలుగు చెరగులా ఎడ్ల బండ్లలో ప్రయాణం చేసి ప్రదర్శనలిచ్చి, ఉన్నతాధికారుల వద్దా, సంస్థానాధీశ్వరుల వద్దా పారితోషికాలు పొందారు. వేదాంతం రాఘవయ్య పాత్ర నిర్వహణలో సర్వసమర్థునిగా తయారు చేసి 1934 లో మద్రాసులో గూడవల్లి రామబ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఆంధ్ర నాటక కళా పరిషత్తులో, తాను సూత్రధారునిగా ప్రదర్శన ఇప్పించి, 'సెహభాష్ ' అనిపించి, వేదాంతం రాఘవయ్య ఉన్నత స్థానానికి చేరుకునే క్రమానికి పునాదులు వేశారు. వెంకట్రామయ్య శిష్యులలో పసుమర్తి వేణుగోపాలకృష్ణ శర్మ చివరి వారు. వేదాంతం రాఘవయ్య, వెంపటి పెదసత్యం, పసుమర్తి కృష్ణమూర్తి ఆయన వద్ద శిక్షణ పొందిన వారే. ఇంతటి ప్రతిభావంతుడైన వెంకట్రామయ్య 90 సంవత్సరాలు ధ్రువతారగా వెలుగొంది 1949 జనవరి 6 న కీర్తిశేషులైనారు.

**–రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్**

# అంధుల జ్ఞాన ప్రదాత లూయిస్ బ్రెయిలీ



**(జనవరి 6 లూయిస్ బ్రెయిలీ వర్ధంతి) :** ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి అయిన లూయిస్ బ్రెయిలీ ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలో నున్న మారుమూలలోఉన్న రానక్రూవె గ్రామంలో మౌనిక్, సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడిగా జనవరి 4, 1809లో జన్మించారు. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించే వారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారు చేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. ఇంతలో ఓ పదునైన కత్తి ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్‌లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందిచ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్‌ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి లోనయ్యేవారు. ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీన్ హావే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించిన పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే సందేశాలనుఇచ్చే పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొన సాగించాడు. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్జీబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించే వారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839 లో సున్నితమైన సులభ తరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విద్వాంసుడు. ఇతను 1834 - 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీన్ హావే చనిపోయిన అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయస్ ను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు. లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించ బడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా బెయిలీ లిపిని రూపొందించిన ఘనుడు బెయిలీ. చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయిస్ గారిని ట్యుబరిక్యులోస్ వ్యాధి పట్టిపీడించడంతో 1852 జనవరి 6న తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ, ఆయన కనుగొన్న లిపి అంధుల జీవితాలలో వెలుగులు నింపుతూనే ఉంది. అంధువులను గౌరవిద్దాం వారిని ఆదరిద్దాం వారితో స్నేహం గా ఉందాం

**–కామిడి సతీష్ రెడ్డి**
**భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

## రోజూ బార్లీ నీటిని తాగితే...

# ఆరోగ్యానికి ఎంతో మేలు...



పూర్వకాలంలో బియ్యానికి ప్రత్యామ్నాయంగా వాడే ధాన్యాల్లో బార్లీ కూడా ఒకటి. మన పూర్వీకులు దీనిని కూడా ఆహారంగా తీసుకునే వారు. బార్లీతో వివిధ రకాల వంటలను వండి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. దీనిలో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉన్నాయి. అయితే కేవలం బార్లీతో చేసిన వంటకాలే కాకుండా బార్లీ నీటిని తీసుకోవడం వల్ల కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజ నాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా గ్రీక్, బ్రిటన్ వంటి దేశాల్లో కైకియాన్ అనే పానీయాన్ని బార్లీ నీటితోనే తయారు చేస్తారు. బ్రిటన్ లో ఎక్కువగా వేడిగా ఉండే బార్లీ నీటిని టీ లాగా తాగుతారు. అంతేకాకుండా బార్లీ నీటిలో నారింజ, నిమ్మరసం వంటివి కలిపి తీసుకుంటూ ఉంటారు. అలాగే బార్లీ నీటిని తాగడం వల్ల మూత్రాశయ ఇన్ఫెక్షన్ వంటివి కూడా తగ్గుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

**ఇన్ఫెక్షన్లకు చెక్..**

బార్లీ నీటిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్, ముఖ్యమైన ఖనిజ లవణాలు ఎన్నో ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, మధుమేహం వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. బార్లీ నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. బార్లీ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. శరీరం నుండి వ్యర్థాలు బయటకు తొలగిపోతాయి. ఈ నీటిని తాగడం వల్ల శరీరం అంతర్గతంగా శుభ్రపడుతుంది. బార్లీ నీరు మూత్రవిసర్జనకారిగా పని చేస్తాయి. ఈ నీటిని తీసుకోవడం వల్ల మూత్రనాళాల ఇన్ఫెక్షన్ లు రాకుండా ఉంటాయి. అలాగే మూత్రనాళాల ఇన్ఫెక్షన్లతో బాధపడే వారికి ఈ నీరు సహజ నివారిణిగా కూడా పని చేస్తాయి. పిల్లలు, పెద్దలు రోజూ బార్లీ నీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా ఉంటాయి. చక్కటి జీర్ణవ్యవస్థకు కూడా బార్లీ నీరు దోహదపడతాయి.



**మలబద్ధకం తగ్గేందుకు..**

ఈ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. వాంతులు, విరేచనాలతో బాధపడే వారు ఈ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఈ నీటిని తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. బార్లీ నీరు కడుపును నిండుగా ఉంచుతాయి. దీంతో అతిగా తినడం, తరచుగా తినడం వంటివి జరగకుండా ఉంటాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అంతేకాకుండా బార్లీ నీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరాయిడ్స్ కూడా అదుపులో ఉంటాయి. కనుక గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇలా అనేక రకాలుగా బార్లీ నీరు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి.



**ఇలా తయారు చేయాలి..**

ఇక ఈ నీటిని తయారు చేసుకోవడం కూడా చాలా సులభం. దీనిలో రుచి కోసం తేనె, నిమ్మరసం లేదా ఇతర పండ్ల రసాలను కూడా కలుపుకోవచ్చు. ఈ నీటిని తయారు చేసుకోవడానికి పొట్టు తీసిన బార్లీ లేదా పెర్ల్ బార్లీని ఉపయోగించుకోవచ్చు. ముందుగా ఒక గిన్నెలో పావు కప్పు బార్లీని తీసుకోవాలి. తరువాత 4 కప్పుల నీరు పోసి మధ్య మధ్యలో కలుపుతూ అరగంట పాటు మధ్యస్థ మంటపై ఉడికించాలి. తరువాత ఈ నీటిని వడకట్టి అందులో రుచి కోసం నిమ్మరసం లేదా తేనె కలిపి గోరు వెచ్చగా తీసుకోవాలి. అలాగే రుచి కోసం అల్లం, నారింజ రసం, దాల్చిన చెక్క పొడి, జీలకర్ర పొడి వంటి వాటిని కూడా కలిపి తీసుకోవచ్చు. అలాగే నీటిని తయారు చేయగా మిగిలిన గింజలను సలాడ్స్, తృణధాన్యాలు వంటి వాటితో కలిపి తీసుకోవచ్చు. ఈ విధంగా బార్లీ నీరు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## అన్నాన్ని ఇలా తింటే...

# బరువు పెరగరు...



బియ్యం మన ఆహారంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఎన్నో ఏళ్లుగా మనం బియ్యాన్ని ఆహారంగా తీసుకుంటున్నాం. ప్రపంచ జనాభాలో 3/4 వంతు మంది బియ్యాన్ని ప్రధాన ఆహారంగా తీసుకుంటున్నారు. బియ్యాన్ని వండడం సులభంగా ఉండడంతో పాటు బియ్యంతో వండిన అన్నం సులభంగా జీర్ణమవుతుంది. పిల్లల నుండి పెద్దల వరకు దీనిని సులభంగా జీర్ణించుకోగలుగుతారు. అలాగే అన్నంతో ఏ కూర కలిపి తీసుకున్నా కూడా చాలా రుచిగా ఉంటుంది. ఇతర ఆహారాలు లేని పూర్వకాలంలో అన్నాన్నే ఎక్కువగా తీసుకునే వారు. అయినప్పటికీ వారు చాలా ఆరోగ్యంగా ఉండేవారు. కానీ ప్రస్తుత కాలంలో బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడానికి చాలా మంది సంకోచిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి పూట అన్నం తినడం వల్ల శరీర బరువు పెరుగుతుందని చాలా మంది నమ్ముతున్నారు. సాయంత్రం సమయంలో జీవక్రియ మందగించి తిన్న ఆహారం కొవ్వుగా మారుతుందని చాలా మంది భావిస్తున్నారు. కానీ ఇది అపోహ మాత్రమేనని వైద్యులు చెబుతున్నారు.

**శరీర బరువు ఇలా పెరుగుతారు..**


రాత్రి పూట అన్నం తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుందని చెప్పడానికి ఎటువంటి శాస్త్రీయ అధ్యయనాలు లేవని వారు తెలియజేస్తున్నారు. అన్నం తీసుకునే సమయం, దాని పరిమాణం అలాగే రోజంతా మనం తీసుకునే క్యాలరీల పైనే మన శరీర బరువు ఆధారపడి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. మనం తీసుకునే క్యాలరీల కంటే మనం ఖర్చు చేసే క్యాలరీలు తక్కువగా ఉన్నప్పుడు శరీర బరువు పెరుగుతుంది. అలాగే మన శరీరం రాత్రి పూట కూడా పని చేయడం ఆగదు. రాత్రి నిద్రించే సమయంలో శరీరం నెమ్మదిస్తుంది. శ్వాస తీసుకోవడం, రక్తప్రసరణ, కండరాల మరమ్మత్తు వంటి ముఖ్యమైన పనుల కోసం క్యాలరీలను బర్న్ చేస్తూనే ఉంటుంది. నిద్రించే సమయంలో అనగా మనం రాత్రి విశ్రాంతి తీసుకునే సమయంలో మన శరీరంలో జీవక్రియ చురుకుగా ఉంటుందని అమెరికా జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ జరిపిన పరిశోధనలల్లో వెల్లడైంది. రాత్రి మనం నిద్రించిన తరువాత కూడా మన శరీరం శక్తిని వినియోగించుకుంటుందని వెల్లడైంది.

**అన్నంలో ఉండే పిండి పదార్థాలు కారణం..**

కనుక రాత్రిపూట తీసుకునే అన్నం శరీర బరువు పెరగడానికి కారణం కానే కాదని మనం రోజంతా తీసుకునే క్యాలరీలే శరీర బరువు పెరగడానికి ముఖ్య కారణమని వారు చెబుతున్నారు. అన్నంలో ఉండే కార్బోహైడ్రేట్స్ బరువు పెరగడానికి కారణమే అయినప్పటికీ అన్నాన్ని ఎక్కువ మొత్తంలో తీసుకున్నప్పుడే శరీర బరువు పెరుగుతుంది. అన్నంలో ఉండే కార్బోహైడ్రేట్స్ శరీరానికి శక్తిని అందిస్తాయి. తగినంత శారీరక శ్రమ లేకపోవడం వల్ల అధిక బరువు అనే సమస్య తలెత్తుతుంది. అధిక క్యాలరీలు కలిగిన ఆహారంతో అన్నాన్ని కలిపి తీసుకోవడం వల్ల శరీర బరువు మరీ ఎక్కువగా పెరుగుతుంది. కనుక అన్నాన్ని తక్కువ పరిమాణంలో తీసుకుంటేనే కడుపు నిండడానికి ప్రోటీన్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. అలాగే రాత్రి పూట పాలిష్ చేసిన బియ్యానికి బదులు రెడ్ రైస్, బ్రౌన్ రైస్ వంటి వాటిని తక్కువ క్యాలరీలు కలిగిన ఆహారంతో కలిపి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర బరువు పెరగకుండా ఉంటుంది.

**రాత్రి పూట ఇలా తినాలి..**

ఇక గ్లైసెమిక్ ఇండెక్స్, బ్లడ్ షుగర్ మన ఆకలిని, కొవ్వు నిల్వలను బాగా ప్రభావితం చేస్తాయి. పాలిష్ చేసిన బియ్యాన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కనుక తెల్ల బియ్యానికి బదులు బ్రౌన్ రైస్ వంటి వాటిని పప్పు దినుసులు, ప్రోటీన్ ఉండే ఆహారాలతో కలిపి తీసుకోవాలి. అంతేకాకుండా అన్నంతో ఫ్రైడ్ రైస్, కొవ్వులు, చక్కెరలు కలిపి తీసుకుంటూ ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల శరీర బరువు పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. కనుక ఇంటి భోజనాన్ని తీసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక చెప్పాలంటే కార్బోహైడ్రేట్స్ రాత్రి నిద్రను మెరుగుపరుస్తాయని వైద్యులు చెబుతున్నారు. కార్బోహైడ్రేట్స్ సెరోటోనిన్ ఉత్పత్తిని పెంచుతాయి. ఇది మంచి నిద్రకు దారి తీస్తుంది. రాత్రి బాగా నిద్రించిన వ్యక్తులు మరుసటి రోజు ఆకలిని బాగా నియంత్రించుకుంటారు. కనుక సరైన పరిమాణంలో, సరైన ఆహారాలతో అన్నాన్ని కలిపి తీసుకోవడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. ఇది మొత్తం శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కనుక రాత్రిపూట అన్నాన్ని తీసుకున్నప్పటికీ తగిన మొత్తంలో సరైన ఆహారాలతో తీసుకోవడం మంచిదని తద్వారా శరీర బరువు కూడా పెరగకుండా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.



## మార్కెట్

### వెనెజువెలా పరిణామాలు..
## బంగారం ధరలకు రెక్కలు




వెనెజువెలా పరిణామాలతోపాటు అంతర్జాతీయంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు బంగారం ధరలకు రెక్కలు తొడిగాయి. అమెరికా బలగాలు వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అదుపులోకి తీసుకోవడంతో సోమవారం బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా పైకి ఎగిశాయి. బంగారానికి పెరిగిన 'సేఫ్ హెవెన్ డిమాండ్' బులియన్ మార్కెట్‌లో జోష్ నింపింది. ఇన్వెస్టర్‌లు సురక్షితమైనదిగా భావించి బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు. సోమవారం మధ్యాహ్నం 1:30 గంటల సమ యంలో మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ లో ఫిబ్రవరి నెల గోల్డ్ ఫ్యూచర్స్ 1.47 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,37,750 వద్ద ట్రేడ్ అయింది. ఇక మార్చి నెల వెండి ఫ్యూచర్స్ ఏకంగా 2.92 శాతం లాభపడి కిలోకు రూ.2,43,223కి చేరింది. అయితే 2025 డిసెంబర్ నాటి రికార్డు గరిష్ఠ స్థాయిల కంటే ఈ ధరలు ఇంకా తక్కువగానే ఉన్నాయి. వెనెజువెలా పరిణామాలకుతోడు, రష్యా–ఉక్రెయిన్ శాంతి చర్చల్లో నెలకొన్న అనిశ్చితి, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు కూడా పసిడి ధరల పెరుగుదలకు దోహదపడ్డాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం దేశీయంగా ధరల పెరుగుదలకు మద్దతుగా నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్సుకు 1.5 శాతం పెరిగి 4,395 డాలర్లకు చేరుకుంది. బంగారానికి రూ.1,35,550 వద్ద మద్దతు, రూ.1,38,150 వద్ద నిరోధం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా నుంచి వెలువడనున్న ఉపాధి గణాంకాలు, తయారీ రంగ డేటా వంటి కీలక నివేదికల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూస్తున్నారని, ఈ నివేదికలు ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయంపై ప్రభావం చూపనున్నాయని చెబుతున్నారు. కాగా గత క్యాలెండర్ ఏడాది (2025) లో బంగారం ధర ఏకంగా 66 శాతం పెరగ్గా, వెండి 171 శాతం వృద్ధితో దానిని మించిపోయింది. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు భారీగా కొనుగోళ్లు జరపడం, పారిశ్రామిక కొరత వంటివి ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది.

### ఎయిరిండియా సీఈఓ
# విల్సన్‌కు ఉద్వాసన..?




ఎయిరిండియా ప్రస్తుత సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్‌కు టాటాలు గుడ్‌బై చెప్పనున్నారా? ఆయనపై టాటా గ్రూప్ పెద్దలు అసంతృప్తిగా ఉన్నారా? అంటే అవుననే అంటున్నాయి ఆంగ్ల మీడియా కథనాలు. విల్సన్‌కు త్వరలోనే ఉద్వాసన పలికి.. ఆయన స్థానంలో మరో వ్యక్తిని సీఈఓగా చేయాలని టాటాసన్స్ భావిస్తోందని ఎకనామిక్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఈమేరకు ప్రము ఖ అంతర్జాతీయ విమానయాన సంస్థలకు చెందిన సీనియర్ లీడర్లతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అమెరికా, యూకేకు చెందిన రెండు ప్రముఖ విమానయాన సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లతో కూడా గ్రూప్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మాట్లాడినట్లు సదరు కథనం పేర్కొంది. విమానయాన సంస్థను వృద్ధిలోకి తీసుకురావడంలో ఆశించిన మేర పనితీరు కనిపించకపోవడంపై చంద్రశేఖరన్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే విల్సన్‌ను మార్చాలని భావిస్తోంది. దీంతోపాటు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు సీఈఓగా వ్యవహరిస్తున్న అలోక్ సింగ్‌ను కూడా మార్చాలని చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఎయిరిండియా సీఈఓ విల్సన్ పదవీ కాలం 2027 జూన్‌తో ముగియనుండగా.. అలోక్ సింగ్ పదవీ కాలం కూడా 2027 వరకు ఉంది.

**విల్సన్‌పై అసంతృప్తి దేనికి?**

న్యూజిలాండ్‌కు చెందిన క్యాంప్‌బెల్ విల్సన్ 2022 జులైలో ఎయిరిండియాలో చేరారు. విమానయాన సంస్థను అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం వంటి అంశాలతో ఐదేళ్ల ప్రణాళికను ప్రకటించారు. ఇందులోభాగంగా ఎయిరిండియాలో విస్తారా విలీనం సజావుగా సాగింది. కొన్ని కీలక రూట్లలో ఇండిగోను ఎయిరిండియా అధిగమించింది. అదే సమయంలో సప్లయ్ చైన్ అవరోధాల వల్ల కొత్త విమానాల రాక ఆలస్యం అయ్యింది. దీంతో సేవల్లో నాణ్యత, సమయపాలనలో పెద్దగా మెరుగుదల కనిపించలేదు. దీనికితోడు గతేడాది అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ప్రమాదం తర్వాత సంస్థ ప్రభుత్వ అధికారులు విల్సన్‌ను పక్కనపెట్టి నేరుగా టాటా గ్రూప్ పెద్దలతో మాట్లాడుతున్నారు. ఇదోరకంగా విల్సన్ పక్కన పెట్టడానికి కారణంగా కనిపిస్తోందని 'ఈటీ' పేర్కొంది. నిబంధనలు పాటించకపోవడం, కాలం చెల్లిన లైసెన్స్‌తో విమానం నడపడం వంటి కారణాలతో విల్సన్ సహా పలువురు ఎయిరిండియా ఉన్నతాధికారులకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. కంపెనీ ఆర్థిక పరిస్థితి కూడా పెద్దగా మెరుగవకపోవడం వంటి కారణాలతో పదవీకాలం పూర్తికాకముందే విల్సన్‌ను తప్పించాలని టాటా గ్రూప్ భావిస్తోంది. దీనిపై టాటా గ్రూప్ అధికారికంగా స్పందించలేదు.

# నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు

### ఒత్తిడికి లోనైన ప్రధాన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలతో ముగిశాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత ఒత్తిడికి లోనయ్యాయి. ముఖ్యంగా ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. భారత్‌పై మరోసారి సుంకాలు పెంచుతానని ట్రంప్ హెచ్చరించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రధాన స్టాక్స్ సూచీలపై ఒత్తిడి పెంచాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 85,640.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,762.01) నష్టాల్లో ప్రారంభమైంది. ట్రేడింగ్ మొదట్లో కాసేపు లాభాల్లోకి వచ్చిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 85,315.33 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 322.39 పాయింట్ల నష్టంతో 85,439.62 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,600 వద్ద ముగిసింది. ఇక డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.28గా ఉంది. అదేవిధంగా అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60.76 వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4,435 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌గా.. బీఈఎల్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్ ఉన్నాయి. సెన్సెక్స్ టాప్ లూజర్స్‌గా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ సూచీలు ఉన్నాయి.




### పీఎఫ్ ఖాతా నుంచి ఎల్ఐసీ
## ప్రీమియం కట్టొచ్చని తెలుసా?

జీవితంలో ఆర్థికంగా ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా బీమాను నిర్లక్ష్యం చేయకూడదనేది ఆర్థిక నిపుణులు చెప్పేమాట. మనకు ఎలాంటి ఆపద వచ్చినా కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేది బీమానే. అందుకే సకాలంలో ప్రీమియం చెల్లింపులు చేయడం ముఖ్యం. కొన్నిసార్లు ఆ ప్రీమియం చెల్లించడానికీ ఆర్థిక కష్టాలు ఎదురుకావొచ్చు. అలాంటి సందర్భంలో పీఎఫ్ ఖాతా నుంచి ప్రీమియం చెల్లించే వెసులుబాటు కల్పిస్తోంది ఈపీఎఫ్ఓ. తాత్కాలికంగా ఆర్థిక కష్టాలు ఎదురైనప్పుడు జీవిత బీమా పాలసీ ల్యాప్స్ కాకుండా ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈపీఎఫ్ స్కీమ్ ప్రకారం.. కొత్త పాలసీ కొనుగోలుకు, ప్రీమియం చెల్లింపులకు పీఎఫ్ నిల్వలను ఉపయోగించుకునే అవకాశం ఉంది. యాక్టివ్ పీఎఫ్ అకౌంట్ ఉన్నవారు ఈ ఆప్షన్ వినియోగించుకోవచ్చు. రెండు నెలల వేతనానికి సమానమైన నిల్వలు కలిగి ఉండాలి. ఆ పాలసీ చందాదారుడి పేరుమీదే ఉండాలి. జీవిత భాగస్వామి లేదా పిల్లల పేరు మీద ఉన్న పాలసీ ప్రీమియంలు చెల్లించడానికి వీల్లేదు. వార్షిక ప్రీమియంల చెల్లింపులకు మాత్రమే ఉపయోగపడుతుంది. ఇతర ప్రైవేటు బీమా ప్రీమియంలను చెల్లించే వెసులుబాటు లేదు.

**స్కోరు 750 దాటాలంటే..?**

ఈ ఆప్షన్‌ను వినియోగించాలంటే ఈపీఎఫ్ఓ వెబ్‌సైట్ నుంచి ఫారం– 14ను డౌన్‌లోడ్ చేసుకుని సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ఈపీఎఫ్ఓ వెబ్‌సైట్‌లోకి వెళ్లి యూఏఎన్, పాస్‌వర్డ్‌తో లాగిన్ కావాలి. వెబ్‌సైట్‌లోని కేవైసీ సెక్షన్‌లోకి వెళ్లి అక్కడ ఎల్ఐసీ అనే ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. పాలసీ నంబర్, ఇతర వివరాలను సమర్పించాలి. పాలసీ వివరాలను లింక్ చేశాక.. ప్రీమియం మొత్తం ఆటోమేటిక్‌గా పీఎఫ్ ఖాతా నుంచి డెబిట్ అవుతుంది. ప్రీమియం తేదీ మిస్ అవ్వకుండా పాలసీ చెల్లింపులు చేయడానికి ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ప్రీమియం చెల్లింపులకు బయట రుణం తీసుకోవాల్సిన అవసరాన్ని తప్పిస్తుంది. అదే సమయంలో రిటైర్మెంట్ సేవింగ్స్ కోసం ఉద్దేశించిన పీఎఫ్ నిల్వలు కరిగిపోయే అవకాశం ఉంది. కాబట్టి ఆర్థిక కష్టాలు ఎదురైనప్పుడు మాత్రమే ఈ ఆప్షన్ వినియోగించుకోవడం ప్రయోజనకరమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

## డ్రైనేజి పైపు లైను పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జనవరి 5 ( నినాదం ) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ లోని బీసీ ఏరియా లో మరియు మైనారిటీ బస్తీలో 22 లక్షల రూపాయలతో డ్రైనేజి లైను పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఓల్డ్ మల్లాపూర్ లోని పలు బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు, వాటిని దశల వారిగా పరిష్కరిస్తానని ఓల్డ్ మల్లాపూర్ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక నాయకులు, బస్తి వాసులు, ఎస్వీ శివకుమార్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, కటర్ల భాస్కర్, తండా వాసుగౌడ్, నెలట్ల శ్రీనివాస్ గౌడ్, ఉస్మాన్, అల్లాడి కృష్ణయాదవ్, ఉమ రాణి, పావని, గణేష్, గడ్డం కృష్ణ, రాపోలు శ్రీనివాస్, రాజేష్ గౌడ్, నరహరి గౌడ్, శ్రీశైలం, రఘు, అశు, సాబేర్ అలీ, లక్ష్మణ్, అంజద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు శబరిమల అయ్యప్ప

### -ఘనంగా మహేందర్ గురుస్వామికి సన్మానం



**జవహర్ నగర్, జనవరి 5 (నినాదం):** మహిమాన్వితుడు, శబరిగిరీసుడు, పంపా వాసుడు! పందల రాజకుమారుడు ఎరిమేలి వాసుడు ఆ శబరి అయ్యప్పనని మహానగర పరిధిలోని జవహర్ నగర్ సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్ పేర్కొన్నారు. జవహర్ నగర్ లోని పేరు ప్రఖ్యాతి పొందిన బాలాజీ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహేందర్ గురుస్వామినీ 18వ సారి భక్తులు స్వాములు పుర ప్రముఖుల సారథ్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బూడిద వెంకటేష్ మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్ప భక్తులు అయ్యప్ప ప్రతిరూపాలని వారికి సేవ చేయడం ఆనందదాయకమన్నారు. శబరిగిరీసుని దివ్య ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. బాలాజీ నగర్ లోని అయ్యప్ప స్వామి గుడి మహిమాన్వితమైన టెంపుల్ గా ప్రసిద్ధికి ఎక్కిందని ఆ దివ్య మూర్తిని కరుణాకటాక్షాలతోనే జవహర్ నగర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ప్రతి సంవత్సరము స్వాములకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం దీనికి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహకారం ఉండడం ముదాబావమన్నారు. అనంతరం శబరిమల యాత్రకై పెద్ద సంఖ్యలో స్వాములు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, పవన్, అశోక్, సతీష్ ,ఉపేందర్, నవీన్, హేమంత్, సురేష్, నారాయణ, ప్రణీత్, పలువురు స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉంది

### -డిప్యూటీ కమిషనర్ శ్రీహరి




**కాప్రా, జనవరి 5 (నినాదం) :** స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా కాప్రా సర్కిల్ లో ట్రాన్స్ఫార్మర్ల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు చెత్తా చెదారం రాళ్లు అన్ని శుభ్రం చేయడం జరిగింది. కుషాయిగూడ మార్కెట్, పద్మారావు నగర్, గాంధీనగర్, నార్త్ కమలానగర్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, డిఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్ రామకృష్ణ, శ్రీనివాస్, ధర్మేందర్, ఎస్ ఎఫ్ ఏ లు మంజుల, కే.లక్ష్మి, అంజలి, వరలక్ష్మి మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### -ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి



**జవహర్ నగర్, జనవరి 5 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి డిమాండ్ చేశారు. కార్మికుల పొట్టగొడుతూ తీసుకువచ్చిన 4 నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి షేక్షావలి తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ ఆధిపత్య ఆర్థిక విధానాలకు రెడ్ కార్పెట్ పరుస్తూ అన్ని రంగాలను సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయని ప్రజాక్షేత్రంలో ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పెరుగుతున్న నిత్యవసరాలను అరికట్టి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ. 26000 అందజేయాలని విధినిర్వహణలో ఉద్యోగులు మరణిస్తే 50 లక్షల ఎక్స్గ్రేషియా, సహజ మరణం చెందితే 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, పెరక సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ సర్కిల్‌లో కార్యాలయంలో సన్మానం



**కీసర, ఘట్కేసర్ సర్కిల్, జనవరి 5, (నినాదం) :** ఘట్కేసర్ సర్కిల్‌లో కార్యాలయంలో సన్మాన కార్యక్రమంకీసర, ఘట్కేసర్ సర్కిల్, జనవరి 5, (నినాదం)కీసర, ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ భాస్కర్ ని, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్ కి ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భాస్కర్ సేవలను వక్తలు ప్రశంసించారు. తన విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన కొత్త బాధ్యతల్లో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని భాస్కర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగిందని తాను ఈ సందర్భంగా తెలియజేశారు.కీసర, ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ భాస్కర్ ని, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్ కి ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భాస్కర్ సేవలను వక్తలు ప్రశంసించారు. తన విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన కొత్త బాధ్యతల్లో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని భాస్కర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగిందని తాను ఈ సందర్భంగా తెలియజేశారు.

# డబుల్ బెడ్ రూమ్స్ వద్ద డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలి



**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం)** నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డంపింగ్ యార్డ్ వెంటనే తరలించాలని సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్ తెలిపారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ తరలించి స్థానికుల ఆరోగ్యా లను కాపాడాలని కోరారు. ఈ డంపింగ్ యార్డ్ కారణంగా డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఈగలు, దోమలు, వీధి కుక్కలు, పందికొక్కులు, ఎలుకలు విపరీతంగా పెరిగి స్థానికు లను ఆనారోగ్యానికి గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన దుర్గంధంతో డబుల్ బెడ్ రూమ్స్ వాసులు అక్కడ నివసించలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. దోమలతో డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ ను ఆనుకొని మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి అయినా ఈ డంపింగ్ యార్డ్ కారణంగానే మహిళా కళాశాల ఏర్పాట్లు జాప్యం అవుతుందనే ఆయన అనుమానం వ్యక్తం చేశారు. స్థానికంగా బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్, తెలుగు యూనివర్సిటీ, మహిళా డిగ్రీ కళాశాల, సాయి నగర్, రాజీవ్ గృహకల్ప పరిసర కాలనీల ప్రజలు డంపింగ్ యార్డ్ తో చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. నిజాంపేట్ సర్కిల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు కల్పించుకొని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. నిజాంపేట్ డంపింగ్ యార్డ్ లో ఎక్కడెక్కడో చెత్త అంతా అక్కడికి తెచ్చి దుర్వాసనతో ప్రజల ప్రాణాలకు గండంగా మారుతున్న పట్టించుకోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, డంపింగ్ యార్డ్ తో ఇబ్బంది పడుతున్న చర్యలు చేపట్టకపోవడం సరికాదన్నారు. కుత్బుల్లాపూర్ నియోజవర్గం స్థానిక ఎమ్మెల్యే నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డ్ తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. గతంలోనే అధికారుల దృష్టికి డంపింగ్ యార్డ్ విషయంలో మాట్లాడిన త్వరలో ఇక్కడ్నుంచి డంపింగ్ యార్డ్ తరలిస్తామన్నట్టు మాట్లాడి ఇప్పటివరకు డంపింగ్ యార్డ్ తరలించకపోవడం అధికారులు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి తరలించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

## అమెరికాలో తెలుగు యువతి హత్య



**అల్వాల్, జనవరి 6 (నినాదం):** అమెరికాలోని మేరీల్యాండ్‌లో ఉన్న కొలంబియాలో నివాసముంటున్న నికిత గోడిశాల(27) అనే యువతి కనిపించడంలేదని, చివరిగా తనను డిసెంబర్ 31వ తేదీన ఎల్లికాట్ సిటీలో చూశానని పోలీసులకు ఫిర్యాదు చేసిన అర్జున్ శర్మ(26) అనే యువకుడుపోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం ఇండియా పారిపోయి వచ్చిన అర్జున్ దీంతో అతడి మీద అనుమానం వచ్చి సెర్చ్ వారెంట్ తీసుకుని, అతని అపార్టుమెంటులో తనిఖీలు చేయగా, విగత జీవిగా పడి ఉన్న నికితను కనుగొన్న పోలీసులునికిత మృతదేహంపై కత్తి పోటు గాయాలు ఉండడంతో, అర్జున్ శర్మనే హత్య చేసి ఇండియా పారిపోయాడని పోలీసుల అనుమానంఅర్జున్ ఇండియా పారిపోవడంతో అతన్ని అరెస్ట్ చేసేందుకు ఫెడరల్ పోలీసుల సహాయం కోరిన స్థానిక పోలీసులుమరోవైపు నికిత మూలాలు సికింద్రాబాద్ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం

## సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త



**కూకట్ పల్లి, జనవరి 5 (నినాదం) :** సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని సిపిఎం పార్టీ కూకట్ పల్లి మండల నాయకులు బి.శ్రీనివాస్, బి.రాములు అన్నారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సమాజంలో వేళ్లూనుకున్న బ్రాహ్మణీయ వ్యవస్థను ఎదుర్కొని సమాజ ఉద్ధరణకు భర్త జ్యోతిరావు పూలేతో కలిసి నడిచిన మహాసాధ్వి అని కొనియాడారు. భర్త సహకారంతో చదువు నేర్చుకున్న ఆమె మహిళలకు చదువు నేర్పి భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచారని అన్నారు. మనువాదులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన వెనక్కి తగ్గలేదని, ఆమె పోరాటం దళిత బహుజనులకు స్ఫూర్తి కావాలని పిలుపునిచ్చారు. కుల వివక్ష, సతీసహగమనాలకు వ్యతిరేకంగా ఉద్యమించి సమాజంలో మార్పులు తీసుకువచ్చారని అన్నారు. నాడు సావిత్రిబాయి పూలే సాహసం చేయకుంటే ఇప్పుడు మహిళలకు ఉన్న ఏ హక్కు ఉండేది కాదన్నారు. ఈనాడు మహిళలు స్వతంత్రంగా జీవిస్తున్నారు అంటే సావిత్రిబాయి పూలే భిక్ష అన్నారు. భారత మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత అయిన సావిత్రిబాయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు స్వామి, పరమేష్, నరేష్, శీను, కృష్ణ, ఆలు, భారతమ్మ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో, సాంకేతికత, శాస్త్రీయ దృక్పథం అవసరం

**-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**
**-జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ**



**మేడ్చల్ కలెక్టరేట్ జనవరి 5 (నినాదం):** విద్యార్థుల్లో, సాంకేతికత, నిపుణత, శాస్త్రీయ దృక్పథం, తర్కబద్ధమైన ఆలోచన విధానం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక లాంటి సంస్థల పాత్ర అత్యంత కీలకం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సైన్స్ క్యాలెండర్ ను సోమవారం కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథం లేని సమాజం ముందుకు సాగదు. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలు తొలగించాలంటే విజ్ఞానంపై అవగాహన పెరగాలి అని స్పష్టం చేశారు. విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల రోజువారీ జీవితంలో భాగం కావాలని, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, తర్కబద్ధమైన ఆలోచన పెరిగితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సైన్స్ క్యాలెండర్‌లోని అంశాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ విజ్ఞాన సందేశం ఇచ్చేలా ఉన్నాయి. ఇలాంటి ప్రయత్నాలు సమాజాన్ని చైతన్యవంతం చేస్తాయి అని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో శాస్త్రీయ చైతన్యం కోసం జన విజ్ఞాన వేదిక చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యం. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలపై పోరాటానికి విజ్ఞానమే ఆయుధం అని అన్నారు. సైన్స్ క్యాలెండర్‌ను కేవలం తేదీల కోసం కాకుండా, ప్రతి రోజు ఒక విజ్ఞాన ఆలోచన, ఒక తర్కబద్ధమైన సందేశం ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో రూపొందించామని తెలిపారు. పిల్లలు ప్రశ్నించాలి, ఆలోచించాలి. ప్రశ్నించని సమాజం ముందుకు సాగదని పేర్కొన్నారు. అందుకే విద్యార్థులు, యువతను కేంద్రంగా చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఎడిటర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట శ్రీనివాస్, ఎస్.కె బురాన్, సీనియర్ నాయకులు మల్లయ్య చారి, శంకర్, సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల సహకారంతో అన్నదానం



**జవహర్ నగర్, జనవరి 5 (నినాదం):** అన్నదాతల సహకారంతో మహా అన్నదానం గొప్ప కార్యక్రమమని టిఆర్పిఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని అన్నారు. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వరసగా పదో విడత అన్నదాన కార్యక్రమానికి, మిత్రులు దాతల సహకారంతో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద పదో విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన దాతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. గత పది విడతల నుండి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వృద్ధులు వికలాంగులు మహిళలు సందర్శకులకు సుమారు 1000 నుండి 1500 మంది వరకు అన్న అన్నదానం అందించామని ఆమె వివరించారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ మరింత ఎక్కువ మందికి అన్నదానం చేస్తామని ఆమె అన్నారు. పదో విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి సీనియర్ నాయకులు, నాగారం డివిజన్ చందీస్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ రెడ్డికి సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు. మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మాకు అండగా నిలుస్తున్న నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. మా సంస్థపై మీ ఆధార అభిమానాలు మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆమె కోరారు. పదవ విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీనివాస్ రెడ్డికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని టిఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు దావత్ అరుణ్ కుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంబాల విష్ణు, జిల్లా కోశాధికారి చిక్కుడు నరసింహ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఆర్పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద 10 విడత అన్నదానం



**కీసర, నాగారం సర్కిల్, జనవరి 5, (నినాదం)** పదో విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి సీనియర్ నాయకుడు మెరుగు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఇంద్రపాల సత్యనారాయణ. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం పదవ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ మిత్రులు, దాతల సహకారంతో కలెక్టర్ కార్యాలయం వద్ద పదో విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన దాతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. గత పది విడతల నుండి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వృద్ధులు వికలాంగులు మహిళలు సందర్శకులకు సుమారు 1000 నుండి 1500 మంది వరకు అన్న అన్నదానం అందించామని ఆమె వివరించారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ మరింత ఎక్కువ మందికి అన్నదానం చేస్తామని ఆమె అన్నారు. పదో విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి సీనియర్ నాయకులు, నాగారం డివిజన్ చందీస్వర్ నగర్ కాలనీ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ రెడ్డికి సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు.మాకు అండగా నిలుస్తున్న నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డికిధన్యవాదాలు తెలిపారు.

## ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన బాధితులను పరామర్శించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జనవరి 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంగాజులరామారం డివిజన్ భవాని నగర్ కమిటీ మెంబర్స్ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురై చికిత్స అనంతరం బిజెపి నేత డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, జెకె శేఖర్ యాదవులు వారి నివాసాలకు వెళ్లి బాధితులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, యువ నాయకులు రావుల పృథ్వీ, శ్రీనివాస్ రెడ్డి, భరత్ కుమార్, మంజునాథ్, కుమార్, కాలనీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు



**అల్వాల్, జనవరి 6(నినాదం) :** మల్కాజ్గిరి పరిధిలోనిగౌతమ్ నగర్ 141 డివిజన్ రెండుగా విడిపోయిన సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ లో ఉన్న ఎనిమిది కాలనీలు మిర్జాలగూడ డివిజన్ లో కలిశాయి. గౌతమ్ నగర్ లో ఉన్న 8 కాలనీలో మీరు కలవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి అన్న ఉద్దేశంతో ఉత్తమ్ నగర్, దయానంద్, నగర్ గౌతమ్ నగర్, మల్లికార్జున నగర్, హనుమాన్, పేట్ జ్యోతి నగర్ కాలనీవాసులు గౌతమ్ నగర్ డివిజన్లోనే ఉండాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఎమ్మెల్యే మిర్జాల్‌గూడ డివిజన్లో కలిసిన 8 కాలనీలను తిరిగి గౌతంనగర్ డివిజన్లో కలిపే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసంలో 8 కాలనీలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు వెళ్లి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు

## మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

### -నాలుగు రోజులు నీటిసరఫరా నిలిపివేత

**కొడంగల్, జనవరి,05(నినాదం)**మిషన్ భగీరథ పైప్ లైన్లు మరమ్మతులు కారణంగా నాలుగు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు మిషన్ భగీరథ డిఈఈ శశాంక్ మిశ్రా,ఏఈఈ హర్షిత్ రెడ్డి లు పేర్కొన్నారు.ఈనెల 07 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేసినట్లు వారు తెలిపారు.ఎల్లూరు పంపు హౌస్ నుంచి గౌరీదేవి పల్లి వరకు వచ్చే ఎంఎస్ పైప్ లైన్లు, వాల్స్ నిర్వహణ కారణంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు.కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని, కొడంగల్, బొంరాస్ పేట్,దుద్యాల, దౌల్తాబాద్ మండలాలకు నాలుగు రోజుల పాటు నీటి సరఫరా అందదని, ప్రజలు గమనించి సహకరించవలసిందిగా పేర్కొన్నారు .

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

**అల్వాల్, జనవరి 6 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ లో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి నిర్వహించారు. సమస్యలపై డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులకు పలు కాలనీల వారు ఫిర్యాదులు అందజేశారు. శాంతి ధామ్ మాలా హిందూ స్మశాన వాటికకు అభివృద్ధి పనులు చేపట్టాలని దుంపల శరణు గిరి, హరినాథ్ వినతి పత్రంలో కోరారు. బీసీ సెల్ నాయకులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు .ముఖ్యంగా దోమల బెడద నుండి రక్షించాలని కోరారు. ఇందిరాగాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ నగర్ మీదుగా రోడ్డును వెడల్పు చేసి రవాణా దారులకు మేలు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సంతోష్ సాగర్, రాజు, భాష తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలి

### రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్ జనవరి 5 (నినాదం)** ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ మునిసిపల్ కార్యాలయం లో బూత్ లెవల్ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు,2002 జాబితాతో 2025 ఎన్నికల జాబితా మ్యాపింగ్ వర్గాలుగా విభజించడం జరిగిందని తెలియజేశారు. చనిపోయిన ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వెళ్లిన ఓటర్ సభ్యులను తొలగించడం , ఓటరుతప్పు నమోదు ఉన్న వారి వివరాలను సరి చేయడం జరుగు తుందని, అలాగే కొత్త ఓటర్లను నమోదు చేయాలన్నారు. ఇంటి ఇంటి సర్వేను పక్కాగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించుకునేలా జాబితాలో తప్పులు లేకుండా ఉండాలన్నారు.

# ఇసుక లోడింగ్‌లో నిబంధనలు పాటించాలి

- తేడాలు వస్తే సహించేది లేదు..
- అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం..
- క్వారీ వద్ద ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- టీజీఎండీసీ సిబ్బందికి సూచన..
- వీణవంక మండలం చల్లూరు లో ఇసుక క్వారీ తనిఖీ
- పచ్చునూరు మామిడాల పల్లి లో ఇసుక చెక్ పోస్ట్ ల పరిశీలన..





**జమ్మికుంట, జనవరి 5 (నినాదం)**

టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు. క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వే బిల్లులు డీడీలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిపి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి లారీ ఇసుక లోడింగ్ కు వచ్చే సమయంలో లారీలను వేయిట్ చేయాలని లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీసుకెళ్లాలని సూచించారు. దీనివల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్వారీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి కెమెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షించాలని ఆ మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్, లారీల వివరాల నమోదు చేసే గదిలో సీసీ కెమెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరోజూ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. లోడింగ్ విషయంలో ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్ సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకుముందు వీణవంక మండలం మామిడాల పల్లి, మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్ సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ దారుల గుండా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఈ మేరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సిపి సూచించారు. ట్రైనీ ఐ పీ ఎస్ సోహం సునీల్, హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ వీణవంక సిఐ లు ఆవుల తిరుపతి వీణవంక మాన కొండూరు తహసీల్దార్ లు అనుపమ, విజయ్ టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినోద్ కుమార్ పలువురు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గొంతుక.. నినాదం

## నినాదం క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ

**జమ్మికుంట, జనవరి 5 (నినాదం)**

ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ ప్రజల గొంతుక గా నినాదం పత్రిక పనిచేస్తుందని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో సిఐ రామకృష్ణ గౌడ్ నినాదం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి సమస్య పరిష్కారానికి మార్గం చూపడం జరుగుతుందని, నినాదం పత్రిక ప్రారంభమైన కొద్ది సంవత్సరాల లోనే వాస్తవ కథనాలను ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తుందని వెల్లడించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రతినిత్యం అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ సమస్య సాధనలో పత్రికలు చూపుతున్న మార్గానికి వెల కట్టలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, నినాదం దిన పత్రిక హుజురాబాద్ ఆర్సీ ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు నసీరుద్దీన్, రఘుపతి, సదానందం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సరి చేయాలి

**డివిజన్ పరిధిలో పోలింగ్ బూత్ సెంటర్లు ఏర్పాటు చేయాలని వినతి**

**మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**

**కరీంనగర్, జనవరి 5(నినాదం)**

ఓటరు జాబితా సరిచేయాలని నూతనంగా ఏర్పడ్డ 66 డివిజన్ల లో ఒక డివిజన్ నుండి మరొక డివిజన్ కు మారిన ఓటర్లను సరి చేయాలి,కొన్ని డివిజన్ల లోని దొంగ ఓట్లను తీసి వేయాలని 18 సంవత్సరాల నూతన ఓటర్లకు అవకాశం ఇవ్వాలని ఒక డివిజన్ నుంచి ఇంకో డివిజన్ల లో ఉన్నటువంటి ఓట్లను ఒకే డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని పోలింగ్ బూత్ స్టేషన్లను డివిజన్ పరిధిలో ఉండేటట్లు 66 డివిజన్లను సరిచేయాలని కోరుతూ నేడు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ గారు, డీసీసీ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, కాంగ్రెస్ నాయకులు వీర దేవేందర్, మొహమ్మద్ అమీర్, శేఖర్, ఇమ్రాన్ ఆసిఫ్, మరియు పలువురు మాజీ కార్పొరేటర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ గారికివినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం

**అంతర్గత రోడ్ల, మురుగు కాల్వల నిర్మాణం చేపడుతున్నాం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జనవరి 5(నినాదం)**

విద్యానగర్ 21 వ డివిజన్ లో 20 లక్షలతో సిసి రోడ్డు,మురుగు కాల్వ నిర్మాణానికి, రాంచంద్రాపూర్ కాలనీ 11 వ డివిజన్ లో 25 లక్షలతో సిసి రోడ్లు,మురుగుకాల్వ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఈ అంతర్గత రోడ్లు,మురుగు కాలువలు నిర్మిస్తున్నామని రాబోయే రోజుల్లో మిగిలిపోయిన అన్ని పనులను త్వరిత గతిన పూర్తిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో బోనాల శ్రీనివాస్,వరాల నర్సింగం,చేవెళ్ల మల్లికార్జున్, ఊరడి లత,వెన్నం రజితా రెడ్డి మిర్యాల శ్రీధర్ రెడ్డి,గుడిపాటి రమణా రెడ్డి,తాళ్లపల్లి మహేష్ గౌడ్, భూపతి జగన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,సుతారి శ్రీనివాస్,నాగరాజు, అనిత,స్వప్న,కవిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ కత్తి వెంకటస్వామి**

**ధర్మపురి ప్రతినిధి. జనవరి 05 ( నినాదం)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్జర్వర్ కత్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు. ధర్మపురి ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో సోమవారం ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అబ్జర్వర్ కత్తి వెంకటస్వామి , జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని అన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని , పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని'ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు. ఈ సమావేశంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సౌల్ల భీమయ్య , నియోజకవర్గంలోని పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

**పోషక ఆహారంపై తల్లిదండ్రులకు అవగాహన**

**బుగ్గారం, జనవరి 5 (నినాదం):**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సోమవారం రోజున అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు సాంప్రదాయ బద్ధంగా అన్న ప్రసన్న చేసి బాలామృతం కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ ఉప సర్పంచ్ ,నార్ల బుచ్చయ్య,మరియు వార్డు మెంబర్లు ,తల్లులు, గ్రామ ప్రజలు ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు ,పల్లె దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా టీఎన్జీవోల క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్, జనవరి 5(నినాదం)**

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,కి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా, పట్టణ శాఖల ఆధ్వర్యంలో ముద్రించిన టీఎన్జీవోల క్యాలెండర్ 2026ను గౌరవ జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, నాలుగో తరగతి ఉద్యోగులు సహా ఉద్యోగ వర్గాలన్నిటికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో ఉద్యోగులు మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణరావు, టిజీఓల అధ్యక్ష, కార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్, అరవింద్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, హరికృష్ణ, గూడ ప్రభాకర్ రెడ్డి, సందీప్ రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగార రమేష్, పోలు కిషన్, నాగరాజు, పట్టణ అధ్యక్ష–కార్యదర్శులు మారుపాక రాజేష్ భరద్వాజ్, సుమంత్రావు వాస్తవిక గౌడ్, శ్రీమాన్ రెడ్డి, శారద, సబితా, సునీత, సరిత, హరిప్రియ, శైలజ, సుస్మిత, గోవింద పతి శ్రీనివాస్, లవ కుమార్, కమలాకర్, కొండయ్య, అజ్గర్, కడియం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, గిరిధర్ రావు, భీమ్రావు, కర్ణాకర్, రాజ మల్లయ్య, నారాయణ, పాండు, పవన్, లైసెన్స్ సర్వేయర్లు జగన్ తదితరులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

# పారదర్శకంగా నగరపాలక సంస్థ ఎన్నికలు

**నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్, జనవరి 5(నినాదం)**

పారదర్శకంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలు నిర్వహించడమే మా ప్రధాన లక్ష్యం అని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా ముసాదా ప్రకారం నగరపాలక సంస్థ ప్రచురించిన ఓటర్ల జాబితా అభ్యంతాల నేపథ్యంలో సోమవారం రోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆద్వర్యంలో వివిధ పొలిటికల్ పార్టీలతో సమావేశం జరిగింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు, షెడ్యూల్డ్ ప్రకారం ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా పై పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సుదీర్ఘంగా చర్చించారు. నూతన డివిజన్ల పునర్విభజన, డివిజన్ల వారిగా ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా మ్యాపింగ్, ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్డ్ వివరాలను ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం 66 డివిజన్లకు సంబంధించి ఇటీవల ప్రచురించిన ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా పై పలు అభ్యంతరాలను పరిశీలన పై వివిధ పార్టీల ప్రతినిధులు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ దృష్టికి తెచ్చారు. దీంతో కమీషనర్ తమ దృష్టికి తెచ్చిన అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి... ఫైనల్ ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా తయారు చేస్తామని.దృష్టికి తెచ్చిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా



పరిశీలిస్తామని సూచించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ,నగరపాలక సంస్థ ప్రచురించిన 66 డివిజన్ల ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా పై ఆదివారం వరకు 53 అభ్యతరాలను స్వీకరించామన్నారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని పూర్తి స్థాయిలో పరిగణలోకి తీస్కోని క్షేత్ర స్థాయిలో ప్రతి ఓటర్ ను పరిశీలిస్తామని తెలిపారు. వార్డు ఆఫీసర్లతో పాటు బిఎల్ ఓ లను కూడ ఈ ప్రక్రియలో ఇన్వాల్ చేసి...డివిజన్ల వారిగా ఓజర్లను సవరణ చేసి తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి షెడ్యూల్డ్ ప్రకారం పోలింగ్ బూత్ వారిగా ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం అక్టోబర్ 1 న పబ్లిష్ చేసిన ఎలక్ట్రోరల్ రోల్స్ ప్రకారం మాత్రమే టీ ఈ మ్యాపింగ్ చేయడం జరిగింది. ప్రచురించిన ఓటర్ల జాబితా లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులు దృష్టికి తెచ్చిన అన్నోన్ ఓటర్లు, డబుల్ సిరిస్ ఇంటి నెంబర్లతో ఉన్న ఓటర్లను గుర్తించి క్షుణ్ణంగా పరిశీలించి ఫిజికల్ ఎక్వైరీ చేయడం జరుగుతుందని తెలిపారు. దృష్టికి తెచ్చిన రూరల్ ఓటర్లతో పాటు ఇంటి నెంబర్లు లేని ఓటర్లను కూడ గుర్తించి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరపాలక సంస్థ కు వచ్చిన ప్రతి అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి... ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపడుతామని అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలను ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి... పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పొలిటికల్ సమావేశంలో మాజీ మేయర్లు బీజేపి నాయకులు యాదగిరి సునీల్ రావు, డి. శంకర్, అర్బన్ డీసీసీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, బిఆర్ఎస్ నాయకులు సత్తినేని శ్రీనివాస్, ఎంఐఎం అధ్యక్షులు సయ్యద్ గులామ్ హైమద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ నాయకులు అబ్బస్ సమీ, బర్కత్ అలీ, సీపిఐ నాయకులు మణికంఠ రెడ్డి, పైడిపల్లి రాజు, సిపిఎం నాయకులు ఎం. వాసుదేవ రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ నాయకులు బండారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడపు మోహన్, వీర దేవేందర్ పటేల్, ఆమ్ ఆద్ మీ పార్టీ నాయకులు ముత్తయ్య, వైసీపి నాయకులు రవీందర్ రెడ్డి, జన సేనా పార్టీ నాయకులు రాజిరెడ్డి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కొండగట్టు గిరి ప్రదక్షణ నివేదిక పంపాలని కోరిన పవన్ కళ్యాణ్

**మేడిపల్లి సత్యంకు పవన్ ఫోన్**

**రెవెన్యూ, ఫారెస్ట్,ఎండోమెంట్ అధికారులతో గిరిప్రదక్షిణ ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్**



**కరీంనగర్, జనవరి 5(నినాదం)**

చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం కు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోన్ చేశారు.. ఇటీవల కొండగట్టు లో పర్యటించిన పవన్ కళ్యాణ్ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. టీటీడీ నిధులతో హనుమాన్ మాలవిరమణ మండపం, వాయుపుత్ర సదన్ వసతి గృహాలకు ఆయన భూమి పూజ చేశారు. కొండగట్టు పర్యటనలో పవన్ కళ్యాణ్ దృష్టికి కొండగట్టు గిరి ప్రదక్షిణ అంశాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీసుకువెళ్లారు. గిరిప్రదక్షిణలో నిత్యం వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారని, దానిపైన కూడా దృష్టి పెడితే బాగుంటుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కోరారు.. దీంతో సభ వేదికపైనే గిరిప్రదక్షిణకు తప్పకుండా సహాయం చేస్తానని, అవసరమైతే కరసేవ కూడా చేస్తానంటూ ఆయన ప్రకటించారు. కొండగట్టు నుంచి పవన్ కళ్యాణ్ వెళ్లి 48 గంటలు కాకముందే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు పవన్ కళ్యాణ్ ఫోన్ చేశారు..గిరిప్రదక్షిణ అంశాన్ని ప్రస్తావించి వివరాలు పంపాల్సిందిగా కోరారు.. తన పర్యటనను విజయవంతం కావడానికి కృషిచేసిన తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఫోన్ చేయటంతో హుటాహుటిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫోన్ చేశారు. గిరి ప్రదక్షణ సర్వే రిపోర్టు తయారు చేయాల్సిందిగా కలెక్టర్ ను సత్యం కోరారు.. సత్యం కోరిన వెంటనే రెవెన్యూ, ఫారెస్ట్, ఎండోమెంట్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రాంతాన్ని సర్వే చేశారు. త్వరలో పూర్తిస్థాయి నివేదిక రూపొందించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ద్వారా పవన్ కళ్యాణ్ కు అందించబోతున్నారు. కొండగట్టు గిరిప్రదక్షిణ రహదారి, పార్కింగ్ సదుపాయం, తాగునీరు వాష్రూమ్స్ ఏర్పాటు చేయబోతున్నారు. గిరిప్రదక్షిణ ప్రాంతంలో హనుమాన్ కు సంబంధించిన భక్తి పాటలతో మ్యూజిక్ సిస్టం కూడా ఏర్పాటు చేయబోతున్నారు. కొండగట్టు క్షేత్రం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకునేలా గిరిప్రదక్షిణ నివేదిక సిద్ధం చేయబోతున్నారు. కొండగట్టు పై పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టడం పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు..త్వరలోనే నివేదిక పవన్ కళ్యాణ్ కు అందజేస్తామని సత్యం అన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎక్కటి సంజీవరెడ్డి



- ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా
- ఈనెల 7న శాంతియుత నిరాహార దీక్షను విజయవంతం చేయండి
- ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి

**జమ్మికుంట, జనవరి 5 (నినాదం)**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఉద్యమ నాయకుడు ఇల్లంతకుంట మండలం భోగంపాడు గ్రామ నివాసి ఎక్కటి సంజీవరెడ్డి ని రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నియమించారు. సంజీవరెడ్డికి రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ సోమవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ, స్వరాష్ట్ర సాధన కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారని మరి కొంతమంది పోలీసుల లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం అనుభవించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ జీవితాలు బాగుపడతాయని ఎంతోమంది ఉద్యమకారులు ఎదురు చూశారని కాని వారికి నిరాశ ఎదురవుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులను గుర్తించలేదని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులకు సరైన న్యాయం చేస్తామని ఆశపడ్డ ఉద్యమ కారులకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈనెల 7న ఇల్లంతకుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో శాంతియుత ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సహచర తెలంగాణ ఉద్యమకారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇది మన అందరి సమస్య అని ఆయన పిలుపునిచ్చారు.



# ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై అఖిలపక్ష నాయకులతో సమావేశం

**జమ్మికుంట, జనవరి 5 (నినాదం)**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ఓటర్ జాబితాను ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన ఓటర్ జాబితాలోని సమస్యలను ఆయన విశదీకరించి, చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ తోపాటు వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణిలతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**జమ్మికుంట, జనవరి 5 (నినాదం)**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు నిర్వహించు సమయంలో వార్డుల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూం, ఎన్నికల కౌంటింగ్ చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో 60 పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల



మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.




# అల్ఫోర్స్ స్కూల్‌లో పల్లె వైభవం, సంక్రాంతి సంబరాలు

**కరీంనగర్, జనవరి 5(నినాదం)**

పల్లెలు అభివృద్ధికి బాటలు వేస్తాయని మరియు అన్ని రకాల వనరులకు కేంద్ర బిందువులని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో ఆల్ఫోర్స్ పల్లె వైభవం పేరుతో నిర్వహించినటువంటి ముందస్తు సంక్రాంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీమహావిష్ణువు విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పండుగను వైభవంగా ఆప్యాయతతో కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ వివిధ రకాల పూజలతో ఈ పండుగను విశిష్టంగా జరపడం ఒక గొప్ప ఆనవాయితీగా వస్తుందని నేటికీ ఈ సాంప్రదాయానికి కట్టుబడి ఉంటూ పండగ వైభవాన్ని చాటిచెప్పే విధంగా గొప్పగా నిర్వహించడం ప్రశంసనీయమని తెలిపారు. సంక్రాంతి పండుగను మూడు రోజులపాటు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలతో ఘనంగా నిర్వహించుకుంటారని చెప్పారు. వివిధ రకాల పండివంటలను తయారు చేసి దేవునికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేకంగా మహిళలు గౌరీ వ్రతాలు చేపట్టి నోములను ఆచరించి మహిళలకు పంచి పెడతారని, పంచ పెట్టడం ఒక గొప్ప ఆనందని దీని ద్వారా వారికి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని చెప్పారు. ప్రధానంగా పల్లెల్లో ఈ పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని ఊళ్ళలో ఉన్న వారందరూ ఆప్యాయతతో బంధాలను పెంపొందించే విధంగా ఈ పండుగను జరుపుకుంటారని వారు చెప్పారు. పండగకు ప్రధాన ఆకర్షణీయమైన ముగ్గులను చాలా అందంగా వేయడం ద్వారా గృహాలకు శోభతో పాటు ఐశ్వర్యం సిద్ధిస్తుందని వారు చెప్పారు. పండుగలను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిది, పండుగల వైభవాన్ని తెలుసుకొని ఉత్సవాలలో పాల్గొని ఆనందంగా జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులను, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు పెట్టిన స్థానిక ఎన్నికల్లో సత్తా చాటారు

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



కుట్టిన రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ తెరలేపే అవకాశంంకోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్కోదాడ,నినాదం:కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేసిన, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి అనంతగిరి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలమేంటో మరోసారి నిరూపించారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండలంలోని గొండ్రియాల గ్రామంలో నిర్వహించిన మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరయ్యారు. సభ ప్రారంభానికి ముందు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. పార్టీ తరఫున గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలోని గెలుపొందిన సర్పంచులతోపాటు ఓడిన సర్పంచుల ను పేరుపేరునా పలకరిస్తూ వారు పార్టీ కోసం చేసిన సేవలను సభలో ప్రస్తావించారు. అధికారంలో ఉన్నప్పుడు అందరూ పార్టీలో ఉంటారని కానీ అధికారం లేకపోయినా పార్టీ కోసం కష్టపడి నిలబడే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకొని ఉన్నత స్థానం కల్పిస్తుందన్నారు. నేటి నుండి గ్రామంలో పార్టీ నాయకులను కానీ కార్యకర్తలను కానీ గెలిచిన ప్రజాప్రతినిధులను గాని ఇబ్బందులకు గురి చేస్తే తనకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వెంటనే తప్పనిసరిగా వచ్చి మీ పక్షాన పోరాటం చేస్తానన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గం హుజూర్నగర్ లో కూడా బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటిందని గుర్తు చేశారు. రాజకీయాల్లో గెలుపు-ఓటములు సహజమని, ఓటమికి నిరాశ చెందకుండా వైఫల్యాలకు కారణాలను విశ్లేషించుకుని ముందుకు సాగితే భవిష్యత్తులో తప్పకుండా విజయాలు సాధించవచ్చని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సర్పంచ్ పదవి అత్యంత గొప్పదైన బాధ్యతాయుతమైన పదవని, ఈ అవకాశం అందరికీ లభించదని,లభించిన ఈ అవకాశాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగిస్తూ, మీపై నమ్మకం ఉంచిన ప్రజలకు పూర్తి న్యాయం చేయాలని సూచించారు. ప్రజాక్షేత్రంలో గెలుపొందలేని కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయాలకు తెరలేపుతుందని,బిఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికైన సర్పంచులను ప్రలోభాలకు గురిచేసి తమ పార్టీలో చేర్చుకునే ప్రయత్నాలు చేస్తుందని, అలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు వచ్చేలా మీరు నిలబడి భవిష్యత్ లో మరింత ఎత్తుకు ఎదగాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో... మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, గొండ్రియల పిఎసిఎస్ మాజీ చైర్మన్ నెలకుర్తి ఉషారాణి హనుమంతరావు, మండల నాయకులు, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లారంలో అభివృద్ధి పనులు ప్రారంభం

**మల్హర్ జనవరి 05 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామ లో మలహర్ రావు మండలం మల్లారం గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ మేకల రాజయ్య, ఆధ్వర్యంలో ముఖ్యమైన భద్రతా చర్య చేపట్టారు. మల్లారం బస్టాండ్లో మరియు ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రమాదకర చెట్లను (జీజూ) జె సి పి సహాయంతో తొలగించడం జరిగింది. ఈ చర్యతో రహదారిపై వాహనాల రాకపోకలు సులభమై, ప్రమాదాల అవకాశాలు తగ్గి గ్రామ ప్రజలకు మరింత భద్రత కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ భూక్య రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలవల రవిసాగర్,గ్రామ పంచాయతీ కారోబర్ జాలిగపు శ్రీకాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది సోషల్ మీడియా కన్వీనర్ లింగన్నపేట శేఖర్, మరియు నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులన్ని వారంలోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ ప్రతినిధి డిసెంబర్ 5( నినాదం ) :**
పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులన్నీ వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు . అనంతరం మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలని ,ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే పరిశీలించి క్షేత్రస్థాయి నుండి రిపోర్టు తెప్పించి వెంటనే పరిష్కరించాలని చెప్పారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ప్రజావాణిలో ప్రత్యేకించి ఎప్పటికప్పుడే ఫిర్యాదుదారుకు సమాచారం చెప్పేలా డి ఆర్ డి ఓ, గృహ నిర్మాణ శాఖ పీడీలు లాప్టాప్ తో సహా ఒక మనిషిని ప్రజావాణిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ముఖ్యమైన అంశాలు, నివేదికలు, పథకాల అమలు తదితర అంశాల పై ప్రజావాణి తర్వాత జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో సమీక్షించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన సమాచారంతో జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకుగాను జిల్లా కేంద్రంలో రెండు వేదికలను గుర్తించడం జరిగిందని, అలాగే వార్డు సభ్యులకు కూడా శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి సంబంధిత మున్సిపల్ మండలాల ప్రత్యేక అధికారులు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి నిర్దేశించిన ప్రొఫార్మ లో నివేదిక సమర్పించాలని, విద్యార్థులకు సంబంధించిన సమస్యలన్నీ అడిగి తెలుసుకుని పంపించాలన్నారు . గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలు మెరుగు కావాలని చెప్పారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక పాత్ర పోషించాలని కోరారు. ముఖ్యమైన ప్రభుత్వ పథకాల పై ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, నెలకు ఒకసారి తహసిల్దార్లు, ఎంపీడీవోలతో విడివిడిగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులందరూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, చండూరు ఆర్డిఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలే...

- **కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పేదలకు సొంతింటి కల నేరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మున్సిపల్, ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,943 ఇండ్లకు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,178 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని తెలిపారు. మంజూరు అయినా ప్రారంభం కానివి 765, బిలో బేస్ మెంట్ దశలో 695, బేస్ మెంట్ దశలో 1,196 రూఫ్ దశలో 498, పూర్తి దశలో 762 ఉన్నాయని, మొత్తం 27 ఇండ్లు పూర్తి అయినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 3,107 ఇండ్లు మంజూరు కాగా, 2,533 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 26 ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు. మంథని నియోజకవర్గం పరిధిలో మొత్తం 836 ఇండ్లు మంజూరు కాగా, 645 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజక వర్గంలో ఒక ఇల్లు పూర్తయ్యిందని మిగిలిన వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా ప్రతి దశను క్రమబద్ధంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయా లని స్పష్టం చేశారు. మిగిలిన ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అవస రమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి గృహ నిర్మాణశాఖ పిడి ఎఫ్ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీఈ శ్రీకాంత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



**కోదాడ,నినాదం:** అనంతగిరి మండలం త్రిపురవరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిముక్కల వీరారెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గ్రామంలో వీరారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్ని విధాలు అండగా ఉంటుందని అధైర్య పడవద్దు అంటూ ఓదార్చారు. వారి వెంట మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, పార్టీ శ్రేణులు ఉన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ...



**కోదాడ,నినాదం:**
హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్, మెగా బ్లడ్ డొనేషన్ ట్రస్ట్ తరపున నూతన సంవత్సరం పురస్కరించుకొని చిలుకూరు గ్రామానికి చెందిన కస్తూరి సురేష్ కోదాడ పట్టణంలో, మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాథాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, అభిమానులు జనసేన పార్టీ నాయకులు బాదే అంజిబాబు, చెవుల భరత్ మరియు షేక్. సలీం, రాయల సతీష్ మరియు వంశీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు... వారికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు కస్తూరి సురేష్..

## ఓటర్ జాబితాను ఎన్నికల కమిషన్ మేరకు సవరించడం జరిగింది

**-మున్సిపల్ కమిషనర్ జై శ్రీనివాస్**



**మిర్యాలగూడ జనవరి 5(నినాదం):**
ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించి ఎన్నికల కమిషన్ సూచనల మేరకు సవరించడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ ఘనవేణి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సోమవారం మున్సిపల్ కార్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఛాంబర్లో సమావేశం నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు ముసాయిదా జాబితాలో ఉన్న వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వరకు 108 అభ్యంతరాలు వచ్చాయని. వాటిని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు సవరిస్తామన్నారు. 20 సమస్యలు పరిష్కరించడం జరిగిందని చెప్పారు. జీవో 367 ప్రకారం వార్డుల సరిహద్దులను పరిగణంలోకి తీసుకొని ఓటర్లను ఆయా వార్డులలో సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మాస్టర్ డేటా ప్రకారం ముసాయిదా ప్రకటించడం జరిగిందన్నారు. ఓటర్లు అపోహలను నమ్మవద్దని సూచించారు. రెవిన్యూ. మున్సిపల్ సిబ్బందితో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించేందుకు చర్యలు చేపడతామన్నారు. అక్టోబర్ 10, 2025 అనంతరం ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం కొత్త ఓటర్లను చేర్చుకునే అవకాశం లేదన్నారు. 48 వార్డుల్లో 144 పోలింగ్ బూతులు ఉన్నాయని. 800 మంది ఓటర్లు ఒక బూతు ఉండేలా చూస్తామన్నారు. ముఖ్యంగా 39 వార్డు, ఓట్లు 24 వార్డులో వచ్చాయని దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించి మార్పులు చేపడతామన్నారు. సమావేశంలో మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి. టిపిఎస్ అంజయ్య, ఎఎస్ఐ సయ్యద్ గఫ్ఫార్, మాస్టర్ ట్రైనర్స్ బాలునాయక్. గుడిపాట కోటయ్య, శంకర్. మెప్మా టిఎంసి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు

# కో ఆప్షన్ పదవిపైనే ఆశలు!

- **ప్రతి జీపీలో ముగ్గురికి అవకాశం..?**



**కోదాడ,నినాదం:...**పంచాయతీరాజ్ చట్టంతో కొత్త పదవులు పుట్టుకొచ్చాయి. ఉపసర్పంచ్ కు జాయింట్ చెక్పవర్ అధికారం ఇవ్వడంతో ఇప్పటికే పలువురు ఆ పదవిని దక్కించుకు న్నారు. ఇప్పుడు మరికొందరు కో-ఆప్షన్ పదవిపై ఆశలు పెట్టుకొన్నారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల కోలా హలం ముగిసిన కొత్త సర్పంచులు బాధ్యతలు చేపట్టాక ఇప్పుడు అందరి దృష్టి ఈ పదవులపై పడింది. తమకు సంబంధించిన వారు వార్డు మెంబ ర్లుగా ఎన్నిక కాని చోట్ల సర్పంచ్లు కోఆప్షన్ సభ్యుల ఎంపికలో జాగ్రత్తగా తమ మద్దతుదారులను ఎన్నునేందుకు అప్పుడే పావులు కదుపుతున్నారు. నూతన పంచాయతీరాజ్-2018 చట్టం ప్రకారం గ్రామపంచాయతీ పాలకవర్గంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లతో పాటు ముగ్గురు కోఆప్షన్ సభ్యులను ఎన్నుకుంటారు. కో ఆప్షన్ సభ్యులకు ఓటు హక్కు మినహా వార్డు మెంబర్లతో సమాన హోదా ఉండటంతో ఈ పదవులపై ఇప్పుడు గ్రామాల్లో తీవ్ర చర్చ జరగుతోంది. ఒక్కో పంచా యతీలో ముగ్గురు చొప్పున కోఆ ప్షన్ సభ్యులు నియమితులు కాను న్నారు. అయితే సభ్యుల ఎంపికలో సర్పంచ్, ఉపసర్పంచ్లో కీలకంగా వ్యవరించనున్నారు. ఇంకా అధికారికంగా పంచాయతీరాజ్శాఖ కమిషనర్ నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాకున్నా.. త్వరలో ఉత్తర్వులు జారీ కానుండగా దీనిపై గ్రామాల్లో అప్పుడే కసరత్తు ప్రారంభించారు. ప్రతి జీపీలో ముగ్గురికి అవకాశం.. వాస్తవానికి ఎవరిని కో-ఆప్షన్ సభ్యులుగా నియ మించాలో చట్టంలో పేర్కొన్నారు. కోఆప్షన్ సభ్యులకు ఓటు హక్కు తప్ప వార్డు సభ్యులకు ఉండే ఇతర అధికారాలు, హోదా కల్పించారు. గ్రామపంచాయతీ సమావేశాలకు కోఆప్షన్ సభ్యులకు కూడా అహ్వానించాల్సి ఉంటుంది. అయితే తీర్మానాల ఆమోదం, ఇతర అధికారాలకు వీరికి ఏమేరకు ప్రాధాన్యత ఉంటుందనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా 486 గ్రాములు పంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటికీ మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఒక్కో పంచాయతీలో ముగ్గురు చొప్పున 1,458 మంది కోఆప్షన్ సభ్యులు ఉంటారు. జిల్లాలో అధిక స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీనే ఈ పదవులను దక్కించుకోవాలని చూస్తోంది. అలాగే ఎమ్మెల్యేల మద్దతుతో ఇతర పార్టీల మద్దతుదారులు సర్పంచ్లు ఉన్న చోట తమ మద్దతుదారులకే కోఆప్షన పదవులు కట్టబెట్టాలన్న ఆలోచనలో అధికార కాంక్ష గ్రెస్ పార్టీ కసరత్తు కనిపిస్తుంది. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్లో ఎక్కువగా ఉండటంతో కోఆప్షన్ పదవులు సైతం ఆ పార్టీ మద్దతు దారులకే దక్కే అవ కాశం కనిపిస్తోంది. అయితే కోఆప్షన్ సభ్యులుగా ఎన్నుకునేందుకు కొన్ని గ్రామాల్లో రిటైర్డు ఉద్యోగులు లేరు. ముఖ్యంగా కొత్త పంచాయతీలు, తండాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. అలాగే గ్రామ సమాఖ్య అధ్యక్షులు సైతం కొన్ని గ్రామాలకు లేరు. అలాంటప్పుడు కోఆప్షన్ సభ్యుల ఎంపిక ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మేడారం మహా జాతరకు రండి

**-రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి పలువురు మంత్రులకు ఆహ్వానం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**
ఈ నెల 28 నుండి 31 వరకు ములుగు జిల్లా మేడారంలో జరిగే వనదేవతలైన సమ్మక్క సారలమ్మ మహా జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకోవాలని రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, కొండ సురేఖ, గిరిజన పూజారులు పలువురుని ఆహ్వానించారు. సోమవారం లోక్ భవన్లో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ముఖ్యమంత్రి రేవంతిరెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్కుమార్లను మహాజాతరకు ఆహ్వానించారు. అమ్మవార్ల జాతర ఆహ్వాన పత్రిక, బంగారం ప్రసాదాన్ని అందజేసారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ పూజారులతో పాటు వన దేవతల పూజారులు కాక వెంకటేశ్వర్లు, సిద్దబోయిన జగ్గారావు, కాక సమ్మయ్యలు కూడా మంత్రులను అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి ఆహ్వానించారు.

## బాధితుల కుటుంబానికి ఆర్థిక సాయం

**-ఉప సర్పంచ్ అవేర్నేని పురుషోత్తం రావు**



**మల్హర్ జనవరి 05 (నినాదం) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం రావులపెల్లిలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన శీలం సమ్మయ్య, అతని భార్య శీలం సారమ్మ ను పరామర్శిస్తూ, ఉప సర్పంచ్ అవేర్నేని పురుషోత్తం, వార్డ్ సభ్యులు బొమ్మకంటి మధుకర్, ఆమెకు ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట వార్డ్ సభ్యులు కార్యకర్తలు నాయ కులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**ఖానాపురం జనవరి5 (నినాదం) :** ఖానా పురం మండలంలోని కొడ్తిమట్ తండాలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖానా పురం పశు వైద్యాధికారిణి , పశు వైద్యాధికారుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శ్రీలక్ష్మి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూ డకు గంటలోపు జున్ను పాలు తాగించాలన్నారు. జున్నుపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంద న్నారు. దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకో వడం వలన ధనుర్వాతం రాకుండా నివారిం చవచ్చు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచిం చారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుం ది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుందన్నారు. రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలన్నారు.

## ఉద్యమ ఉపాధ్యాయ వృత్తి నుంచి ఉద్యమ పార్టీలోకి చేరిక



**మిర్యాలగూడ డిసెంబర్ 5( నినాదం):**
ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి సత్యం ఆధ్వర్యంలో సుమారు 500 మందితో టిఆర్ఎస్ పార్టీలో సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో చేరారు. పార్టీలోకి చేరారు 34 ,35 వ వార్డుల ఇంచార్జ్ లు కోల రామస్వామి, దైద వెంకటేష్, డివీపీ సుబ్బా రావు అధ్వర్యంలో చేరిన వారికి మిర్యాలగూడ పట్టణ నేతలతో కలిసి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వారు మాట్లాడుతూ.. రెండున్నర కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర పరిపాలన అగమ్యగోచరంగా తయారైంది. ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ నిత్యం అబద్దాలు చెప్పుకుంటూ తిరుగుతున్నారు. అధికార పార్టీ వాళ్ళకు ఇచ్చిన హామీలు ఏమైనాయని ప్రజలు ఎక్కడికక్కడ తిరగబడే పరిస్థితి వచ్చిందని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో ఓటు రూపంలో తమకూ బుద్ధి చెప్తామని తెలియజేస్తున్నారు.. ప్రజలు రోడ్డు ప్రమాదాలలో పదుల సంఖ్యలో ప్రతి సంవత్సరం మరణిస్తున్నారని మొసలి కన్నీరు కారుస్తూ ఫ్లై ఓవర్ వంతెనలు కడుతామని శంకుస్థాపనలు చేసి నేటికి సంవత్సరం దాటిందని వాటి పరిస్థితి ఇంత వరకు అతి గతి లేదని వాపోయారు.. అలాగే వారు గెలిచినా దగ్గరి నుంచి మిర్యాలగూడ లో తట్టెడు మట్టి అయిన పోశారా అని ప్రశ్నిస్తూ, దానికి వారే ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హయంలో కేవలం మున్సిపాలిటీకే 76 కోట్లు టెండర్ అయ్యి పనులు చేయడానికి సిద్ధంగా ఉన్న ఎక్కడ మనకు మంచిపేరు వస్తుందని ఆ పనులన్నీ రద్దు చేయించడం జరిగిందని తెలిపారు.. మరల మన మిర్యాలగూడకూ అంత మొత్తములో బడ్జెట్ తీసుకొచ్చే దమ్ము వీళ్ళకు ఉందా..? అని నిలదీశారు.. ఇకనైనా మిర్యాలగూడ అభివృద్ధి కోసం పనిచేయక పోతే మున్సిపాలిటి ఎన్నికల్లోనే వారి పనితనం ఏందో తేలిపోతుందని స్పష్టం చేశారు. ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి చిరంజీవి, మొండికత్తి లింగన్న, నల్లగంతుల నాగభూషణం,దోనేటి సైదులు, భాస్కర్ మరియు పార్టీలో చేరిన వారు షేక్ గౌస్, నందిపాటి నరేష్,దైద శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**మహదేవపూర్ జనవరి 5, (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన వేమునూరి రోహిత్ (29) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మహదేవపూర్ ఎస్సై సాయి శశాంక్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి కలిగి గ్రామ శివారులోని చెరువు వద్ద చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించే పార్టీ కాంగ్రెస్



**కోదాడ, నినాదం:** కష్టపడ్డ కార్యకర్త లకు పార్టీలో సముచిత స్థానం ఉంటుం దని, పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిని ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హర్షిస్తూ అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీకి గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గాదె వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వం రావు పాల్గొని మాట్లాడారు. నమ్మిన కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరోసారి ముఖ్యమంత్రి హైద రాబాద్ పట్టణంలో చేసిన ప్రసంగంతో స్పష్టమైనది అన్నారు. గత సర్పంచ్ ఎన్నికలలో కొన్ని గ్రామాలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన వారిపై పార్టీ కఠినంగా వ్యవహరిస్తుందని ఈ వ్యాఖ్యలతో అర్థమైందన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని రాబోయే ఎంపీటీసీ ఎన్నికలలో పార్టీ గెలుపుకై ప్రతి ఒక్కరూ కృషి చేస్తామన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారథ్యంలో అనంతగిరి మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, వారి ఆదేశాలతో గ్రామములో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల నాగేశ్వరరావు, బండ్ల శ్రీను, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, చుక్కయ్య, పుల్లయ్య, మల్లయ్య, వెంకన్న, రంగయ్య, వీరయ్య రామకోటి, మహిళలు పాల్గొన్నారు.

# ఉవ్వెత్తున ఎగిసిన నర్సింగ్ విద్యార్థినుల ఆగ్రహం




- **గేట్లు బద్దలు కొట్టి మరీ నిరసన!**
- **-నర్సింగ్ కళాశాలలో తీవ్ర ఉద్రిక్తత**



**మహబూబాబాద్ జనవరి 5(నినాదం):** కళాశాల యాజమాన్యం నిర్బంధించినా, నిరంకుశంగా గేట్లకు తాళాలు వేసినా విద్యార్థిలోకం వెనక్కి తగ్గలేదు. తమ న్యాయమైన హక్కుల కోసం, మౌలిక వసతుల కల్పన కోసం నర్సింగ్ విద్యార్థినులు కదం తొక్కారు. నిరసన సెగతో కళాశాల ప్రాంగణం దద్దరిల్లింది. నిర్బంధాన్ని ఛేదించి.. ధర్నా బాట పట్టి. కళాశాలలో సరైన మౌలిక సదుపాయాలు లేవని, చదువుకోవడానికి కనీస సౌకర్యాలు కరువయ్యాయని విద్యార్థినులు గత కొంతకాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ నిరసనను అడ్డుకోవాలని చూసిన యాజమాన్యం, విద్యార్థినులు బయటకు రాకుండా ప్రధాన గేటుకు తాళాలు వేసింది. అయితే, ఆ తాళాలు విద్యార్థుల ఆవేశం ముందు నిలవలేదు. గేట్లు బద్దలు కొట్టుకొని మరీ రోడ్డుపైకి వచ్చి వారు తమ నిరసనను వ్యక్తం చేశారు. మా సొంత బిల్డింగ్ మాకు ఇవ్వండి అంటూ విద్యార్థినులు నినదించారు. అద్దె భవనాల్లో సౌకర్యాలు లేక పడుతున్న ఇబ్బందులకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. కళాశాలలో కనీస వసతులు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని వారు మండిపడ్డారు. మద్దతు ప్రభుత్వానికి హెచ్చరిక. విద్యార్థినుల ధర్నాకు విద్యార్థి సంఘము పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల ఆగ్రహం ముందు ఏ ప్రభుత్వాలు పనికిరావు అని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదని, వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల గొంతును నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థినులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.

## తండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలి

**-మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి**



**డోర్నకల్/మరిపెడ జనవరి 05(నినాదం)**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం రూప్ సింగ్ తండా గ్రామ పంచాయతి లో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ సహకారంతో 25 వాట్స్ డిబి ని,1.75 వేల రూపాయల ఎంపీ నిధులతో సోలార్ లైట్స్ ను మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి పాల్గొని ప్రారంభించారు. తండాలలో మంజూరైన ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం,గ్రామ సర్పంచులు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తీర్చడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ బానోతు భద్రు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు

## లిఖితపూర్వకంగా సమర్పించండి

### అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ



**గోదావరిఖని జనవరి 5 (నినాదం):**
ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అవి తప్పనిసరిగా లిఖితపూర్వకంగా సమర్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జె. అరుణశ్రీ సూచించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 01-10-2025 నాటికి ఓటరుగా నమోదు అయిన వారి పేర్లు, ఎపిక్ ఐడీలో ఉన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్ల ఓటరు జాబితాల్లో చేర్చినట్లు వెల్లడించారు.ముసాయిదా ఓటరు జాబితాను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ https://tsec.gov.in/voter-portal.do — లో ప్రజల కోసం ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9వ తేదీ వరకు అందే అభ్యంతరాలను పరిశీలించి, 10వ తేదీన తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు.ఒక్కో పోలింగ్ బూత్‌కు 800 మంది ఓటర్ల ప్రాతిపదికన, ఇంటి నుండి 2 కిలోమీటర్ల పరిధిలోపే పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మరణించిన ఓటర్లు, రెండు చోట్ల పేరు నమోదైన వారు, శాశ్వతంగా వలసపోయిన ఓటర్ల వివరాలను లిఖితపూర్వకంగా అందజేస్తే, సవరణల నిమిత్తం ఎంఆర్ఓ కార్యాలయానికి పంపిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ మారుతీ ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, ఆర్ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక



**నిర్మల్ ప్రతినిధి, (సోన్) జనవరి 05(నినాదం):**
సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మల్ బొప్పారం లో మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ పోటీలలో మండలంలోని ఆయా ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఇటీవల నూతనంగా ఎంపికైన వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్ మరియు బొప్పారం సర్పంచ్ దేశెట్టి నరేష్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సోన్ మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆటలు ఆడడం వల్ల మానసికంగా శారీరకంగా బలంగా ఉంటామని వీటి ద్వారా వైఫల్యాలను సైతం తట్టుకునే శక్తి ఏర్పడుతుందని వెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాళం విద్యాసాగర్ తెలియజేశారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు సోన్ మండలం తరపున జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని మండల విద్యాధికారి పరమేశ్వర్ తెలియజేశారు. సర్పంచులు మేము కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నామని ఇదే క్రీడా మైదానంలో ఆడుకున్నామని వారి యొక్క మధురానుభూతులను అనుభవతులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గోదావరి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన జర్నలిస్టుకు చేయూత

### రూ.36వేలు ఆర్థిక సహాయం అందజేత



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి05(నినాదం):**
ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాపాయస్థితిలో ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కలవేన రాజేందరుకు తోటి జర్నలిస్టులు అండగా నిలిచారు.వైద్య ఖర్చుల నిమిత్తం ప్రెస్ క్లబ్ పెద్దపల్లి తరపున రూ.36వేలు పోగుచేసి రాజేందర్ సతీమణికి అందించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిజాన్ని నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తోటివారి సహాయం లేకుండా వైద్యం చేయించుకొలేని దురావస్థలో దిక్కుతోచలేని స్థితిలో జర్నలిస్టులు ఉన్నారన్నారు. అత్యవసర సమయంలో వైద్యం చేయించుకోవాలంటే దిక్కులు చూడాల్సి వస్తుందని నిస్సహాయతను వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కరువయ్యిందని మండిపడ్డారు. జర్నలిస్టుల రక్షణ, వైద్యం, ఆర్థిక పరంగా ఆదుకునేలా చట్టాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాజేందర్ వైద్యం కోసం సహాయ సహకారాలు అందించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు, శ్రేయోభిలాషులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్,సీనియర్ జర్నలిస్టులు లైశెట్టి రాజు,ఆరెల్లి మల్లేష్, కేతిరెడ్డి ప్రవీన్ రెడ్డి,సాబీర్ పాషా ఉన్నారు.



## తెలంగాణ బార్ కౌన్సిల్ తీర్పును స్వాగతిస్తున్నాం

### పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 05 (నినాదం):**
తనను అన్యాయంగా అధ్యక్ష పదవి నుండి తొలగించడాన్ని తెలంగాణా బార్ కౌన్సిల్ కమిటీ సైతం తప్పుపట్టిందని పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్ అన్నారు.సోమవారం కోర్టు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతనెల 2 వ తేదీనాడు కొంతమంది సభ్యులు ఏకపక్షంగా సమావేశం ఏర్పాటు చేసి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధ్యక్ష పదవి నుండి తొలగించారని తెలిపారు.వారి చర్యకు వ్యతిరేకంగా తెలంగాణ బార్ కౌన్సిలును సంప్రదించగా ఇరుపక్షాల వాదనలు విని,ప్రధాన కార్యదర్శితో కూడిన ప్రతివాదుల నిర్ణయాన్ని తప్పుపట్టిందని తెలిపారు.పదవి నుండి తొలగించడానికి చూపిన కారణాలు సహేతుకంగా లేవని బార్ కౌన్సిల్ అభిప్రాయపడిందని తెలిపారు.అనేక యేళ్ళుగా పెద్దపల్లి బార్ కౌన్సిల్లో వివిధ హోదాల్లో పనిచేసి,ఎంతోమంది న్యాయవాదులకు అండగా ఉన్నానని ఆయన గుర్తు చేశారు.తనపై అపవాదులు వేసిన వారికి తెలంగాణా బార్ కౌన్సిల్ తీర్పు చెంపపెట్టులాంటిదని లకిడి భాస్కర్ స్పష్టం చేశారు.

### ప్రజావాణి అర్జీలను

# సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 05(నినాదం)**
ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఇండ్ల కొమురయ్య ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తుమ్మల సుధాకర్ రెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 204 లో 20 గుంటల విస్తీర్ణ భూమి ఇతరులకు పేరు మీద ఉందని దానిని తన పేరు కు నమోదు చేయాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఇందారపు శంకరమ్మ డిసెంబర్ 20, 2025 న ఇల్లు కాలిపోయిందని,తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ మంథని కు రాస్తూ వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర దుకాణాల నిర్వహణకు వేలం పాటలు

### 3లక్షల53 వేల ఆదాయం



**సుల్తానాబాద్, జనవరి 05 (నినాదం):**
ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే సమ్మక్క సార లమ్మ జాతర ను పురస్కరించుకొని దుకాణాలని ర్వహణకోసం వేలంపాటనిర్వహించారు. సుల్తానాబాద్ మండలం నారాయణపూర్- కొదురుపాక గ్రామాల పరిధిలోని సమ్మక్క సారలమ్మ జాతరలో దుకాణాల నిర్వహణ కోసం సోమవారం నారాయ ణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బహి రంగ వేల పాటలు నిర్వహించారు. కొబ్బరికాయలు బెల్లం 73 వేలు, లడ్డు పులిహోర 34వేలు, తల్లి ఆరాధన కోళ్లు 33వేలు, తలనీలాలు 33వేలు తో పాటుశీతల పానీయా లకు1లక్ష 80 వేలరూపాయ లకు వేలంపాటలు నిర్వహించగా 3 లక్షల 53 వేల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో నారాయణ పూర్,కొదురుపాక సర్పంచులుగు దుగుల సతీష్ కుమార్, ఉత్తమ కుమారి, జాతర కమిటీ చైర్మన్పొలసాని తిరుపతిరావు, ఉప సర్పంచులు ఎర్రవెల్లి రామారావు, కోదాటి తిరుపతిరావు, ఈవో సదానందం, జూనియర్ అసిస్టెంట్ రా జశేఖర్, పంచాయతీ కార్యదర్శి మంగ, మాజీ సర్పంచ్ సాగర్ రావు, వార్డు సభ్యులు కల్లెపల్లి దే వేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్, జాతర క మిటీ సభ్యులు, ఆయా గ్రామాల నాయకులు, గ్రా మస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమానికే ప్రాధాన్యం : ఎంపీ గడ్డం వంశీకృష్ణ

### సింగరేణి డ్రెస్ కోడ్‌లో 11 ఇన్‌క్లైన్ బొగ్గు గని పర్యటన



**గోదావరిఖని, జనవరి 5 (నినాదం):**
రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖనీ 11 ఇన్‌క్లైన్ బొగ్గు గనిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం సందర్శించారు. సింగరేణి అధికారుల డ్రెస్ కోడ్‌లోనే గనిలోకి వెళ్లి అండర్‌గ్రౌండ్ ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ఇతర సింగరేణి అధికారులు ఎంపీకి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. బొగ్గు గని లోపలికి ప్రవేశించిన ఎంపీ వంశీ కృష్ణ అక్కడి పనితీరు, సేఫ్టీ చర్యలను సమీక్షించారు. అనంతరం గని ఆవరణలోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్మికుల సంక్షేమం కోసం ప్రార్థించారు.

**కార్మికుల సమస్యలు తెలుసుకున్న ఎంపీ..**

కార్మికులను కలిసిన ఎంపీ వంశీకృష్ణ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు వేతనాలు, పన్ను మినహాయింపులు, వైద్య సదుపాయాలపై తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు విషయంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో ఇప్పటికే చర్చించామని మరోమారు దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. మెడికల్ బోర్డు ఏర్పాటుపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు.సింగరేణి విశ్రాంత కార్మికులకు నెలకు రూ.10,000 పెన్షన్ కోసం పార్లమెంట్‌లో ప్రస్తావించామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొ న్నారు. పార్లమెంట్‌లో అవకాశం దొరికే ప్రతీ సారి సింగరేణి కార్మికుల సమస్యలపై స్వరం వినిపిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల ఇళ్ల కల నెరవేర్చడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సంక ల్పం వ్యక్తం చేశారు. మారుపేరుల సమస్య పరి ష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయి అని తెలిపారు.

**మహిళా కార్మికులకు రక్షణ, ప్రభుత్వ ధ్యేయం...**

మహిళా కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను కోరిన ఎంపీ, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి కార్మికుల రక్షణే ప్రధాన లక్ష్యమని, గనుల్లో సేఫ్టీ ప్రోటోకాల్‌ను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులకు సూచించారునిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని ఎంపీ వెల్లడించారు. ఎంపీ వెంట ఆర్.జి.వన్. జి. యం.లలిత్ కుమార్, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ నాయకులు పి. మల్లికార్జున్, రాచకొండ కోటేశ్వరులు,మదాసు విజయ్,సతీష్,విజయ్,చింతల శ్రీనివాస్ పిట్టల రవి కుమార్ తదితరులున్నారు


## ఎన్.ఎస్.ఎస్ త్యేక శిబిరాన్ని ప్రారంభించిన గాయత్రి కళాశాల

### విద్యార్థి దశనుండే సేవాభావం అలవర్చుకోవాలి - గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 05 (నినాదం):**
విద్యార్థి దశనుండే సేవాభావం అలవరచుకోవాలని గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన 50 మంది వాలంటీర్లతో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్, ఉపసర్పంచ్ కొండ శ్రావణ్,ఐదవ వార్డ్ మెంబర్ ఈర్ల సంతోష్ వెన్నెల, గాయత్రి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, పంచాయితీ సెక్రటరీ గుమ్మడి సదయ్య,జడ్పీ హైస్కూల్ హెచ్.ఎం.పీ, శారద, ఇన్చార్జి హెచ్.ఎం.ఆర్ స్వామి లు పాల్గొన్నారు.సర్పంచ్ గంట రమేష్ మాట్లాడుతూ, గాయత్రి కళాశాల విద్యార్థులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవాభావంతో ముందుకు వచ్చి తమ గ్రామ అభివృద్ధిలో భాగం కావడం అభినందనీయమన్నారు.అనంతరం గాయత్రి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సేవాభావం అలవర్చుకోవాలని ప్రతి విద్యార్థి చదువుతోపాటుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ ని పొందడానికి చుట్టూ ఉన్న సమాజాన్ని చదవాలని సమాజ సేవను అలవర్చుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ మొదటి రోజులో భాగంగా జడ్పీ హైస్కూల్ ఆవరణలో కలుపు మొక్కలు తీయడం,శుభ్రం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ సమద్,అధ్యాపకులు ఏం.డి.ఖాదర్, ఎన్.ఆమని పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో పరికరాలు ఉన్న నిరుపయోగం



- ముధోల్ లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేయండి
- కుభీర్ పి. హెచ్. సి. ని 30 పడకల ఆసుపత్రిగా మార్చండి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) జనవరి 05 (నినాదం):**
పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భైంసా ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలున్న ఇప్పటివరకు వాటిని ఇన్స్టాలేషన్ చేయకపోవడంతో సేవలు అందలేకపోతున్నాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. ముధోల్ నియోజకవర్గానికి పెద్ద ఆసుపత్రి భైంసా ఏరియా ఆసుపత్రి అని, రెండు వెంటిలేటర్లు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఇన్స్టాలేషన్ చేయడం లేదన్నారు. అదేవిధంగా 5 బేబీ కేర్ వార్నర్ మిషన్ లు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగంలోకి తేనందున పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మొబైల్ ఎక్సరే మిషన్ ఉన్నప్పటికీ ఇప్పటికీ ఉపయోగంలోకి రాలేదంటే అధికార యంత్రాంగ నిర్లక్ష్యం అద్దం పడుతుందన్నారు. బ్లడ్ బ్యాంకులో అన్ని పరికరాలు ఉన్నప్పటికీ ఉద్యోగుల భర్తీ లేకపోవడంతో ఉపయోగంలోకి రావడం లేదన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ముధోల్ లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటికి పనులు పూర్తి కాలేదని, తక్షణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. అదేవిధంగా బాసర లో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కుబీర్ మండలంలో 20వేల మంది గిరిజనులు ఉన్నారని, అక్కడ ఉన్న పి. హెచ్. సి. ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారు. 2007లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పలుమార్లు ప్రకటించినప్పటికీ బాసర మాస్టర్ ప్లాన్ పనులు అమలు కావడం లేదని, కోట్లాదిమంది భక్తులు వస్తారని, బాసరఆలయ పునర్నిర్మాణపనులు చేపట్టాలని కోరారు. ఇందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సానుకూలంగా స్పందించారు.

### కాగజ్‌నగర్ ఏఎల్వో పై చర్యలు తీసుకోవాలని

## కలెక్టరేట్ ఎదుట కార్మికుల నిరసన



**కాగజ్ నగర్ జనవరి 5(నినాదం)**
కాగజ్‌నగర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హేమలతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కార్మికులు వినతి పత్రం సమర్పించారు ఇన్చార్జ్ బాధ్యతల్లో ఉన్న ఆమె కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెరిక శ్రీకాంత్ ఆరోపించారు. గత మూడు నెలలుగా కార్మికులు చేసుకున్న క్లెయిమ్ ఫైళ్లను పై అధికారులకు ఫార్వర్డ్ చేయకుండా పెండింగ్‌లో పెట్టారు. ఫైళ్ల గురించి ప్రశ్నిస్తే నేను ఇన్చార్జ్‌ని పంపడం నా ఇష్టం ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ కార్మికులతో అసభ్యంగా మాట్లాడుతున్నారు నెలలో ఒకటి రెండు రోజులు తప్ప ఆఫీస్‌కు రావడం లేదని వచ్చినా గంట రెండు గంటల కంటే ఎక్కువ సమయం ఉండటం లేదని అన్నారు. ఫోన్ చేసినా స్పందించడం లేదని, కార్మికులు పనులు మానుకుని ఆఫీస్ చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హేమలత వెంటనే సస్పెండ్ చేసి ఆమె స్థానంలో రెగ్యులర్ ఆఫీసర్‌ను నియమించాలి. పెండింగ్ క్లెయిమ్స్‌ను వెంటనే పరిష్కరించాలి లేనిపక్షంలో కార్మిక సంఘాలను ఏకం చేసి జెసిఎల్ ఆఫీస్ వెల్ఫేర్ బోర్డు ముందు రానున్న రోజుల్లో భారీ ఆందోళన చేపడతాంఅన్నారు.

## జనవరి 7 న ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 05 (నినాదం):**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు 100% జాబ్ గ్యారెంటీతో అందించే వివిధ ఉపాధి కోర్సుల గురించి జనవరి 7న జిల్లా కలెక్టరేట్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ,యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు 100% జాబ్ గ్యారంటీ తో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం,ఎల్.ఎస్.సి & రెడింగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి,ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫార్క్ లిఫ్ట్ ఆపరేటర్ అనే 38 రోజుల వ్యవధి గల కోర్సు,ఇంటర్ ఉత్తీర్ణత తో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53 రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని,కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం, పరిశ్రమల పరిశీలన,స్కిల్ ఇండియా సర్టిఫికెట్, 100% జాబ్ గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 19 నుంచి 28 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ,యువకులు వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్న వారందరూ ఉచిత శిక్షణ కోర్సు కు హాజరు కావచ్చని,ఈ కోర్సుల పట్ల అవగాహన కార్యక్రమం జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నామని,జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో జిల్లా నాయకులు సత్తా చాటాలి


### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,జనవరి 05.(నినాదం):**
జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల పోటీల్లో ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లాకు చెందిన విద్యార్థులను కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం అభినందించారు. యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పాటల పోటీలలో విద్యార్థులు, ఏ. మంజుల, ఎస్. కావ్య, టి. శ్రుతి, కె. అనుష్క, టి. సాత్విక, సాయి కృప, బి. గంగామణి, ఆర్. శ్రీనిధి, పి. శివప్రసాద్, ఎస్. బ్రహ్మయ్య ల బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచింది. వీరు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కలెక్టర్ అభినందించారు. ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పాటల పోటీలలో సత్తా చాటి, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ఏ.టి.సి నైపుణ్య శిక్షణ కోర్సుల ద్వారా ఉపాధి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి05(నినాదం)**
ఏ.టి.సి నైపుణ్య శిక్షణ కోర్సుల ద్వారా యువతకు తప్పనిసరిగా ఉపాధి లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏ.టి.సి సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ.టి.సి,ఐటిఐ సెంటర్ ద్వారా అందిస్తున్న కోర్సుల వివరాలు,కోర్సు పూర్తి చేసుకున్న తర్వాత ఎంత మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయి, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ప్రారంభించిన ఏ.టి.సి సెంటర్ లో సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్న దాదాపు 70 మంది ఉద్యోగులకు ఉపాధి లభించడం జరిగిందని అన్నారు. టాటా సంస్థ సౌజన్యంతో షార్ట్ టర్మ్ కోర్సుల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ కోర్సులు పొందేందుకు అర్హులని,ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ & డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిసీ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్(మెకానికల్),అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెన్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు.జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రంలో ప్రవేశాలకు కనీస వయసు 14 సంవత్సరాలు మాత్రమేనని అన్నారు. ఈ పర్యటనలో ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, ట్రైనింగ్ అధికారులు శ్రీనివాసు, మల్లికార్జున్,సూపరింటెండెంట్ కృష్ణవేణి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసల నినాదం

## అట్టహాసంగా క్యాలెండర్ ఆవిష్కరణం

**కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో వేడుకలు... నిబద్ధతను కొనసాగించాలంటూ సూచనలు**

## పత్రికలు ప్రజాసమస్యల్ని తెలియజేయాలి

### కలెక్టర్: సత్యప్రసాద్

**యంత్రాంగాన్ని అప్రమత్తం చేసేలా ఉండాలి: ఎస్పీ అశోక్ కుమార్**




**జగిత్యాల ప్రతినిధి:**
జగిత్యాల జిల్లా కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా అని, సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను పత్రికల ద్వారా తెలియజేయాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో మీడియా పాత్ర అభినందనీయమని తెలిపారు. డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది అన్నారు. నినాదం క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులకు జిల్లా ప్రతినిధి జక్కుల రవీందర్రావు,ఫొటోగ్రాఫర్ కదార్ల రంజిత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రముఖ తెలుగుదినపత్రిక నినాదం 2026 కరీంనగర్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణలు వేడుకలను తలపించాయి. ఆర్కిటెక్చర్ నిపుణులు దేశ వ్యాప్తంగా నిర్మించిన 12 ఫేమస్ స్ట్రక్చర్లను సీనరీస్ గా అమర్చి యాజమాన్యం సదరు క్యాలెండర్ ను రూపొందించింది. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లోని రాజకీయ,అధికార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు సోమవారం నినాదం క్యాలెండర్ ఆవిష్కరణలో భాగస్వాములయ్యారు.పత్రికను ప్రశంసిస్తూ ఇదే నిబద్ధతను కొనసాగించాలని వారు సూచించారు.






జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీసు కమిషనర్ గౌస్ ఆలం వేరు వేరుగా వారి ఛాంబర్ లో క్యాలెండర్ ఆవిష్కరించారు.అనంతరం సూడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి తన కార్యాలయం లో నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తన ఛాంబర్ లో క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

- కరీంనగర్, జనవరి 5(నినాదం)





## వాస్తవం తెలియాలంటే 'నినాదం' చదవాలి

### కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జి ప్రణవ్ బాబు




**జమ్మికుంట, జనవరి 5 (నినాదం):**
ఇటీవలి కాలంలో సమస్య, సందర్భమేదైనా అందులో వాస్తవం తెలియాలంటే నినాదం దినపత్రిక చదవాలనిపిస్తోందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.తెలంగాణ ప్రజల గుండెచప్పుడు గా ఉంటూ రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న విప్లవాత్మకమైన సంఘటనలు, మార్పుల పై వినూత్న కథనాలను అందిస్తూ ప్రజల గుండె చప్పుడుగా నినాదం మారిందని కితాబిచ్చారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నినాదం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రధాన పత్రికలకు దీటుగా నినాదం నిజాలను నిర్భయంగా రాస్తుందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం తేవటమే కాకుండా ప్రశ్నించే తత్వం ఉన్నప్పుడే అధికార యంత్రాంగం పనులు చేస్తుందని గుర్తు చేసారు.ఇదే తరహాలో నినాదం కథనాలను అందిస్తున్నదని ప్రణవ్ స్పష్టం చేసారు. పత్రికకు గల విలువలను కాపాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రతి ఒక్కరి మదిని దోచుకున్న పత్రికగా నినాదం ముందుకు సాగుతున్నదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ప్రజల నోళ్లలో నాలుకలా మారి పత్రిక అంటే నినాదమే అని నినాదం తన మార్కువేసుకుందన్నారు. ఎప్పటికప్పుడు వార్తల విషయంలో కాంట్రిబ్యూటర్లను అప్రమత్తం చేస్తూ పత్రికలో తమకు పోటీయే లేదు అనే విధంగా యాజమాన్యం నిలబడటం అభినందనీయమన్నారు. వార్త విషయం, పత్రికా లిపి, సమాచార సేకరణ మొదలగు వాటిల్లో అన్ని ప్రధాన పత్రికలతో పోటీపడుతూ నినాదం ముందుకు సాగుతుందన్నారు. ప్రజలు సైతం నినాదం అందిస్తున్న కథనాలకు నీరాజనాలు పడుతూ అభినందనలు తెలుపుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో నినాదం పత్రిక మరింత అభివృద్ధి దిశలో ప్రయాణించి ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తులను తయారు చేసే విధంగా పత్రిక యజమాన్యం మరింత చొరవ చూపి, శాస్త్ర సాంకేతిక నైపుణ్యంతో ముందుకు సాగాలని ప్రణవ్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో దిశ హుజురాబాద్ ఆర్ సి ఇంచార్జి మామిడి రవీందర్ గౌడ్, జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, హుజురాబాద్ మహిళా పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, జమ్మికుంట మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పిడుగు భాగ్యలక్ష్మి , ఎస్టి నాయకులు తిరుపతి, శ్రీనివాస్ తో పాటు పలువురు సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విదేశాల్లో రాజాసాబ్ మేనియా

### విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల అమ్మకాలు

ప్రభాస్ హీరోగా,దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'ది రాజాసాబ్' ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సంచలనాలకి సంబంధించిన సంకేతాలు ఇస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ మూవీకి విదేశీ మార్కెట్లలో అడ్వాన్స్ బుకింగ్‌లు బలంగా ప్రారంభమయ్యాయి. ప్రభాస్ క్రేజ్‌కు మరోసారి నిదర్శనంగా, ఉత్తర అమెరికాలో ఇప్పటివరకు 17,500కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. అలాగే యూకే మార్కెట్‌లో కూడా 17,500కు పైగా ప్రీ 'సేల్స్ నమోదు కావడం విశేషం. 2026 జనవరి 8న ప్రారంభమయ్యే ప్రీమియర్ షోలకే ఇంత భారీ స్పందన రావడం, సినిమా ఓవర్సీస్‌లో బలమైన ఓపెనింగ్ రాబోతుందనే సంకేతాలను ఇస్తోంది. దర్శకుడు మారుతి ఈ సినిమాను దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి తెరకెక్కించినట్టు సమాచారం.



పూర్తి స్థాయి ఎంటర్‌టైన్‌మెంట్, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు ప్రభాస్‌ను సరికొత్తగా చూపించాలనే లక్ష్యంతో ఈ సినిమా రూపొందించబడిరది. 'బాహుబలి', 'సలార్' లాంటి ఇంటెన్స్ పాత్రల తర్వాత ప్రభాస్‌ను లైట్ హార్టెడ్, ఫుల్ ఎంటర్‌టైనరలో చూడాలన్న అభిమానుల ఆశలను 'ది రాజాసాబ్' తీర్చబోతుందనే అంచనాలు ఉన్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జి. విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు.



## స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే ఉండిపోయా

### రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్

సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు.

## మన శంకరవరప్రసాద్ గారు ట్రైలర్ విడుదల



చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మాట్లాడుతూ.. మొదట ఈ ట్రైలర్‌ను రామ్ చరణ్ చూశారని.. చూడగానే అద్భుతంగా ఉందని ప్రశంసించారని చెప్పారు. వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో చిరు సరసన నయనతార అలరించనున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటరటైనర 'మన శంకరవరప్రసాద్‌గారు'. వెంకటేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆదివారం తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టచ్‌తో పాటు, చిరు అభిమానులు మెచ్చేలా యాక్షన్ హంగులను సినిమాకు జోడిరచినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది

NINADAM CINEMA





## ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా ప్రశాంత్ నీల్ ప్లాన్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట.

## జన నాయగన్... భగవంత్ కేసరికి కాపీయా?



విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండిరగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండిరగ్‌లో టాప్1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787